APTEL 2009/31957
NEELAGIRI VARTHA TELUGU DAILY
నీలగిరి వార్త
మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్: | శుక్రవారం, 10 అక్టోబర్ 2025 | సంపుటి : 17 | సంచిక : 42 | పేజీలు 12 | వెల : 5/-

## అమెరికా విధానాలు ఆర్థిక వృద్ధికి దోహదపడాలి

ఇటీవల కఠిన నిబంధనలతో ఆందోళన

ఇలాంటి నిర్ణయాలు అస్థిరతకు, అపార్థాలకు దారితీస్తాయి

ఆ దేశ ప్రతినిధులతో భేటీలో సీఎం రేవంత్‌రెడ్డి

2లో..

## హైదరాబాద్‌లో 220 కిలోల ఎఫిడ్రిన్ పట్టివేత



**హైదరాబాద్:** నగరంలో పోలీసులు భారీ మొత్తంలో మాదకద్రవ్యాలను పట్టుకున్నారు. జీడిమెట్లలో 220 కిలోల ఎఫిడ్రిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ అంతర్జాతీయ మార్కెట్‌లో రూ.72 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. దేశీయంగా రూ.10 కోట్లు ఉంటుందన్నారు. నగరంలోని ఓ రసాయన పరిశ్రమలో తయారు చేసినట్లు గుర్తించారు. ఈ కేసులో నలుగురు నిందితులను అరెస్టు చేశారు. మరొకరు పరారీలో ఉన్నారని పోలీసులు వెల్లడించారు. ఈ మాదకద్రవ్యాల తయారీలో ప్రధాన నిందితుడిగా శివరామకృష్ణ ఉన్నట్లు గుర్తించారు. డ్రగ్ తయారీకి వాడిన ఫార్ములాను సైతం స్వాధీనం చేసుకున్నారు.

# స్థానిక ఎన్నికలకు బ్రేక్

### బీసీ రిజర్వేషన్ల జీవో, ఎన్నికల నోటిఫికేషన్‌పై హైకోర్టు స్టే

### కౌంటర్లు దాఖలు చేయాలంటూ ఇరు పక్షాలకు ఆదేశం

### తదుపరి విచారణ ఆరు వారాలకు వాయిదా



**నీలగిరివార్త:** స్థానిక సంస్థల ఎన్నికలపై కొనసాగుతున్న ఉత్కంఠకు హైకోర్టు తెరదించింది. బీసీ రిజర్వేషన్ల జీవోను, స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ అమలును నిలిపివేస్తూ గురువారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. 4 వారాల్లో కౌంటరు దాఖలు చేయాలని ప్రభుత్వానికి, ఆ తరువాత 2 వారాల్లో రిప్లయ్ కౌంటరు దాఖలు చేయాలని పిటిషనర్లను ఆదేశిస్తూ విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది. దీనిపై దాఖలైన అన్ని ఇంప్లీడ్ పిటిషన్‌లను అనుమతించింది. స్టేకు సంబంధించి పూర్తి కారణాలతో సమగ్ర ఉత్తర్వుల ప్రతిని తరువాత ఇస్తామని పేర్కొంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో 9, సెప్టెంబరు 29న రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ఎన్నికల షెడ్యూలు నోటిఫికేషన్‌ను సవాలు చేస్తూ పలు పిటిషన్‌లు దాఖలయ్యాయి. వీటిలో రిజర్వేషన్‌లను సమర్థిస్తూ, వ్యతిరేకిస్తూ సుమారు 30కి పైగా ఇంప్లీడ్ పిటిషన్‌లు దాఖలయ్యాయి. వీటన్నింటిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం గురువారం విచారణను కొనసాగించింది. ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి, సీనియర్ న్యాయవాది రవివర్మ కుమార్ వాదనలు వినిపించారు.

"బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. అంతకుముందు ఇంటింటి సర్వే కులాల వారీగా, శాస్త్రీయంగా, సమగ్రంగా నిర్వహించింది. ఇలాంటి సర్వే చేయడం దేశంలోనే మొదటిసారి. ఇప్పుడు కేంద్రం కూడా కులాలవారీగా సర్వే నిర్వహించాలని నిర్ణయించింది. సమగ్ర కుటుంబ సర్వే నిర్వహణను అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీలు

#### ఇంటింటి సర్వే మొదటిసారి: ఏజీ

ఏకగ్రీవంగా ఆమోదించాయి. ఈ సర్వేలో బీసీ జనాభా 57.6 శాతంగా తేలింది. దీనిపై అభ్యంతరాలున్నా, సంఖ్యలో తేడా ఉన్నా పిటిషనర్లు చెప్పాలి. సర్వేపైనా, రిజర్వేషన్‌లపైనా ఏ పార్టీ వ్యతిరేకించలేదు. ప్రభుత్వం మార్చి 30న రిజర్వేషన్‌ల బిల్లును పంపినా గవర్నరు ఆమోదం తెలపలేదు. తమిళనాడు కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం గవర్నరు గడువులోగా ఆమోదం ఇవ్వకపోతే ఇచ్చినట్లుగానే పరిగణించాలి. గవర్నరు ఆమోదిస్తే... ప్రభుత్వం నోటిఫై చేయాల్సి వచ్చేది. అయితే న్యాయప్రక్రియ ద్వారా బిల్లుకు ఆమోదం లభించినందున ప్రత్యేకంగా నోటిఫై చేయాల్సిన అవసరం లేదు. చట్టం అమల్లోకి వచ్చినట్లే. కృష్ణమూర్తి కేసులో సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిన అనంతరం.. తెలంగాణ ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్టానికి 2018లో సవరణ తీసుకువచ్చింది. రిజర్వేషన్‌లు 50 శాతానికి దాటకూడదన్న నిబంధన చేర్చింది. దానికి ఆమోదం తెలిపిన గవర్నరు.. దీనికి మాత్రం చెప్పలేదు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ రూపంలో రిజర్వేషన్‌లను తీసుకువచ్చి ఆమోదం కోసం జులై 26న రాష్ట్రపతికి పంపింది. ఆర్డినెన్స్‌కు అనుగుణంగా శాసనసభ ఆగస్టు 31న చట్టం తీసుకువచ్చింది. దీనికి గవర్నరు ఆమోదం చెప్పలేదు" అని ఏజీ చెప్పగా... ధర్మాసనం జోక్యం చేసుకుంటూ బిల్లును పంపి ఆరు నెలలైనా చట్టం పంపి నెల కాలేదు కదా అని ప్రశ్నించింది. దీనిపై ఏజీ స్పందిస్తూ... "ఆర్డినెన్స్ అన్నది సుపరిపాలనలో భాగంగా జారీ అయింది. రిజర్వేషన్‌లు 50 శాతానికి మించరాదంటూ ఇందిరా సహానీ కేసులో ఇచ్చిన

-మిగతా 2లో



## సర్కార్ నడపట్లేదు.. సర్కస్ నడుపుతున్నారు

బస్‌ఛార్జీల పెంపుతో కుటుంబాలపై భారం

మహిళలకు ఉచితబస్సు.. మగాళ్లపై ఛార్జీల భారం

బస్ భవన్ వద్ద బిఆర్‌ఎస్ నేతల ఆందోళన

ఎండి నాగిరెడ్డిని కలిసి వినతిపత్రం ఇచ్చిన కెటిఆర్

**హైదరాబాద్,నీలగిరివార్త:** రాష్ట్రంలో సర్కారు నడపట్లేదు.. సర్కస్ నడుపుతున్నారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శిం చారు. బస్ భవన్ వద్ద నిరసనలో భాగంగా ఆయన మాట్లాడారు. ఉదయం మా పార్టీ నేతలను గృహ నిర్బంధం చేశారు.. తర్వాత వెళ్లవచ్చన్నారు. ఇక్కడికి వచ్చాక మళ్లీ అరెస్టు చేస్తున్నారు. ఏం చేస్తున్నారో అర్థం కావట్లేదు. ఉచిత బస్సు పథకం పెట్టి ఆర్టీసీని నష్టాల్లోకి నెట్టారు. ఆ నష్టాలను భరించా ల్సింది ప్రభు త్వమే. మహిళలకు ఉచిత బస్సు కల్పించి.. పురుషులకు రెట్టింపు వసూళ్లు

-మిగతా 2లో

## అమెరికా విధానాలు ఆర్థిక వృద్ధికి దోహదపడాలి

ఇటీవల కఠిన నిబంధనలతో ఆందోళన

ఇలాంటి నిర్ణయాలు అస్థిరతకు, అపార్థాలకు దారితీస్తాయి

ఆ దేశ ప్రతినిధులతో భేటీలో సీఎం రేవంత్‌రెడ్డి

2లో







## ముంబైలో బ్రిటన్ ప్రధాని స్టార్మర్‌కు మోడీ స్వాగతం

ఇరుదేశాల సంబంధాలు బలోపేతంపై స్టార్మర్ వ్యాఖ్యలు

భారత్ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతోందని కితాబు

**ముంబై:** రెండు రోజుల పర్యటనలో భాగంగా బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ భారత్‌లో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం ముంబయిలో ప్రధాని మోదీ-స్టార్మర్ భేటీ అయ్యారు. ఈ సమావేశం కోసం రాజ్‌భవన్‌కు వచ్చిన యూకే ప్రధానిని మోదీ స్వాగతించారు. దీనికి సంబంధించిన చిత్రాలను విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ ఎక్స్ వేదికగా షేర్ చేశారు. రెండు దేశాల మధ్య బలమైన సంబంధాల కోసం కలసికట్టుగా

-మిగతా 2లో

## స్థానిక ఎన్నికల్లో లబ్ధికి కాంగ్రెస్ చేసిన కుట్రలు విఫలమయ్యాయి: హరీశ్‌రావు



**హైదరాబాద్:** స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు కాంగ్రెస్ చేసిన కుట్రలు విఫలమయ్యాయని భారత రాష్ట్ర సమితి నేత హరీశ్‌రావు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు స్టే వ్యవహారంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా నాటకాలు ఆపాలన్నారు. ఆరు గ్యారంటీల్లాగే 42 శాతం బీసీ రిజర్వేషన్లూ డ్రామా అని వ్యాఖ్యానించారు. 55 ఏళ్లు పరిపాలించిన కాంగ్రెస్ ఏనాడైనా బీసీల కోసం పనిచేసిందా? అని ప్రశ్నించారు. హస్తం పార్టీకి చిత్తశుద్ధి ఉంటే జాతీయ నేతలతో దిల్లీ వేదికగా కొట్లాడాలన్నారు. పార్లమెంటులో ఈ మేరకు చట్టం చేయించాలన్నారు. కలిసి వచ్చేందుకు తమ పార్టీ ఎల్లప్పుడూ సిద్ధమేనని తెలిపారు.

## గత ప్రభుత్వ చట్టమే బీసీలకు ఉరితాడైంది

వారి నోటికాడి ముద్దను అడ్డుకుంటున్న భాజపా, భారత రాష్ట్ర సమితి

బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం లభించకుండా అడ్డుకుంటున్న కమలదళం: భట్టి ధ్వజం



**హైదరాబాద్,నీలగిరివార్త:** రిజర్వేషన్లు 50 శాతానికి మించకుండా పరిమితి విధిస్తూ గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం 2018లో చేసిన చట్టం బీసీలకు ఉరితాడైందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మండిపడ్డారు. బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం లభించకుండా భాజపా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటోందని ఆరోపించారు. బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించేందుకు న్యాయపరంగా, రాజకీయంగా కొట్లాడతామని ఉద్ఘాటించారు. రిజర్వేషన్ల జీఓపై స్టే విధిస్తూ హైకోర్టు తీర్పు వెల్లడించిన అనంతరం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ తదితరులు గురువారం సాయంత్రం గాంధీభవన్‌లో సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై సమాలోచనలు జరిపారు. అనంతరం విలేకరుల సమావేశంలో భట్టి మాట్లాడారు.

## మహిళా ఉద్యోగులకు నెలసరి సెలవు

### కర్ణాటక కీలక నిర్ణయం



మహిళా ఉద్యోగుల విషయంలో కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నెలకు ఒక రోజు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో నిర్ణయించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగినులతో పాటు వస్త్రపరిశ్రమ, బహుళజాతి సంస్థలు, ఐటీ కంపెనీలు, ఇతర ప్రైవేటు పరిశ్రమల్లో పనిచేసే వారికి ఈ సెలవు వర్తించనుందని ప్రభుత్వం వెల్లడించింది."శ్రామిక మహిళల ఆరోగ్యం,

-మిగతా 2లో

## లిఫ్ట్‌లకు కొత్త భద్రతా కోడ్

### డిసెంబరు 22 నుంచి అమల్లోకి

**హైదరాబాద్,నీలగిరివార్త:** లిఫ్ట్‌ల వినియోగం పెరగడం.. తరచూ ప్రమాదాలు జరుగుతుండటంతో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) భద్రతా ప్రమాణాలను పెంచింది. యూరోపియన్ నిబంధనల స్థాయిలో ఆటోమేటిక్ డోర్ లాకింగ్, స్పీడ్ గవర్నర్లను తప్పనిసరి చేసింది. డిసెంబరు 22 నుంచి దేశంలోని ఎలివేటర్ల తయారీదా రులు కొత్త లిఫ్ట్ భద్రతా కోడ్‌ను పాటించాల్సి ఉంటుంది. ఇప్పుడున్న ఐఎస్ 14665 స్థానంలో ఐఎస్ 17900 కోడ్‌ను తీసుకొచ్చింది. ప్రయాణికులు, టెక్నీషియన్లు,

-మిగతా 2లో

## మహిళా ఉద్యోగులకు నెలసరి సెలవు

### కర్ణాటక కీలక నిర్ణయం

-మొదటి పేజీ తరువాయి

శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నాం. నెలసరి ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు మహిళలకు మానసిక, శారీరక సౌకర్యం అందించాలన్నదే మా ఉద్దేశం. ఈ నిర్ణయం ఉద్యోగినులకు ఎంతగానో ఉపకరించ ్నుంది. ఈ విధానాన్ని ఇతర రాష్ట్రాలు విజయవంతంగా అమలు చేస్తున్నాయి. అందుకే ఇక్కడా ఆ సెలవును ఇవ్వాలనుకున్నాం” అని క్యాబినెట్ సమావేశం అనంతరం న్యాయశాఖ మంత్రి హెచ్‌కే పాటిల్ వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని మహిళా హక్కుల కార్యకర్త బృందా అడిగె స్వాగతించారు. మహిళల భాగస్వామ్యాన్ని పెంచడానికి ఇలాంటి నిర్ణయాలు దోహదం చేస్తాయని హర్షం వ్యక్తంచేశారు. అయితే అసంఘటిత రంగంలో సవాళ్లను పరిష్కరించాల్సిన అవసరం ఉందని గుర్తుచేశారు. ఇప్పటికే బిహార్, ఒడిశా, కేరళ, సిక్కిం రాష్ట్రాలు ఈ నెలసరి సెలవును అమలు చేస్తున్నాయి. అలాగే జొమాటో, స్విగ్గీ, ఎల్ అండ్ టీ, గోజూప్ వంటి సంస్థలు వేతనంతో కూడిన ఈ సెలవును ఇస్తున్నాయి.

# స్థానిక ఎన్నికలకు బ్రేక్



-మొదటి పేజీ తరువాయి

తీర్పు కేవలం విద్యా, ఉపాధి రంగాలకు మాత్రమే. ఇది రాజకీయ రిజర్వేషన్‌లకు వర్తించదు. రిజర్వేషన్‌లకు రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకున్నామన్నది సరికాదు. స్థానిక సంస్థల వారీ యూనిట్లుగానే ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంది. చట్టాన్ని తీసుకువచ్చే అధికారం ప్రభుత్వానికి ఉంది” అని పేర్కొన్నారు.

**తక్కువ జనాభాకు ఎక్కువ రిజర్వేషన్లు: రవివర్మ**

“రిజర్వేషన్‌లకు గరిష్ఠ పరిమితి అన్నది ఎం.ఆర్.బాలాజీ కేసులో సుప్రీంకోర్టు మొదట తెరపైకి తీసుకువచ్చింది. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్‌లు కల్పించడం వల్ల ఇతర వర్గాల ప్రాథమిక హక్కులకు భంగం కలుగుతుందని పేర్కొంది. ప్రస్తుతం ఈ కేసులో ఎస్టీ జనాభా 10.43 శాతం, ఎస్సీలు 17 శాతం, బీసీలు 57.6 శాతం ఉండగా ఇతరులు అంటే ఓసీలు 15 శాతం ఉన్నారు. బీసీలకు 42 శాతం, ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 10 శాతం చొప్పున మొత్తం రిజర్వేషన్లు 67 శాతానికి చేరతాయి. అంటే 85 శాతం జనాభాకు 67 శాతం రిజర్వేషన్‌లు ఉండగా.. 15 శాతం జనాభాకు 33 శాతం రిజర్వేషన్‌లు ఉన్నాయి. ఓసీలకే ఎక్కువ రిజర్వేషన్‌లు ఉన్నపుడు పిటిషనర్ల ప్రాథమిక హక్కులకు ఎక్కడ భంగం కలిగింది? పోటీ చేసే హక్కు, ఓటు హక్కులు ప్రాథమిక, రాజ్యాంగ హక్కులు కావు. అలాంటప్పుడు ఏ హక్కు కింద పిటిషనర్లు ఇక్కడ ప్రశ్నిస్తున్నారు? పరిమితికి మించి రిజర్వేషన్‌లు ఎక్కడ ఉన్నాయి? ఇంద్రసహానీ కేసులో 50 శాతానికి మించరాదన్న సుప్రీంకోర్టు.. తమిళనాడు 69 శాతం రిజర్వేషన్‌లు తీసుకువచ్చినపుడు పునఃపరిశీలించాలని చెప్పింది. గణాంకాలను సేకరించాలని సూచించిందే కానీ.. 50 శాతం పరిమితి దాటకూడదని చెప్పలేదు” అని రవివర్మ వాదించారు. ఈ వాదనలన్నీ విన్న ధర్మాసనం నోటిఫికేషన్ అమలును నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశిస్తూ విచారణను వాయిదా వేసింది.

అన్ని పరిస్థితులను ఎదుర్కొంటూ వెళుతున్నాం

నామినేషన్లకు పూర్తి సమయం కేటాయించాలి

న్యాయపరమైన అంశాల నివృత్తికి గాంధీభవన్‌లో కమిటీ

పిసిసి చీఫ్ తదితరులతో సిఎం రేవంత్

## స్థానిక సంస్థల ఎన్నికల పక్రియ



**హైదరాబాద్,నీలగిరివార్త:** స్థానిక సంస్థల ఎన్నికల పక్రియపై అన్ని పరిస్థితులను ఎదుర్కొని ముందుకు వెళ్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పార్టీ నేతలతో నిర్వహించిన భేటీలో ఆయన మాట్లాడారు. ఇన్‌ఛార్జి మంత్రులు.. ముఖ్య నేతలతో చర్చించి అభ్యర్థులను ఖరారు చేయాలి. నామినేషన్ల పక్రియకు పూర్తిస్థాయిలో సమయం కేటాయించాలి. నామినేషన్ల దరఖాస్తు నమూనా పత్రం క్షేత్రస్థాయికి పంపాలి. రిజర్వేషన్ల దామాషా ప్రకారం అభ్యర్థులను ఖరారు చేయాలి. వారికి బీ ఫారం ఇవ్వాలి.. నో డ్యూ పత్రాలు ఇప్పించాలి. న్యాయపరమైన అంశాల నివృత్తికి గాంధీ భవన్‌లో సమన్వయ కమిటీ ఉండాలి. టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలి. ఎన్నికల పక్రియపై అవగాహన ఉన్నవారు కమిటీలో ఉండేలా చూడాలి. ఎంపీపీలు, జడ్పీ ఛైర్మన్ పదవుల ఎంపికను పీసీసీ నిర్ణయిస్తుంది. పీసీసీ నిర్ణయించే వరకు రాజకీయ ప్రకటనలు చేయవద్దు. హైకోర్టులో బీసీ రిజర్వేషన్ల కేసుపై పీసీసీ చీఫ్ పర్యవేక్షించాలి. ఉన్నత న్యాయస్థానం తీర్పు తర్వాత తదుపరి కార్యాచరణపై రాత్రి మరో భేటీ నిర్వహిస్తాం. తొలివిడత కోసం రాత్రికి అభ్యర్థుల జాబితా సిద్ధం కావాలని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ క్రమంలో ఎన్నికల పక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు అన్ని పరిస్థితులను ఎదుర్కొని ముందుకెళుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం కాంగ్రెస్ నేతలతో పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ జూమ్ మీటింగ్ నిర్వహించారు. స్థానిక ఎన్నికలు, నామినేషన్ పక్రియపై పార్టీ నేతలకు దిశానిర్దేశర చేసిన పీసీసీ చీఫ్. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొని నేతలను ఉద్దేశించి మాట్లాడారు. నేటి నుంచి ఎంపిటీసీ, జెడ్పిటీసీ మొదటి విడత నామినేషన్ల పక్రియ ప్రారంభమైందన్నారు. వివిధ జిల్లాలకు సంబంధించిన ఇంచార్జి మంత్రులు ముఖ్య నాయకులతో సమావేశమై రిజర్వేషన్ల దామాషా ప్రకారం అభ్యర్థులను ్÷నైల్ చేయాలని సూచించారు. పూర్తిస్థాయిలో సమయం కేటాయించి నామినేషన్ల పక్రియకు సమయం కేటాయించాలన్నారు. పీసీసీ లీగల్ టీమ్ నుంచి నామినేషన్ అప్లికేషన్‌కు సంబంధించి మోడల్ ఫార్మాట్ క్షేత్రస్థాయికి పంపించాలని సూచించారు. గాంధీ భవన్‌లో లీగల్ అంశాలను నివృత్తి చేసేందుకు కో- ఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేసి టోల్ ఫ్రీ నంబర్ అందుబాటులో ఉంచాలని నేతలకు తెలిపారు. ఎన్నికల పక్రియపై అవగాహన ఉన్నవారు కమిటీలో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎంపీపీలు, జెడ్పీ ఛైర్మన్ పదవుల ఎంపికపై పీసీసీ చర్చించి నిర్ణయం తీసుకుంటుందని.. అప్పటివరకు వాటిపై రాజకీయంగా ఎలాంటి ప్రకటనలు చేయొద్దని సీఎం ఆదేశించారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో జరిగే వాదనలు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని సూచించారు. హైకోర్టులో బీసీ రిజర్వేషన్ కేసుపై పీసీసీ అధ్యక్షుడు పర్యవేక్షణ చేయాలని సీఎం తెలిపారు. కోర్ట్ తీర్పు తరవాత తదుపరి కార్యాచరణ కోసం రాత్రికి మరో సమావేశం ఉంటుందన్నారు. తొలివిడత కోసం రాత్రికి అభ్యర్థుల జాబితా సిద్ధం కావాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

# అమెరికా విధానాలు ఆర్థిక వృద్ధికి దోహదపడాలి

### ఇటీవల కఠిన నిబంధనలతో ఆందోళన

### ఇలాంటి నిర్ణయాలు అస్థిరతకు, అపార్థాలకు దారితీస్తాయి

### ఆ దేశ ప్రతినిధులతో భేటీలో సీఎం రేవంత్‌రెడ్డి





**హైదరాబాద్,నీలగిరివార్త** “అమెరికా తీసుకునే నిర్ణయాలు, అనుసరించే విధానాలన్నీ సానుకూల దృక్పథంతో.. అమెరికా, భారత్ మధ్య సంబంధాలను మరింత పెంపొందించేలా ఉండాలి. ఇటీవల అమెరికా పెంచిన సుంకాలు, హెచ్1బీ వీసాలపై విధించిన కఠిన నిబంధనలతో సర్వత్రా ఆందోళన నెలకొంది. ఇలాంటి నిర్ణయాలు ఆర్థిక వ్యవస్థను ప్రభావం చేయటంతో పాటు.. అస్థిరతకు, అపార్థాలకు దారితీస్తాయి. రెండు దేశాల మధ్య ఆర్థిక వృద్ధికి దోహదపడే విధానాలు అనుసరిస్తే.. ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తుంది” అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. అమెరికాలోని హడ్సన్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన 16 మంది ప్రతినిధులు గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సమావేశమయ్యారు. వివిధ రంగాలకు చెందిన మేధావులు, బిజినెస్ లీడర్లు ఈ బృందంలో ఉన్నారు. ఇండియా ఫౌండేషన్ సారథ్యంలోని ఈ ప్రతినిధి బృందం భారత్‌లో పలు రాష్ట్రాల్లో పర్యటిస్తోంది. భారత్, అమెరికా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు, వ్యాపార వాణిజ్య వ్యవహారాలు, విధానాలపై ఈ బృందం దేశంలోని వివిధ రాష్ట్రాల్లో పర్యటించి అభిప్రాయాలు సేకరిస్తోంది.

**తెలంగాణలో పురోగతి:** ‘హైదరాబాద్ ఇప్పటికే ఐటీ, ఫార్మా రంగాల పెట్టుబడులకు గమ్యస్థానంగా.. ప్రపంచ నగరంగా అందరినీ ఆకర్షిస్తోంది. పెట్టుబడులు పెట్టేందుకు ప్రపంచ దిగ్గజ కంపెనీలు ఇక్కడికి వస్తున్నాయి. హైదరాబాద్ ఇప్పుడు న్యూయార్క్, టోక్యో, దక్షిణ కొరియాలతో పోటీ పడుతోంది. ప్రపంచ ప్రమాణాలకు దీటుగా ఇక్కడి మౌలిక సదుపాయాలు, తయారీ సామర్థ్యాలు మెరుగ్గా ఉన్నాయి. జీఎస్డీపీ, తలసరి ఆదాయంలో తెలంగాణ అనూహ్య పురోగతి సాధించింది. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దుతాం. 2047 నాటికి 3 ట్రిలియన్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి సాధించాలనేది ప్రభుత్వ లక్ష్యం. భారత్ ఫ్యూచర్ సిటీతో పాటు.. రీజినల్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రైల్, మాన్యుఫాక్చర్ జోన్లు అభివృద్ధి చేస్తున్నాం. డ్రై పోర్ట్ ఏర్పాటు చేసి పొరుగున ఉన్న ఏపీలో మచిలీపట్నం పోర్ట్ వరకు 12 వరుసల గ్రీన్ ఫీల్డ్ హైవే, రైల్ కనెక్టివిటీ ఉండేలా రవాణా సదుపాయాలు విస్తరిస్తున్నాం. హైదరాబాద్-చెన్నై.. హైదరాబాద్-బెంగళూరు బుల్లెట్ ట్రైన్ ప్రతిపాదనలున్నాయి. హైదరాబాద్‌లో మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టును చేపట్టాం. ఈ ప్రాజెక్ట్ తెలంగాణ ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకెళ్లడానికి కొత్త ద్వారాలను తెరుస్తుంది. సిటీలో ఇప్పుడున్న మెట్రో రైలును అన్ని ప్రాంతాలకు విస్తరిస్తున్నాం. 30 వేల ఎకరాల్లో హైదరాబాద్‌లో అభివృద్ధి చేస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీలో అమెరికా పరిశ్రమల భాగస్వామ్యాన్ని, మద్దతును ఆహ్వానిస్తున్నాం. ఇప్పటికే ఫార్చ్యూన్ 500 కంపెనీల్లో 50 కంపెనీలు హైదరాబాద్‌లో ఉన్నాయి. మొత్తం 500 కంపెనీలు పెట్టుబడులకు ముందుకు రావాలని... ఫ్యూచర్ సిటీలో పాలుపంచుకోవాలని అభిలషిస్తున్నాం” అని సీఎం రేవంత్ వివరించారు.

## ముంబైలో బ్రిటన్ ప్రధాని స్టార్మర్కు మోడీ స్వాగతం

-మొదటి పేజీ తరువాయి

అని రాసుకొచ్చారు. జులైలో భారత్-బ్రిటన్ మధ్య 'స్వేచ్ఛా వాణిజ్యఒప్పందం' (ఎఫ్‌టీఏ) కుదిరిన సంగతి తెలిసిందే. దీంతో ఇరుదేశాల ఉత్పత్తులకు పరస్పర మార్కెట్ ప్రవేశం సులభతరం అవుతుందని అప్పట్లో ఇరుదేశాలు ప్రకటించాయి. ఈ ఒప్పందం నేపథ్యంలోనే 125 మంది ప్రతినిధుల బృందంతో స్టార్మర్ భారత్‌కు వచ్చారు. 2028 నాటికి ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అవతరించబోతున్న భారత్‌తో బ్రిటన్ ఒప్పందం.. పురోభివృద్ధికి లాంచ్‌పాడ్‌గా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఐరోపా సమాఖ్య(ఈయూ) నుంచి తాము వైదొలిగిన తర్వాత భారత్‌తో కుదిరిన ఒప్పందం కీలకమైందన్నారు. బ్రిటన్ ఎగుమతి చేస్తున్న ఉత్పత్తులపై భారత్ సగటు టారిఫ్ 15శాతం నుంచి 3 శాతానికి తగ్గనుందని యూకే ప్రభుత్వం వెల్లడించిన సంగతి తెలిసిందే. ద్వైపాక్షిక బంధాలను మరింత విస్తృతం చేయడంపై తాజాగా మోదీ-స్టార్మర్ చర్చలు జరుపుతున్నారు. ముంబయిలోని రాజ్‌భవన్‌లో ఇరు దేశాధినేతలు సమావేశం జరిపారు. అనంతరం సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్టార్మర్ మాట్లాడుతూ.. భారత ఆర్థిక వ్యవస్థ ఎదుగుదలను ప్రశంసించారు. ఈ ప్రయాణంలో తామూ భాగస్వామిగా ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. భారత్ ఇటీవలే జపాన్‌ను అధిగమించి నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. 2028 నాటికి మూడో ఆర్థికశక్తిగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకున్న ప్రధాని మోదీ నాయకత్వానికి అభినందనలు. ఇక్కడికొచ్చి ఈ పరిస్థితులు చూస్తుంటే మీరు లక్ష్యాన్ని చేరుకునే దిశగా వేగంగా అడుగులు వేస్తున్నట్లు స్పష్టమవుతోంది. ఈ ప్రయాణంలో మేమూ భాగం కావాలనుకుంటున్నాం. వికసిత్ భారత్ స్ఫూర్తితో 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ అవతరిస్తోందన్న నమ్మకం ఉంది‘ అని కీర్ స్టార్మర్ ప్రశంసించారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందన్న అక్కసుతో ఇటీవల భారత్‌పై ట్రంప్ విరుచుకుపడిన సంగతి తెలిసిందే. రష్యా, భారత్..వాటి డెడ్ ఎకానమీలను మరింత దిగజార్చుకునే అవకాశముందని వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలకు భారత్ దీటుగా బదులిచ్చింది. తాజాగా యూకే ప్రధాని కూడా ట్రంప్ వ్యాఖ్యలను పరోక్షంగా ఉద్దేశిస్తూ కౌంటర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. భారత్-యూకే మధ్య ఖరారైన వాణిజ్య ఒప్పందం గురించి కూడా కీర్ స్టార్మర్ ప్రస్తావించారు. ఇరు దేశాల సంబంధాల్లో ఆ డీల్ ఓ చారిత్రక మైలురాయి అని అభివర్ణించారు. అంతేగాక, నాణ్యమైన ఉన్నత విద్యకు ఈ రోజుల్లో డిమాండ్ పెరుగుతోందని, అందుకే భారత్‌లో మరిన్ని బ్రిటిష్ యూనివర్సిటీలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. సాంకేతికత, సృజనాత్మకత, కృత్రిమమేధలో భారత్, యూకేల మధ్య పరస్పర సహకారం కొనసాగుతుందని తెలిపారు

## సర్కార్ నడపట్లేదు.. సర్కస్ నడుపుతున్నారు

-మొదటి పేజీ తరువాయి

చేస్తున్నారు. ఒక్కో కుటుంబంపై టికెట్ ధరల భారం పెరిగింది. ఆర్టీసీ బస్సు పాసుల ధరలు 25 శాతం పెంచారు. మెట్రో నిర్వహిస్తున్న ఎల్ అండ్ టీని తరిమేశారు. మెట్రో, ఆర్టీసీ లేకుండా మొత్తం ప్రైవేటుపరం చేసే కుట్ర జరుగుతోందని కేటీఆర్ అన్నారు. అనంతరం బస్ భవన్‌లో ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డికి భారత రాష్ట్ర సమితి నేతలు వినతిపత్రం అందజేశారు. కేటీఆర్, హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు తదితరులు వెళ్లారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పెంచిన ఆర్టీసీ బస్సు ఛార్జీలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెంచిన ఆర్టీసీ బస్సు ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ చలో బస్ భవన్‌కు బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. ఈ క్రమంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. ముందస్తు చర్యల్లో భాగంగా పలువురు గులాబీ నేతలను గృహనిర్బంధం చేసారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. అలాగే వివేకానంద గౌడ్, శంభీర్ పూర్ రాజు, సాయిబాబా తదితరులను కూడా గృహనిర్బంధం చేశారు. ఇక మాజీ మంత్రి , మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కూడా పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. పెంచిన బస్సు చార్జీలను వెంటనే తగ్గించాలని చలో బస్ బవన్ కార్యక్రమానికి బయలుదేరుతున్న సబితా ఇంద్రారెడ్డిని పోలీసులు అడ్డుకొని గృహనిర్బంధం చేశారు. అంతేకాకుండా... బీఆర్ఎస్ బస్ భవన్ పిలుపు నేపథ్యంలో ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని బస్ భవన్ వద్ద పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు.

## లిఫ్టలకు కొత్త భద్రతాకోడ్

-మొదటి పేజీ తరువాయి



స్థిరాస్తుల భద్రతకు లిఫ్టలను ఎలా రూపొందించాలి? ఎలా ఇన్‌స్టాల్ చేయాలి? ఎలా ఆపరేట్ చేయాలి అనేది ఇందులో పేర్కొన్నారు.

**మెట్రో మాదిరి డోర్ లాక్**

ప్రస్తుతం కొన్నిసార్లు డోర్ పడక ముందే లిఫ్టలు కదలడంతో పలు ప్రమాదాలు జరుగుతున్నాయి. అందులో ఇరుక్కుని చనిపోయిన ఉదంతాలున్నాయి.కొత్త కోడ్ ప్రకారం ఎలివేటర్ కదిలేటప్పుడు తలుపులు తెరుచుకోకుండా నిరోధించే వ్యవస్థ ఉండాలి. మెట్రోలో ప్రయాణిస్తున్నంత సేపు డోర్ తెరుచుకోదు. డోర్ పడిన తర్వాతే ముందుకు కదులుతుంది. ఇదే మాదిరి ఇకపై లిఫ్టలు పనిచేయనున్నాయి. లిఫ్టలు కొన్నిసార్లు ఎక్కువ వేగంతో పైకి వెళుతుండటం ప్రమాదాలకు దారి తీస్తోంది. వీటి నిరోధానికి స్పీడ్ గవర్నర్లను ఏర్పాటు చేస్తారు. అధిక వేగంతో వెళ్లకుండా ఇది నియంత్రిస్తుంది. చాలా లిఫ్టల్లో వీల్‌ఛైర్ పట్టడం లేదనే ఫిర్యాదులున్నాయి. ఇక నుంచి అవి పట్టే విధంగా (800ఎంఎం)లిఫ్టలుండాలి. విద్యుత్తు అంతరాయాలు, ఇతర సమస్యల సమయంలో కమ్యూనికేషన్‌కు ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండాలి. రెండు రకాల కమ్యూనికేషన్ మార్గాలుండాలి. 24 గంటలు సర్వీస్ ప్రొవైడర్.. లేదంటే బిల్డింగ్ కంట్రోల్ రూంకు ఇవి అనుసంధానమై ఉండాలి. దృష్టి లోపం ఉన్నవారికి ఆడియో రూపంలో వినిపించేలా ఏర్పాట్లుండాలి. కనీసం గంటపాటు పనిచేసే అత్యవసర లైటింగ్ వ్యవస్థ తప్పనిసరి. స్టాండ్ బై విద్యుత్తు వ్యవస్థలుండాలి.

**అన్ని రాష్ట్రాల్లో ఏకరీతిగా అమలు**

ప్రస్తుతం ఒక్కో రాష్ట్రలో ఒక్కోరీతిగా లిఫ్ట్ చట్టాలున్నాయి. తెలంగాణ సహా కొన్ని రాష్ట్రాల్లో చట్టాలు లేవు. ఏపీలో మాత్రం అమల్లో ఉంది. కొత్త భద్రతా కోడ్‌తో భవన యజమానులు, బిల్డర్లు, లిఫ్ట్ తయారీదారులు స్థానిక చట్టాలతో పాటు బీఐఎస్ ప్రమాణాలు పాటించాలి కాబట్టి అన్ని రాష్ట్రాల్లో లిఫ్టల తయారీలో ప్రమాణాలు ఏకరీతిగా ఉండే అవకాశముంది. ఎలివేటర్లపై జీఎస్టీని తగ్గించాలని ఆయా సంఘాలు కోరుతున్నాయి.

## కాంగ్రెస్ ప్రభుత్వానిది ప్రజా పాలన కాదు...
## ప్రజా కంఠక పాలన... ప్రజలను ధోకా చేసే పాలన
## బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

పెంచిన ఆర్టీసీ బస్సు చార్జీలను నిరసిస్తూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి పిలుపు మేరకు నిర్వహించ తలపెట్టిన "ఛలో బస్ భవన్" కార్యక్రమంలో భాగంగా గురువారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం నుంచి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ బయల్దేరి వెళ్తుండగా పోలీసులు గృహనిర్బంధం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రభుత్వ తీరుపై, నిరసనలను అణచివేసేందుకు ప్రభుత్వ చర్యలపై మీడియా ముఖంగా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంద రోజుల్లో అరు గ్యారెంటీలను అమలుచేస్తామంటూ ఎన్నికల సమయంలో అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం 700 రోజులైనా ఎటువంటి హామీలను నెరవేర్చలేకపోయింది. ఇది ప్రజా పాలన కాదు... ప్రజా కంటక పాలన ప్రజలను ధోకా చేసే పాలన అని అన్నారు.పోలీసుల నిర్బంధాలతో ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీలను అడ్డుకోవచ్చు గానీ... ప్రజల్లోని ఆవేశాన్ని, కోపాన్ని ఆపలేదు. మహిళలకు ఉచిత బస్సు ప్రయానం అంటూనే, మరో పక్క బస్సు చార్జీలను పెంచడం చూస్తుంటే....ఒక చేత్తో ఇస్తూనే ...మరో లాక్కుంటా ఉందని ఆరోపించారు. అసలు మిమ్మల్ని ఫ్రీ బస్ పెట్టమన్నది ఎవరు....బస్సు చార్జీలను పెంచమన్నది ఎవరు.... బస్సు ఛార్జీల పెంపుపై సీఎం సమాధానం చెప్పాలి.అని అన్నారు. రాష్ట్రంలో అసమర్థ, అరాచక పాలన కొనసాగుతా ఉంది. అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తా ఉన్నదని రైతులకు యూరియా సరఫరాలో ప్రభుత్వం దారుణంగా విఫలమైంది. నేడు రైతులు కేసీఆర్ గారి సమయంలో ఆటోలో యూరియా బస్తాలే ఇంటికి వచ్చేవని కేసీఆర్ గారి పాలన ను గుర్తు చేసుకుంటున్నా ఉన్నారు అన్నారు.వడ్లను కొనలేని దుస్థితిలో ప్రభుత్వం ఉంది. రైతాంగం తో మహిళలు, నిరుద్యోగ యువత, విద్యార్థులతో పాటు అన్నీ వర్గాల ప్రజలను పచ్చి బట్టతో గొంతు కోసేలా ప్రభుత్వ పాలన ఉందని ఎద్దేవాచేశారు.దేశంలోనే ఘోరంగా విఫలమైన ప్రభుత్వం ఏదైనా ఉందంటే, అది కేవలం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న రోజుల్లో ప్రజలే గట్టి బుద్ధి చెబుతారని అన్నారు.



## ఘనంగా నందగిరి ఆంజనేయులు గౌడ్ జన్మదిన వేడుకలు

**హయత్ నగర్ నీలగిరి వార్త (అక్టోబర్ 9 ):**

అఖిల భారత గౌడ సంఘం ఉపాధ్యక్షులు నందగిరి ఆంజనేయులు గౌడ్ పుట్టినరోజు వేడుకలు హయత్ నగర్ లోని ఆయన స్వగృహంలో గురువారం స్నేహితులు గౌడ సంఘం నాయకులు కంగన్ వాటర్ మిత్రుల సమక్షంలో ఘనంగా జరిగినవి.




## బీసీలకుఅన్యాయంచేసిన కాంగ్రెస్ పార్టీ

జీవోల పేరుతో కాలయాపన కాంగ్రెస్ పార్టీ.

కోర్టులో స్టే విధిస్తే సంబరాలు

కాంగ్రెస్ పార్టీకి 42 శాతం రిజర్వేషన్ మీద చిత్తశుద్ధి లేదు

-గుంజపడుగు హరిప్రసాద్

జిల్లా అధ్యక్షుడు, తెలంగాణ జాగృతి కరీంనగర్

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త:**



కాంగ్రెస్ పార్టీ లోప భూయిష్టమైన విధానాలతో కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి బీసీలకు చట్టబద్ధంగా రావలసిన 42 శాతం రిజర్వేషన్లు రాకుండా కుట్రలు చేస్తుంది. చిన్న పిల్లవాడికి కూడా తెలుసు ఇంద్ర సనాని కేసులో 50 శాతానికి మించి రిజర్వేషన్ ఉండకూడదు అని సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఉన్నప్పటికీ అసెంబ్లీలో తీర్మానం చేసిన గవర్నర్ అమోదం పొందితేనే అది చట్టంగా మారుతుంది.ఇవి అన్ని తెలిసి కూడ 42 శాతానికి జీవో ఇస్తున్నట్లుగా ప్రభుత్వం ఒక జీవో విడుదల చేసింది .ఈ రోజు న్యాయస్థానం ప్రభుత్వం ఇచ్చిన జీవో మీద స్టే ఇచ్చింది.కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు పోతామని చెప్పినా కాంగ్రెస్ పార్టీ తూతూ మంత్రంగా చర్యలు చేపట్టింది. దీనిపైన కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చి ఈ అంశాన్ని తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చిన తరువాత చర్యలు తీసుకుంటే బీసీలకున్యాయంగాచట్టబద్ధంగారావలసినటువంటి రిజర్వేషన్ వస్తుంది. బిసి మంత్రులు, ఎమ్మెల్యే, ఎంపిలు ఎమ్మెల్సీలు కుట్రలను పసిగట్టి కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి ఈ బీసీ రిజర్వేషన్ అంశాన్ని 9వ షెడ్యూల్లో చేర్చి కేంద్ర ప్రభుత్వం ద్వారా రాజ్యాంగ సవరణ జరిగితేనే తమిళనాడు తరహాలో తెలంగాణలో కూడ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ వచ్చే విధంగా కృషి చేయాలి. ప్రభుత్వం అన్ని రాజకీయ పార్టీలను, ప్రతిపక్షాలను, ప్రజాసంఘాలను, బీసీ సంఘాలను ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొస్తేనే బీసీ రిజర్వేషన్ కు చట్టబద్ధత వస్తాది తప్ప కాంగ్రెస్ పార్టీ ఎన్ని కపడ నాటకాలు ఆడిన ఇప్పటిలాగే కోర్టుల ముందు వీగిపోక తప్పదు.

న్యాయ స్థానాలు కూడ మెజార్టీ ప్రజల వైపు ఆలోచన చేయాలి కానీ మొదటి నుండి బీసీల రిజర్వేషన్ అమలు కాకుండా న్యాయస్థానాలు బిసి వ్యతిరేకంగా తీర్పులు ఇస్తా ఉన్నాయి ఈ దేశంలో అత్యధిక జనాభా బీసీలు ఉన్నారు. బీసీలకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వాలు కోర్టులు కూడా చర్యలు తీసుకోవాలని అప్పుడే రాజ్యాంగం మీద కోర్ట్ మీద ప్రజలకు నమ్మకం కలుగుతుందని తెలంగాణ జాగృతి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.

# ముదిగొండ మండలంలో ఆగిన ఎన్నికల హడావిడి.!

**ముదిగొండ,అక్టోబర్ 9,నీలగిరి వార్త. ప్రత్యేక కథనం.**

ముదిగొండ మండలంలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు స్టే రావడంతో ఎన్నికల హడావుడి ఒక్కసారిగా ఆగిపోయింది. ఇప్పటికే అభ్యర్థుల ఎంపికలు, పార్టీ పొత్తులు, సోషల్ మీడియాలో ప్రచారాలు ఉద్ధృతంగా సాగుతున్న సమయంలో వచ్చిన ఈ నిర్ణయం రాజకీయ నాయకులకు షాక్‌గా మారింది.ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన తర్వాత గ్రామాల్లో రాజకీయ చర్చలు వేడెక్కాయి. ఎవరు పోటీ చేస్తారు? ఎవరు మద్దతు ఇస్తారు? అనే చర్చలతో ప్రతి గ్రామం ఉత్సాహంగా మారింది. కానీ హైకోర్టు ఆదేశాలతో ఒక్కసారిగా ఆ ఉత్సాహం చల్లారిపోయింది.ప్రత్యేకంగా బీసీ వర్గాల నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. "ఎన్నికలు వాయిదా వేయడం వల్ల మన హక్కులు దెబ్బతింటున్నాయి" అని పలువురు బీసీ నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు. రిజర్వేషన్ల అంశం ఇంకా తేలకపోవడం వల్ల రాజకీయ వాతావరణం స్పష్టత కోల్పోయింది.ఇప్పుడు ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయో, ఎలా ఉంటాయో అనే సందేహంలో ప్రజలు ఉన్నారు. "రిజర్వేషన్ల సమస్య తీరిన తర్వాతే ఎన్నికలు జరుగుతాయని" అధికారులు చెబుతున్నా, ప్రజల్లో మాత్రం ఉత్కంఠ కొనసాగుతోంది.గ్రామాల్లో ప్రచార వాహనాలు, ఫ్లెక్సీలు, పార్టీ సమావేశాలు ఒక్కసారిగా ఆగిపోవడంతో ఎన్నికల ఉత్సవం మధ్యలో నిలిచిపోయినట్టైంది. రాబోయే రోజుల్లో హైకోర్టు తీర్పు ఎలా ఉంటుందన్నదే ఇప్పుడు అందరి చూపు.మొత్తానికి ఎ రిజర్వేషన్ల వివాదంతో స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా పడటంతో, ముదిగొండ మండల రాజకీయాల్లో మళ్లీ



ఉత్కంఠ పెరిగింది. కోర్టు తదుపరి ఆదేశాలు ఇచ్చేవరకు ఈ సందిగ్ధం( అర్థం కాని పరిస్థితి) కొనసాగే అవకాశం ఉంది.

## బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ డ్రామాకు హైకోర్టు షాక్!
## జీవో 9పై స్టేతో కాంగ్రెస్ సర్కార్ అయోమయం పరిస్థితి నెలకొంది

- ఉమన్న గారి రాజమోహన్ రెడ్డి నిప్పులు చెరిగారు

( కామారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు )

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి**

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు, బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుతున్న 'రాజకీయ డ్రామా'కు హైకోర్టు స్టే రూపంలో భారీ ఎదురుదెబ్బ తగిలింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రేవంత్ సర్కార్ జారీ చేసిన జీవో నెంబర్ 9పై హైకోర్టు స్టే విధించడాన్ని. బీజేపీ కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు ఉమ్మన్నగారి రాజమోహన్ రెడ్డి మాట్లాడుతూ, బీసీలను మభ్యపెట్టి, సరియైన పద్ధతిలో జీవో 9ను తీసుకుపోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.జీవో 9పై స్టే చేతకానితనం బట్టబయలు'బీసీలకు రిజర్వేషన్లు పెంచి ఎన్నికలు నిర్వహిస్తాం' అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ వర్గాలను మోసం చేయాలని చూసిందని ఉమ్మన్న గారి రాజమోహన్ రెడ్డి ఆరోపించారు. "సరియైన న్యాయపరమైన ప్రక్రియను అనుసరించకుండా, కేవలం రాజకీయం కోసమే ఈ జీవోను హడావిడిగా తీసుకువచ్చారు. దీని వెనుక ఉన్న కాంగ్రెస్ డొల్లతనం నేడు హైకోర్టు తీర్పుతో పూర్తిగా బట్టబయలైంది" అని ఆయన వ్యాఖ్యానించారు.జీవో 9పై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడంతో, దీని ఆధారంగా వచ్చిన స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ కూడా నిలిచిపోయిందనేది గమనించదగ్గ అంశం. ఇది రేవంత్ రెడ్డి ప్రభుత్వ చేతకానితనాన్ని స్పష్టంగా తెలియజేస్తుందని ఉమ్మన్నగారి రాజమోహన్ రెడ్డి మండిపడ్డారు.బీసీ రిజర్వేషన్ల డ్రామా వెనుక కుట్రరాజమోహన్ రెడ్డి మాట్లాడుతూ... బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందు నుంచీ డ్రామా ఆడుతూ వస్తోందని ఆరోపించారు. న్యాయపరమైన వైఫల్యం: 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం, కోర్టులో తన వాదనను బలంగా వినిపించడంలో లేదా చట్టబద్ధతను నిరూపించుకోవడంలో విఫలమైంది. సరియైన ట్రిపుల్ టెస్ట్ పద్ధతిని పూర్తిగా అనుసరించలేదనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ఎన్నికలను అడ్డుకునే ఎత్తుగడ స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లడానికి కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదు. ఎన్నికలు జరిగితే ప్రజా వ్యతిరేకత కారణంగా ఓటమి తప్పదని భయపడి, ఈ బీసీ రిజర్వేషన్ల అంశాన్ని సాకుగా వాడుకుందని ఆయన ఆరోపించారు. కోర్టు చుట్టూ హడావిడి కోర్టుల్లో హడావిడి చేస్తూ, అసలు అంశాన్ని పక్కదోవ పట్టించి, బీసీల దృష్టిని మళ్లించాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు.కాంగ్రెస్ డ్రామాకు బీసీ బిడ్డలే బుద్ధి చెబుతారు! "కాంగ్రెస్ నాయకులు తమ స్వార్థ రాజకీయాల కోసం బీసీల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. వారికి రిజర్వేషన్లు ఇవ్వాలనే ఉద్దేశం ఏమాత్రం లేదు, కేవలం రాజకీయ లబ్ధి మాత్రమే వారి లక్ష్యం" అని ఉమ్మన్నగారి రాజమోహన్ రెడ్డి స్పష్టం చేశారు. హైకోర్టు స్టే నేపథ్యంలో, రాబోయే రోజుల్లో జరిగే ప్రతి ఎన్నికలోనూ, కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ఈ మోసానికి, ఈ డ్రామాకు తెలంగాణలోని బీసీ బిడ్డలే సరైన పద్ధతిలో బుద్ధి చెబుతారని ఆయన గట్టిగా హెచ్చరించారు.



బీసీ వర్గాల న్యాయమైన హక్కుల కోసం బీజేపీ నిరంతరం పోరాడుతుందని, కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తుందని ఉమ్మన్నగారి రాజమోహన్ రెడ్డి తెలియజేశారు. అంతేకాకుండా ప్రభుత్వ చేతగానితనాన్ని ప్రజల్లోకి తీసుకుపోయి నిరంతరం ఎండ కడతామని బీసీలకు న్యాయం జరిగే వరకు పోరాడతామని తెలియజేశారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే 1514 కోట్లు తెలంగాణ ప్రభుత్వం వైఫల్యం వల్ల ఆగిపోయినాయి అని తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడం వల్లనే ఈ పరిస్థితి నెలకొన్నదని అంతేకాకుండా గత 19 నెలలుగా గ్రామీణ ప్రాంతంలో పారిశుధ్యం రోడ్లు హీనస్థితికి చేరుకున్నాయని ఇదంతా ప్రభుత్వం వైఫల్యం అని ఉమ్మన్న గారి రాజమోహన్ రెడ్డి తెలియజేశారు.

# ప్రభుత్వం జారీ చేసిన జీవో 9 పై హైకోర్టు 'స్టే'తో ఎన్నికల నిలుపుదల బాధాకరం

ఉదయం 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికలకు

నోటిఫికేషన్ విడుదలతో బీసీ వర్గాల్లో ఆనందం

సాయంత్రం రిజర్వేషన్ల కేసులో హైకోర్టు' స్టే'తో నిరాశ,నిస్పృహ!

సుప్రీం కోర్టును ఆశ్రయించి ఎన్నికలు యధావిధిగా

జరిగేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి!

పొలాస నరేందర్ జిల్లా అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం

ఉమ్మడి కరీంనగర్ ఉత్తర తెలంగాణ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ఎప్పుడెప్పుడా అని బీసీ వర్గాలు ఎదిరి చూస్తున్న ఎన్నికలను బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలకు ఈ రోజు ఉదయం నోటిఫికేషన్ విడుదయ కావడం నేటి నుండే ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికలకు నామినేషన్లు ప్రారంభం కావడంతో బీసీ వర్గాల్లో ఆనందం వెల్లి విరిసిన కొద్ది సమయం లోపుననే ప్రభుత్వం రిజర్వేషన్లకై జారీ చేసిన జీవో 9 పైన హైకోర్టు నేడు సాయంత్రం స్టే విధించడంతో బీసీ వర్గాల్లో నిరాశ,నిస్పృహ ఏర్పడిందని పొలాస నరేందర్ విచారాన్ని వ్యక్తం చేశారు.

రాష్ట్ర జనాభాలో 56.36 శాతం బీసీలు ఉన్నట్లుగా అధికారికంగా చేపట్టిన కులగణన సర్వేలో తెలినప్పటికి,రాష్ట్ర అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఏకగ్రీవంగా తీర్మానం చేసి బిల్లుల ఆమోదంకై గవర్నర్ కు,కేంద్రానికి,రాష్ట్రపతికి పంపిన బిల్లులు, ఆర్డినెన్స్ బిల్లులు ఆమోదించక పెండింగ్లో ఉండడం బాధాకరమని,ప్రభుత్వం రిజర్వేషన్ల



అమలుకై జారీ చేసిన ప్రత్యేక జీవో నెంబర్ 9 చట్ట విరుద్ధమని,బీసీ ప్రతిరేకులు కోర్టులను ఆశ్రయించడం,హైకోర్టు రెండు రోజుల వాదనల అనంతరం నేడు సాయంత్రం జీవో 9 పై స్టే ఇస్తూ ఎన్నికల నిలుపుదల ఆదేశించడం బీసీ వర్గాల్లో నిరాశ, నిస్పృహ ఏర్పడిందని నరేందర్ అన్నారు. ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలుపుకొనుటకై బలహీనమైన జీవోలు కాకుండా హైకోర్టు ఇచ్చిన స్టే పైన తక్షణమే సుప్రీం కోర్టును ఆశ్రయించి పకడ్బందీగా చర్యలను చేపట్టి యధావిధిగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని ప్రభుత్వాన్ని నరేందర్ కోరారు.

నీలగిరి వార్త
సంపాదకీయం

# సంక్షామ హాస్టళ్ల తీరు మారేదెప్పుడు?

సంక్షేమ హాస్టళ్లు ప్రాణాలు తీస్తున్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పదుల సంఖ్యలో పిల్లలు ఇటీవలి కాలంలో మృత్యు ఒడికి చేరారు. ఇందుకు రకరకాల కారణాలు ఉన్నాయి. అయితే అన్ని కారణాలు ఒకే విధంగా ఉన్నాయి. ఇందులో సర్కార్ వారి నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. విద్యారంగం, సంక్షేమ హాస్టళ్ల విషయంలో ఇరు తెలుగు రాష్ట్రాల్లో నిర్లక్ష్యం తాండవిస్తోంది. ఓట్ల పథకాలపై ఉన్న శ్రద్ధ హాస్టళ్లపై లేదు. పాఠశాలల అభివృద్ధిపై లేదు. వైద్యరంగం అభివృద్ధిపై లేదు. సర్కార్ వారి మాటలు నమ్మి పిల్లలను హాస్టళ్లకు పంపిన తల్లిదదండ్రులు క్షోభకు గురవుతున్నారు. సాంఘిక, ఆర్థిక అసమానతల కారణంగా చదువులు అర్థాంతరంగా ఆగిపోకూడదన్న సంకల్పంతో గురుకులాలు, వసతి గృహాలు ఏర్పాటయ్యాయి. ఆరోగ్యకరమైన, గౌరవ ప్రదమైన, స్వేచ్ఛాయుత పరిస్థితుల్లో ఎదిగే అవకాశాలను, సౌకర్యాలను పిల్లలకు అందిస్తూ ఉన్నత విద్యావంతులను చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. అణగారిన వర్గాల విద్య, ఆర్థిక ప్రయోజనాల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ సామాజిక అన్యాయం, దోపిడీల నుంచి వారిని రక్షించాల్సి ఉంది. అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్పొరేటీకరణ విధానాలతో విద్య అంగడి సరుకుగా మారిపోయింది. రాజ్యాంగం నిర్దేశించిన కర్తవ్యాల అమలు ఊసేలేదు. సరళీకరణ విధానాలతో కుటుంబాలు గడవడమే కష్టమవుతున్న పరిస్థితుల్లో పేద, అణగారిన వర్గాలకు చెందిన లక్షల మందికిపైగా పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లే ఆధారమవుతున్నాయి. వీటికి సకాలంలో నిధులు మంజూరు చేయకపోవడం, డైట్ ఛార్జీలు చెల్లించకపోవడం ఆనవాయితీగా మారిపోయింది. మెనూ అమలు ఊసేలేదు. పౌష్టికాహారం అందకపోవడం, తాగునీటి కాలుష్యం, అపరిశుభ్రత తదితర కారణాల వల్ల తరచూ అతిసార, విషజ్వరాలు, మలేరియా, టైఫాయిడ్ తదితర వ్యాధులకు గురవడం సర్వసాధారణమైపోయింది. విద్యార్థినులపై లైంగిక వేధింపుల ఘటనలు సైతం వెలుగుచూస్తున్నాయి. తెలంగాణలో ఘనత వహించిన కెసిఆర్ పాలనలో హాస్టళ్లు ఘనంగా వెలిగాయని, ఇప్పుడు హాస్టళ్లలో మరణ మృదంగం మోగుతోందని ఇటీవలి కాలంలో కెటిఆర్ బృందం ఘోషించింది. మరి పదేళ్లలో హాస్టళ్లు బాగుంటే..బాగుచేసి ఉంటే ఇప్పుడే ఎందుకు ఈ అధ్వాన్న పరిస్థితి వచ్చిందో నాటి బిఆర్ఎస్ పాలకులు చెప్పలేకపోయారు. పదేళ్ల అధికారం మత్తులో అంతా బాగుందని ప్రచారం చేసుకున్నారు. బంగారు పళ్లెంలో పిల్లలు భోంచేస్తున్నారని బిల్డప్ ఇచ్చారు. ఇక ఇప్పుడ రేవంత సర్కార్ కూడా అంతకు మించి అన్నట్లుగా వ్యవహరిస్తోంది. రకరకాల స్కూళ్ల పేరుతో ఊదరగొడుతోంది. స్కూళ్లనే అభివృద్ధి చేసి,పిల్లలను తల్లిదండ్రులకు చేరువ చేసి,హాస్టళ్లను తగ్గించాలన్న ప్రణాళిక ఉన్నట్లు చెప్పారు. కానీ అలా జరగలేదు. స్కూళ్లలోనే హాస్టల్ వసతులు కల్పించి, పిల్లలను తల్లిదండ్రులకు చేరువ చేస్తామన్న ఆలోచన బాగానే ఉన్నా అదీ కార్యరూపం దాల్చలేదు. కస్మోటిక్ ఛార్జీలు పెంచామని చెప్పారు. కానీ ఏ హాస్టల్లో ఏ మేరకు సౌకర్యాలు ఉన్నాయో గుర్తించడం లేదు. అందరి సంక్షేమమే తమ లక్ష్యమంటూ ఊదరగొడుతున్న ప్రభుత్వాలు అధికారం అనుభవించడం కోసం నానా కబుర్లు చెప్పి కాలం గడిపేస్తున్నారు. చంద్రబాబు సమీక్షించని రంగం లేదు. అలాగే అడుగు ముందుకు పడిన దాఖలాలు కూడా లేవు. దీంతో హాస్టళ్లు, గురుకులాల్లో చదువుకుంటున్న చిన్నారుల ఆలనా పాలనా పట్టించుకునే వారే లేకుండా పోయారుజ ఏళ్ల తరబడి కలుషిత నీరు తాగుతున్నా, మెనూ ప్రకారం ఆహారం అందకపోయినా, హైకోర్టు చీవాట్లు పెట్టినా పరిస్థితుల్లో మార్పేమీ రావడం లేదు. గిరిజన ప్రాంతాల్లో పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ఇటీవల ఓ గిరిజన హాస్టల్లో ఇద్దరు చిన్నారులు మృత్యువాత పడ్డారు. మంత్రులు వెళ్లి పరామర్శించారు. హాస్టళ్లను తనిఖీ చేశారు. కానీ మార్పు లేదు. పార్వతీపురం జిల్లా

కురుపాం గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో కలుషిత నీరు తాగడం వల్లే 9, 10 తరగతులు చదువుతున్న ఇద్దరు విద్యార్థినులు ప్రాణాలు కోల్పోయారు. 5వ తరగతి నుంచి ఇంటర్ వరకూ చదువుతున్న 611 మంది బాలికల్లో 140 మంది పచ్చకామెర్లకు గురై జిల్లా కేంద్ర, విశాఖ కెజిహెచ్‌లలో చికిత్స పొందుతున్నారు.విద్యార్థులకు తగినన్ని మరుగుదొడ్లు, బాత్రూమ్‌లు లేకపోతే ఎలా? అవసాన దశలో ఉన్న హాస్టల్ భవనాలు కూలిపోతే విద్యార్థులేం కావాలి? మన ఇంట్లో పిల్లల్ని నేలపై పడుకో బెడతామా? ఏటా ప్రభుత్వం కేటాయించే కోట్ల రూపాయలు ఏమవుతున్నాయి? అన్నదానికి సమాధానం లేదు.పరిస్థితుల్లో ఏమాత్రం మార్పు లేదనడానికి కురుపాం హాస్టల్ దుస్థితే నిదర్శనం. ఆర్ఓ సిస్టమ్ పాడై, పరిశుభ్రమైన తాగునీరు అందుబాట్లో లేకపోవడమే విద్యార్థినుల ప్రాణాంతక పచ్చకామెర్లకు ప్రధాన కారణం. పిల్లలు ఇళ్ల వద్ద చనిపోతే ప్రభుత్వానిది బాధ్యతెలా అవుతుందని, నష్టపరిహారం ఎలా ఇస్తామని పార్వతీపురం జిల్లాకే చెందిన రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి వ్యాఖ్యానించారు. కనీస మౌలిక వసతులు కల్పించడంలో వైఫల్యం వల్లే వారు హాస్టళ్లలో తీవ్ర అనారోగ్యానికి గురయ్యారన్న విషయాన్ని పట్టించుకోక పోవడం సమంజసమా? బాధితులు, గిరిజనులు డిమాండ్ చేసిన విధంగా? మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున నష్టపరిహారం ప్రకటించడంతోపాటు సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. పిల్లలకు, వృద్ధులకు హాస్టళ్లు ఉన్నాయని, పశువులకు కూడా హాస్టళ్లు ఏర్పాటు చేస్తామని ఇటీవల సిఎం చ చంద్రబాబు ప్రకటించారు. పిల్లల హాస్టళ్లను మెరుగుచేయకుండా పశువులకు హాస్టల్ అనడం సమంజస మేనా? ఆర్థిక, సామాజిక అంతరాలకు అతీతంగా నవతరాన్ని తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ప్రభుత్వాలు కార్యాచరణలోకి దిగితేనే ఇటువంటి పరిస్థితులను అధిగమించగలం. ఆ దిశగా ప్రజలంతా సంఘటితంగా ఒత్తిడి తేవాలి. ప్రభుత్వాలు కూడా ఇంకా ఎంతోకాలం మభ్య పెట్టే పనులు మానుకోవాలి. స్కూళ్లను బలోపేతం చేసే యత్నాలు ముమ్మరం చేయాలి. నిధులు కేటాయించాలి. అప్పుడే భావితరం ఆరోగ్యవంతంగా చదువుకుని సమాజంలోకి అడుగపెట్టగలదు.

# గోదావరి మహా పుష్కరాల కోసం ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలి ఆర్డీవో రాణి సుస్మిత

## భక్తుల సౌకర్యాల కోసం సమగ్ర చర్యలు చేపడదాం.

## ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు.

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు గోదావరి మహా పుష్కరాలు %–% 2027 నిర్వహణ నేపథ్యంలో కొవ్వూరు పట్టణం పరిధిలో అభివృద్ధి పనుల విషయంలో ఇప్పటి నుంచే పక్కా ప్రణాళికలతో కూడిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు సూచించారు.గురువారం కొవ్వూరు పట్టణం లోని ఆర్డీవో కార్యాలయం నందు 2027 గోదావరి మహా పుష్కరాల ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ 2027 గోదావరి మహా పుష్కరాల ఏర్పాట్లు, మౌలిక వసతులు, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని నివేదికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. 2027లో గోదావరి పుష్కరాలు రానున్న తరుణంలో ఏర్పాట్లను ముందస్తుగా పక్కా ప్రణాళికలతో సిద్ధం చేయాలని సూచించారు. కొవ్వూరు డివిజన్‌లో ప్రధానంగా 48 పుష్కర ఘాట్లు ఉన్నాయని, వాటిని అభివృద్ధి చేసే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పంచాయతీరాజ్, ఇరిగేషన్ శాఖల ఆధ్వర్యంలో నిర్మాణ పనులకు నివేదికలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. కొవ్వూరు డివిజన్‌లో 67 దేవాలయాల అభివృద్ధికి మొదటి విడతగా ?9.87 కోట్ల రూపాయలు మంజూరు అయినట్లు ఆమె వెల్లడించారు. ఇకపై వారానికి ఒక్కసారి పుష్కరాల ఏర్పాట్లపై సమీక్ష సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గోదావరి పుష్కరాలకు రాజమహేంద్రవరం జిల్లా కేంద్రంగా ఉండడం వల్ల భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని కొవ్వూరు నియోజకవర్గం వైపు కూడా భక్తులను పంపేలా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ , తమిళనాడు, కర్ణాటక తదితర ప్రాంతాలకి చెందిన వారు కూడా కొవ్వూరు లో పుణ్య స్నానాలు ఆచరించడానికి రావడం జరుగుతుందని తెలియ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర ఏర్పాట్లను అత్యంత ప్రతిష్టాత్మకంగా పరిగణిస్తున్నారని, రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక మంత్రుల కమిటీ ఏర్పాటైనట్లు తెలిపారు. ఆ కమిటీ ముందు కొవ్వూరు డివిజన్ పరిధిలో ప్రతిపాదిత పనుల సమగ్ర నివేదిక ఇవ్వాలని సూచించారు. ఘాట్ల అభివృద్ధి, దేవాలయాల మరమ్మతులు, భక్తుల





సౌకర్యాల కోసం తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కొవ్వూరు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద అభివృద్ధి పనులకు టూరిజం శాఖతో ప్రణాళికలు సిద్ధం చేయమని తెలిపారు. కొవ్వూరు పట్టణ అభివృద్ధికి ఇది మంచి అవకాశం అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కొవ్వూరు పట్టణ తెలుగుదేశం పార్టీ ద్వి సభ్య కమిటీ సభ్యులు కంఠమని రామకృష్ణ, జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపనేని చిన్ని, జిల్లా దేవాదాయ శాఖ అధికారి పీవీ సుబ్బారావు, డి ఎస్ పి డి దేవకుమార్,మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ డీఈఈ కే. ఆనందబాబు, తహసీల్దార్ ఎం. దుర్గాప్రసాద్ అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యుడు మండలంలో ఆకస్మిక తనిఖీలు

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి



రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యుడు ఈ లక్ష్మి రెడ్డి కొవ్వూరు మండలం వేమలూరు, పసివేదల, నేలటూరు, చాగల్లు మండలాలలోని అంగన్వాడి సెంటర్లు, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలలోని మధ్యాహ్న భోజన పథకం సదుపాయాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. విద్యార్థులతో , ఎమ్ ఎస్ ఎల్ పాయింట్ వద్ద జట్టు కూలీలతో సంభాషించడం జరిగింది. అంగన్వాడి సెంటర్లలో, ప్రభుత్వ పాఠశాలల వంటశాలల్లో భోజన సదుపాయాల నిర్వహణ, పౌష్టికాహారం, శుభ్రత తదితర అంశాలను తనిఖీ చేసి, పిల్లలకు సురక్షిత, పౌష్టిక భోజనం అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని లక్ష్మీ రెడ్డి సూచించారు. పరిశుభ్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.అనంతరం చాగల్లు మండలంలోని ఓనగట్ల ఎమ్ ఎస్ ఎల్ పాయింట్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ సందర్శనలో పరిసరాలను శుభ్రంగా ఉంచడం, స్టాక్ రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించడం వంటి అంశాలను తనిఖీ చేసి, ఎం ఎల్ ఎస్ పాయింట్ ఇంచార్జ్ కు రికార్డుల నిర్వహణ విషయంలో స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగింది.ఈ సందర్శన లో భాగంగా మధ్యాహ్న భోజన పథకం మరింత సమర్థవంతంగా, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు అనుసరించి పిల్లలకు తగిన భోజన సదుపాయాలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఫుడ్ కమిషన్ మెంబర్ వెంట జిల్లా బిసి సంక్షేమ అధికారి బి. శశాంక, డీఎం గణేష్ కుమార్, ఏఏఎస్వో ఎం. నాగంజనేయులు, ఏజీపీవో ఎం. రంగప్రసాద్, ఫుడ్ సేఫ్టీ అధికారి సుప్రియ , ఐ సి డి ఎస్ సిడిపిఓ కె నాగలక్ష్మి స్థానిక అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# గేదెల ఆకస్మిక మరణాలపై పరిశీలన నివారణ చర్యలు ప్రారంభం కలెక్టర్ కీర్తి చేకూరి

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి



తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామంలో గేదెల ఆకస్మిక మరణాల ఘటనపై జిల్లా యంత్రాంగం సమగ్ర పరిశీలన చేపట్టినట్లు , పశు సంవర్ధక శాఖ నిపుణుల బృందాలు గ్రామంలో స్థల పరిశీలన నిర్వహించి, నమూనాలను సేకరించి ప్రయోగశాలల పరిశీలనకు పంపినట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రాథమిక నివేదికల ప్రకారం, పరాన్నజీవి వ్యాధులు వైరల్ ఇన్ఫెక్షన్‌ల సమ్మేళనమే ప్రధాన కారణంగా గుర్తించబడిందని, బాధిత పశువులకు అవసరమైన వైద్య సహాయం, డీవార్మింగ్ కీటక నియంత్రణ చర్యలు తక్షణమే ప్రారంభించబడినట్లు ఆమె తెలిపారు. గ్రామంలోని పశువులందరికీ ఉచిత వైద్యం, సలహాలు అందించేందుకు మొబైల్ వెటర్నరీ టీమ్‌లను పంపినట్లు పేర్కొన్నారు.జిల్లాలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు పశు సంవర్ధక శాఖ పర్యవేక్షణను బలోపేతం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. రైతులు తమ పశువుల్లో ఏవైనా అనారోగ్య లక్షణాలు గమనించిన వెంటనే సమీప వెటర్నరీ వైద్యుడు లేదా గ్రామ సచివాలయ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. జిల్లా యంత్రాంగం పశువుల ఆరోగ్య రక్షణ, రైతుల ఆర్థిక భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వానికి తగిన సిఫారసులు పంపిందని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు.పశువుల పెంపకం దారులు చెరువులు, బురద ప్రాంతాల్లో పశువులను మేపవద్దని, గొర్రెలు%–% మేకలతో కలిపి మేపకుండా జాగ్రత్తలు పాటించాలని జిల్లా పశుసంవర్ధక అధికారి టి. శ్రీనివాస్ రైతులకు సూచించారు. డీవార్మింగ్, టీకాలు, కీటక నియంత్రణ కార్యక్రమాలను నిరంతరంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. రైతాంగం జిల్లా యంత్రాంగానికి సహకారం అందించాలని, పశువుల ఆరోగ్య సంరక్షణ సంబంధించి సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేసారు.

# "ఘనంగా అంతర్జాతీయ బాలిక దినోత్సవం వేడుకలు"

చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

అంతర్జాతీయ బాలిక దినోత్సవం వేడుకలు గురువారం చోడవరం కస్తూరిబా మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే పాఠశాలలో నిర్వహించారు.దీనిలో భాగంగా కిషోర్ బాలికలకు 11 నుంచి 14, 15 నుంచి 18 సంవత్సరాల గల పిల్లలకు బాల్య వివాహాలు వల్ల కలిగే అనార్థాలు,రక్తహీనత రుతు పరిశుభ్రత బాలల హక్కులు గురించి వివరించారు. అలాగే పిల్లలకు లింగ అసమానత,బాల్య వివాహాలపై, వాటిపై వల్ల కలిగే అనర్థాలు, వాటి నివారణ చర్యలు, హెల్ప్ లైన్ నెంబర్స్ గురించి వివరించి వాటిపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా బాలల హక్కులపై విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సిడిపిఓ వి మంగతాయారు హాజరయ్యారు. చోడవరం సెక్టార్ సూపర్వైజర్ బి శాంతిప్రియ సచివాలయం 2,3 పరిధిలో అంగన్వాడీ టీచర్లు ఎం.యస్.కె లు అలాగే కేజీబీవీ సిబ్బంది పాల్గొన్నారు.



# ఆ మూడు కొండల సాగు రైతుల్ని ఆదుకుంటాం

## ఆందోళన చెందవద్దు స్పష్టం చేసిన కూటమి నాయకులు

మాడుగుల/ చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

మాడుగుల మండలం ఓమ్మలి, కేవల్లాపురం, పొంగలిపాక సర్వే నెంబర్లతో కూడి ఉన్న ఊర్లోవ కొండ, నాగళ్ల కొండ, కొప్పు కొండమ్మ కొండ సర్వే నెంబర్లలో డి ఫారం పట్టాలు పొందిన రైతుల సమస్యలు పరిష్కారానికి స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ ద్వారా కృషి చేస్తున్నట్టు కూటమి నాయకులు తెలిపారు. గురువారం సాయంత్రం మాడుగుల పి ఆర్ అతిథిగృహం వద్ద ఏఎంసీ చైర్మన్ పి అప్పలరాజు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు నందారపు సన్యాసిరావు,పుప్పాల రమేష్, కూటమి నాయకులు మాట్లాడుతూ..ఈ విషయంలో ఆయా రైతులు ఆందోళన చెందవద్దన్నారు. ఈ మూడు కొండలపై 469 మంది రైతులకు 654. 47 ఎకరాల డి ఫారం భూములు అందజేశారని, అయితే నేటికీ వారి భూముల వివరాలు కానీ రైతుల పేర్లు గాని వెబ్ ల్యాండ్ లో నమోదు కాకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు అన్నారు. అందువలన ప్రభుత్వపరమైన సౌకర్యాలు కానీ బ్యాంకు రుణాలు గాని పొందలేకపోతున్నారని చెప్పారు. ఈ విషయాన్ని తాము స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ దృష్టిలో పెట్టామని జిల్లా కలెక్టర్ కూడా వినతిపత్రం అందజేశామని చెప్పారు. 2010 నుంచి 12 మధ్యకాలంలో వీరికి డిఫారం పట్టాలు అందజేశారని, అయితే 2009..14 మధ్య గల కాంగ్రెస్ ప్రభుత్వం ఆ కొండలపై సర్వేలు నిర్వహించకుండా సక్రమంగా విస్తీర్ణం పరిశీలించకుండా హడావిడిగా పట్టాలివ్వడం వల్ల ఈ సమస్య ఎదురయిందనీ చెప్పారు. సుమారు 14 ఏళ్లుగా వారు పోరాటాలు చేస్తూ ఉన్నారని చెప్పారు. వారి భూములకు డీ పట్టాలు ఇచ్చి పాస్ పుస్తకాలు అందించినప్పటికీ, ఆయా గ్రామాల సర్వే నెంబర్లలో గల భూములు విస్తీర్ణం కన్నా అధిక విస్తీర్ణం ఉండడంతో ఆ భూములు ఆన్లైన్ చేయడం వీలుపడలేదన్నారు. అయితే ఈ విషయంలో తాము ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని వీలైనంత త్వరగా వారి సమస్య పరిష్కారం చేసే విధంగా ఎమ్మెల్యే ద్వారా జిల్లా కలెక్టర్ ద్వారా చర్యలు తీసుకుంటామని రైతులు ఆందోళన చెందవద్దని కూటమి నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కూటమి నాయకులు ఉండూరు దేముడు, మండల సతీష్, అద్దేపల్లి జగ్గారావు, నాయన సత్యనారాయణ, సర్పంచ్ చారుమతి దేవి చామంతుల జయరాం, బాబ్జి, సుంకురు సింహాచలం నాయుడు పాల్గొన్నారు



# కూన శ్రీశైలం గౌడ్ ఫామ్ హౌస్ కు కూతవేటు దూరం

### అభివృద్ధికి మాత్రం ఆమడ దూరం......

### కాంగ్రెస్, టి ఆర్ ఎస్ పార్టీల ఆధిపత్య పోరులో అభివృద్ధికి నోచుకోని( ఉషోదయ కాలనీ )హంసరాజు లేఔట్

నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )

కుత్బుల్లాపూర్:



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 125 డివిజన్ గాజులరామారం పరిధిలోగల ఉషోదయ కాలనీ గా పిలుచుకుంటూ రికార్డుల్లో హంసరాజు లేఔట్ గా ఉన్న ఈ కాలనీ అభివృద్ధికి మాత్రం నోచుకోవడం లేదు. కాలనీలోనే మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కు చెందిన ఫామ్ హౌస్ ఉన్నపటికీ టిఆర్ఎస్ పార్టీ పార్టీ అధికారంలో ఉండడం వల్ల పదేళ్లలో అభివృద్ధికి మాత్రం నోచుకోలేదు. స్థానిక ఎమ్మెల్యే టిఆర్ఎస్ పార్టీ కి చెందిన కె.పి వివేకానంద మాత్రం కాలనీలో కనీస సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యాడని ప్రజల ఆరోపిస్తున్నారు. కనీసం మెయిన్ రోడ్డు నుండి లోనికి వెళ్లడానికి రోడ్డు సౌకర్యం కూడా సరిగా లేదంటే 10 సంవత్సరాలలో కాలనీ పట్ల ఏమేర అభివృద్ధి చేశారో అర్థమవుతుంది. కాలనీ ఆనుకొని ఉన్న జిహెచ్ఎంసి కి చెందిన పార్క్ విస్తరించి ఉండగా కనీసం దానిని సైతం పట్టించుకున్న నాధుడే లేదు. నిత్యం రద్దీగా ఉండే ఈ పార్కు యువకులకు వృద్ధులకు పిల్లలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. కానీ పార్కులో చూస్తేకనీస సౌకర్యాలు కూడా లేకుండా విరిగిపోయిన బెంచీలు, పగిలిపోయిన రాళ్లు, కంకర తేలిన రోడ్లు, విరిగిన వృక్షాలు,పార్కులో నిత్యం దర్శనమిస్తూ ఉంటాయి. వర్షం పడిందంటే వాకర్స్ కు మాత్రం సెలవే.కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఫామ్ హౌస్ ఈ కాలనీలోనే ఉండడంతో స్థానిక టిఆర్ఎస్ ఎమ్మెల్యే కే పి వివేకానంద అభివృద్ధిని పట్టించుకోలేదని స్థానిక ఓటర్లు ఆరోపిస్తున్నారు. ఇరువురి ఆదిత్య పోరులో హంసరాజు లేఔట్ అభివృద్ధికి నోచుకోవడం లేదు.

నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా కనీసం ఇప్పుడైనా ఈ కాలనీ అభివృద్ధి పరిచి కాలనీలో కావాల్సిన సౌకర్యం డ్రైనేజీ తదితర మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడంలో శ్రద్ధ చూపాలని కాలనీవాసులు వేడుకుంటున్నారు. వర్షం పడిందంటే కాలనీ లోకి రావడం కష్టమవుతుంది. చిత్తరమ్మ దేవాలయం లో ఉన్న అమ్మ వారి పెద్ద విగ్రహం ఎప్పుడు ఆ కాలనీ వైపే చూసున్నా కూడా ప్రజా ప్రతినిదుల చూపు మాత్రం ఈ కాలనీ వైపు పడడం లేదు. నేడు కాంగ్రెస్ పార్టీ అధికారం ఉన్నందువల్ల మాజి ఎమ్మెల్యే కూన



శ్రీశైలం గౌడ్,కౌలను హనుమంతరెడ్డి లాంటి స్థానిక కాంగ్రెస్ నాయకులు చొరవతో హంసరాజు లేఔట్ లో అభివృద్ధి పరుగులు పదుతుందని ప్రజలు ఆశిస్తున్నారు.

# దరువు అంజన్నకు సోషల్ ఎక్సలెన్స్ అవార్డు 2025

### - సామాజిక సేవా రంగాలలో పాల్గొనడం గర్వనీయం

### - దరువు అంజన్న చేసిన సమాజ సేవకు తగిన గుర్తింపు

నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:




మానవసేవే మాధవ సేవ అన్నారు పెద్దలు కానీ నేడు సమాజంలో స్వార్థం ఎక్కువైందని మనిషిని మనిషిగా గుర్తించె రోజు లేదని అయితే దరువు అంజన్న లాంటివారు తన జీవితాన్ని సమాజానికి అంకితం చేసి సమ సమాజ సేవ చేయడం హర్షించదగ్గ విషయమని ముఖ్యఅతిథిగా విచ్చేసిన సేవా రత్న అవార్డు గ్రహీత వడ్లకొండ వెంకట్రావు అన్నారు.ప్రసన్న ఆరోహి ఆర్ట్స్ అండ్ కల్చరల్ సొసైటీ వారు సమాజ సేవ చేసిన వారికి ఇచ్చే అవార్డును 2025 గాను దరువు అంజన్నను ఎంపిక చేశారు, హైదరాబాదులో జరిగిన ఒక ప్రైవేటు కార్యక్రమంలో దరువు అంజన్నకు ఈ అవార్డు అందజేశారు ఈ సందర్భంగా ప్రసన్న ఆరోహి ఆర్ట్స్ అండ్ కల్చరల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షురాలు ప్రసన్న ఆరోహి మాట్లాడుతూ నేటి సమాజంలో అన్నదమ్ములు అక్క చెల్లెలు సైతం ఆర్థిక సంబంధాల కూపిలో మునిగిపోయి మానవ సంబంధాలు మర్చిపోతున్నారని అందుకే మేము మా సంస్థ తరఫున సమాజ చేసిన వారికి, ఈ అవార్డు అందజేస్తామని ఈ సంవత్సరం దరువు అంజన్నను ఎంపిక చేయడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత దరువు అంజన్న మాట్లాడుతూ మానవ జన్మ ఎత్తినందుకు సమాజ సేవ చేయాలని అప్పుడే జన్మకు సార్థకత చేకూరుతుందని ఆయన హితువు పలికారు, ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని పలు కళాకారులు పాల్గొని సంగీత కచేరి చేశారు.




# ఆర్డబ్ల్యూఏ అన్యాయాలపై చర్చలు

### - ప్రజలపై భారం పడకుండా ప్రభుత్వమే నిర్వహణకు హామీ

మల్కాజ్గిరి నీలగిరి వార్త ప్రతినిధి

అహ్మద్‌గూడ 2బీఎచ్‌కే (డబుల్ బెడ్ రూమ్) హౌసింగ్ కాలనీలోని తక్కువ ఆదాయ గల లబ్ధిదారులు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఆర్డబ్ల్యూఏ) చేత విధించబడుతున్న అన్యాయమైన అదనపు ఛార్జీలు, నిర్వహణ ఖర్చుల వల్ల ఎదుర్కొంటున్న కష్టాలను ప్రజలకు తెలియజేయడానికి, డబుల్ బెడ్ రూమ్ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) సభ్యులు ఈ రోజు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆఫీస్‌కు చేరుకున్నారు. %ూ% న్యూస్ వార్తా వేదికగా ఆర్డబ్ల్యూఏ వల్ల జరుగుతున్న అన్యాయాలను వివరంగా తెలియజేశారు. ఈ సమస్యలపై మల్లన్న సానుభూతిగా స్పందించారు.

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ, “మండలి సెషన్‌లో ఆర్డబ్ల్యూఏ సంబంధించిన గలాన్ని వినిపిస్తానని. ప్రజలపై ఎటువంటి ఆర్థిక భారం పడకుండా, ప్రభుత్వమే సమగ్రంగా నిర్వహణ చేయాలి. వీధి దీపాలు, ఎస్ టి పి (సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్), అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ, మున్సిపల్ పైప్‌లైన్ వ్యవస్థ, పార్క్ మెయింటెనెన్స్ మరియు ఇతర అంశాలు ఏవైతే ప్రజలపై భారం వేసేలా ఉన్నాయో వాటిని ప్రజలపై విధించకుండా మండలిలో ప్రశ్నించి, తగిన చర్యలు తీసుకుంటాను” అని హామీ ఇచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులందరూ పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు,తో పాటు బి ఆర్ ఎస్ కార్పొరేటర్ లు, నాయకుల హౌస్ అరెస్ట్

### బిఆర్ఎస్ పార్టీ తలపెట్టిన “ఛలో బస్ భవన్” కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు ప్రభుత్వం పోలీసులు అడ్డంకులు

నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:

మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు నివాసాన్ని పోలీసులు చుట్టుముట్టి ఉదయాన్నే హౌస్ అరెస్ట్ చేశారు.బిఆర్ఎస్ పార్టీ తలపెట్టిన “ఛలో బస్ భవన్” కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు ప్రభుత్వం పోలీసులు పలువురు బి ఆర్ ఎస్ నాయకులను ముందస్తు అరెస్ట్ లు నిర్వహించారు.శాంతియుతంగా జరగాల్సిన ప్రజా కార్యక్రమానికి అడ్డంకులు సృష్టించడం ద్వారా ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను ఉల్లంఘించిందని శంబీపూర్ రాజు తీవ్రంగా స్పందించారు.

పెంచిన చార్జీలపై ప్రజలకు జవాబు చెప్పలేని ప్రభుత్వమే ఈ విధమైన అణచివేత చర్యలకు దిగుతోందని వారు విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ తలపెట్టిన ఛలో బస్ భవన్ కార్యక్రమం ప్రజల వాణిని వినిపించేందుకు, ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు చేపట్టిన ఉద్యమం అని శంబీపూర్ రాజు తెలిపారు.అయినా పోలీసులు చేసిన హౌస్ అరెస్ట్‌తో తాము వెనక్కి తగ్గబోమని, ప్రజా హక్కుల కోసం బిఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.



# బీసీ రిజర్వేషన్ లపై ప్రభుత్వ లోపభూయిష్ట విధానాలతోనే హైకోర్ట్ స్టే విధించింది బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:



కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల విషయంలో జీ.వో.నెం.9 ను శాస్త్రీయ పద్ధతిలో కాకుండా తమకు ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరించడం వల్లే హైకోర్టు స్టే ఇవ్వాల్సి వచ్చిందని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల పెంపు విషయంలో ప్రభుత్వ విధానం శాస్త్రీయంగా, సరిగ్గా లేదని బిఆర్ఎస్ పార్టీ తరపున అసెంబ్లీ వేదికగా మా నాయకులు, మేము ఎన్నోసార్లు ప్రభుత్వానికి హితవు పలికామని, రేవంత్ సర్కార్ మాత్రం మా సలహాలను, సూచనలను పెడచెవిన పెట్టడం వల్లే నేడు హైకోర్టులో స్టే విధించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల్లోనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుతో పాటు అనేక హామీలను కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సాక్షిగా ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి 22 నెలలు కావస్తున్న బీసీ రిజర్వేషన్ల అమలు, వారికి ఇచ్చిన హామీల అమలులో తూతూ మంత్రంగా వ్యవహరిస్తూ చేతులు దులుపుకుంటున్నారే తప్పా హామీల అమలులో ప్రభుత్వానికి ఎటువంటి చిత్తశుద్ధి కనిపించడం లేదన్నారు.బీసీ రిజర్వేషన్లపై అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్తామని చెప్పిన రేవంత్ సర్కార్ మాటతప్పి ఢిల్లీకి పోయి ధర్నాల పేరుతో నాటకాలు ఆడారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ఢిల్లీ వేదికగా చేయాల్సిన పోరాటాలను గల్లీలో చేస్తూ బీసీలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కామారెడ్డి వేదికగా బిసి డిక్లరేషన్ అమలు విషయంలో అఖిలపక్షం సభ్యుల సూచనలను, సలహాలను పెడచెవిన పెట్టకుండా శాస్త్రీయబద్ధంగా రూపొందించాలి. లేకపోతే వెనుకబడిన వర్గాల తరఫున పోరాడేందుకు బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో ఒకే రోజులో 58 మందికి కోర్టు శిక్ష

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



జిల్లాలో మద్యం సేవించి వాహనం నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలకు ప్రత్యక్షంగానీ, పరోక్షంగానీ ప్రధాన కారణమవుతున్నారు. కొన్నిసార్లు మద్యం సేవించి వాహనం నడిపినవారు స్వయంగా ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతుండగా, ఎన్నో కుటుంబాలు దాని వల్ల రోడ్డున పడుతున్నాయి. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని కామారెడ్డి జిల్లా పోలీసులు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టి, జిల్లా వ్యాప్తంగా నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీలు నిర్వహిస్తున్నారు. పట్టుబడిన వాహనదారులను కోర్టులో ప్రవేశపెట్టి, న్యాయమూర్తుల ఎదుట హాజరుచేయడం ద్వారా జైలు శిక్షలు లేదా జరిమానాలు విధించడం జరుగుతోంది. గురువారం డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో కోర్టు మొత్తం 58 మందికి శిక్షలు విధించింది: దేవునిపల్లి పి ఎస్ లో 10 మందికి జైలు శిక్ష (4 మందికి 2 రోజుల జైలు, 6 మందికి 1 రోజు జైలు మరియు ?1000 జరిమానా ఒక్కోరికి, దోమకొండ పిఎస్ లో ఒక వ్యక్తికి 2 రోజుల జైలు ం ?1000 జరిమానా మాచారెడ్డి, కామారెడ్డి, బిక్నూరు పిఎస్ లో ఒక్కొక్కరికి 1 రోజు జైలు ం ?1000 జరిమానాకామారెడ్డి లో 14 మంది, రామారెడ్డి లో 1 వ్యక్తి, దేవునిపల్లి లో 20 మంది, బిక్నూరు లో 1 వ్యక్తి, దోమకొండ లో 6 మంది, రాజంపేట్ లో 1 వ్యక్తి, సదాశివ నగర్ లో 1 వ్యక్తి. మొత్తం 44 మందికి ?1000 చొప్పున జరిమానా విధించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర మాట్లాడుతూ, మీ కుటుంబాన్ని, ఇతరుల ప్రాణాలను దృష్టిలో ఉంచుకొని మద్యం సేవించి వాహనం నడపవద్దు. మీ నిర్లక్ష్యం వల్ల కొందరు ప్రాణాలు కోల్పోతున్నారు, మరికొందరు వికలాంగులై జీవితాంతం బాధపడుతున్నారు. ఇకనైనా వాహనదారులు మద్యం సేవించి వాహనం నడపకూడదు. మీరు గమ్యానికి సురక్షితంగా చేరుకోవడమే కామారెడ్డి జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం” అని జిల్లా ఎస్పీ తెలిపారు.

# ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ అత్యవసర సమావేశం

### హైకోర్టు స్టే నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులతో

నీలగిరి వార్త ఎల్లారెడ్డి

?తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను నిలిపివేస్తూ, ముఖ్యంగా బీసీ రిజర్వేషన్ల (జీవో నెం. 9) పై తెలంగాణ హైకోర్టు స్టే విధించిన సంచలన ప్రకటన నేపథ్యంలో. ఈ న్యాయపరమైన ప్రతిబంధకాన్ని ఎదుర్కొనేందుకు, క్షేత్ర స్థాయిలో పార్టీ కార్యకర్తల్లో నైతిక స్థైర్యాన్ని నింపేందుకు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ గురువారం రాత్రి తన నివాసంలో మండల అధ్యక్షులు, ముఖ్య నాయకులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు.



# కోటి దీపోత్సవానికి ప్రత్యేక ఆహ్వానం అందుకున్న ఓంకార్ రెడ్డి

నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:

ఈ నెల24 నుండి 28 వరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో గాజులరామారం లో శ్రీ శ్రీ శ్రీ నకులేశ్వరి దేవి సిద్దిపీఠం ఆధ్వర్యంలో ఘనం గా నిర్వహించబోతున్న కోటిదీపోత్సవం కార్యక్రమానికి ప్రత్యేక అతిధిగా హాజరు కావాలని మల్లారెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసిషన్ ఉపాధ్యక్షుడు ఓంకార్ రెడ్డి ని నిర్వాహకులు ప్రతేకంగా ఆహ్వానించారు. ఈ మేరకు శ్రీ శ్రీ శ్రీ నకులేశ్వరి దేవి సిద్ధిపీఠం నిర్వాహకులు నందు స్వామి , అఖిలేష్ స్వామి,శివారెడ్డి టీం సభ్యులు ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రికను ఆయనకు అందజేశారు.



# 2లక్షల లంచం డిమాండ్‌తో దొరికిపోయిన తాసిల్దార్

నల్లగొండ,అక్టోబర్9నీలగిరి వార్త

నల్లగొండ జిల్లా చిట్యాల మండల తహసీల్దార్ కృష్ణ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. గుండ్రంపల్లి గ్రామ పరిధిలోని వ్యవసాయ భూమికి సంబంధించన మ్యూటేషన్ కోసం రూ.2లక్షలు డిమాండ్ చేయగా బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. తహసీల్ కార్యాలయంలో వ్యూహం ప్రకారం మాటువేసిన ఏసీబీ అధికారులు గురువారం తహసీల్దార్ గుగులోత్ కృష్ణా , మరో ప్రైవేట్ వ్యక్తి లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. ఇద్దరిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.2 లక్షల నగదును స్వాధీనం చేసుకుని నాంబర్ ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టామని వెల్లడించారు. ఎవరైనా ప్రభుత్వ సిబ్బంది లంచాలకు పాల్పడితే 1064 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని కోరారు.

# బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడం బాధాకరం - లింగంగౌడ్

నీలగిరి వార్త/ అక్టోబర్ 9/ నల్గొండ బ్యూరో



స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 9 జారీ చేసిందని అట్టి రిజర్వేషన్లపై కొంతమంది రిజర్వేషన్ వ్యతిరేకులు రెడ్డి జాగృతి సంస్థకు చెందినటువంటి నాయకులు హైకోర్టును ఆశ్రయి%శీ%చారని,బీసీల న్యాయమైన డిమాండ్ల పైన హైకోర్టు స్టే విధించడం చాలా బాధాకరమైన విషయమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. గురువారం నాడు హైకోర్టు వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ బీసీలు కోరినవి గొంతెమ్మ కోరికలు కావని అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీలు కూడా మద్దతు ఇచ్చి తీర్మానం చేసి జీవో తీసుకొచ్చారని ఏదో కుంటి సాకులు చెప్పి స్టే ఇవ్వడం చాలా బాధనిపించింది అని అన్నారు. 10 శాతం కూడా లేని అగ్రవర్ణాలు 10 శాతం రిజర్వేషన్ అనుభవిస్తున్నప్పుడు 60 శాతం పైగా ఉన్న బీసీలు 42 శాతం రిజర్వేషన్లు అనుభవిస్తే వారికి వచ్చే నొప్పి ఏమిటో అర్థం కావడం లేదన్నారు.

# రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

నీలగిరి వార్త/మిర్యాలగూడ/అక్టోబర్ 9

ఈ నెల 14, 15 తేదీలలో జరిగే తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఐదవ మహాసభలను జయప్రదం చేయాలని సిఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డా. మల్లు గౌతమ్ రెడ్డి, పట్టణ కన్వీనర్ తిరుపతి రామ్మూర్తి కోరారు. గురువారం స్థానిక సి ఐటీయూ కార్యాలయంలో మహాసభల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాసభలు రంగారెడ్డి జిల్లా తుర్కయంజల్లో జరుగుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ వెంకన్న, మోహన్, వీరయ్య, లక్ష్మీనారాయణ, మాజీ కౌన్సిలర్ బావాండ్ల పాండు, రైస్ మిల్ డ్రైవర్ నాయకుడు పాపిరెడ్డి , భాష, శాబునగర్ సిపిఎం పార్టీ కార్యదర్శి బంటు రామారావు తదితరులు పాల్గొన్నారు.




# ఓటు చోర్ పై సంతకాల సేకరణను విజయవంతం చేయాలి

## శాసనమండలి సభ్యులు కేతావత్ శంకర్ నాయక్

నీలగిరి వార్త/ నల్గొండ/ అక్టోబర్ 9

నల్లగొండ బిజెపి చేస్తున్న ఓటు చోర్ సంతకాల సేకరణ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా పాల్గొని విజయవంతం చేయాలని డిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కేతవత్ శంకర్ నాయక్ పిలుపునిచ్చారు. గురువారం నల్గొండ పట్టణంలోని 31వ వార్డులో ఓట్ చోర్ పై పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గురి శ్రీనివాస్ రెడ్డితో కలిసి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ బిజెపి ఓట్ చోర్ తో ఎన్నికలు జరిగే రాష్ట్రాలలో అధికారంలోకి రావాలని చూస్తుందని ధ్వజమెత్తారు. మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రంలో కూడా ఓట్ చోర్ కు పాల్పడిందని విమర్శించారు. రాత్రికి రాత్రి 60 లక్షల ఓట్లు నమోదు చేసిందని ఆరోపించారు. దీనిని నిరసిస్తూ ఏఐసిసి అగ్ర నేత రాహుల్ గాంధీ పాదయాత్ర చేపట్టడం జరిగిందని తెలిపారు. రాహుల్ గాంధీ పిలుపుమేరకు టిపిసిసి రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజ్, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు టిపిసిసిజిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణాలు, గ్రామాలలో ఓట్ చోరిపై సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

ప్రతి గ్రామంలో 100కు పైగా సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించి రాష్ట్రపతికి, ఎన్నికల కమిషన్ కు పంపించడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఈనెల 15 వరకు సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, పార్టీ శ్రేణులంతా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కాగ, ఓట్ చోర్ పై నిర్వహించిన సంతకాల సేకరణ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలంతా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మనిమద్దె సుమన్, పలువురు కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.





# దేవరకొండలో దొంగల హల్చల్

దేవరకొండ నీలగిరి వార్త



దేవరకొండ పట్టణంలో దొంగలు హల్ చల్ చేస్తున్నారు. గురువారం పట్టణంలోని సిల్వర్ జూబ్లీ క్లబ్ ఎదురుగా గల గోల్డెన్ బేకరీలో ఓ మహిళ నుండి దొంగ బ్యాగును దొంగలించాడు. మరో ఘటనలో ఇంటిలోకి దూకి దొంగలించే ప్రయత్నం చేయబోయిన దొంగను చుట్టుపక్కల వారు పట్టుకొని పోలీసులకు అప్పగించారు.

# ప్లాస్టిక్‌తో పర్యావరణానికి ముప్పు

నీలగిరి వార్త, సూర్యాపేట:-

సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌తో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని ప్రముఖ వ్యాపారవేత్త యమ ప్రభాకర్ తెలిపారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని బాలభవన్ లో ప్లాస్టిక్ వాడకంపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ క్లాత్ సంచులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్లాస్టిక్ సముద్రాలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయన్నారు. తద్వారా సముద్ర జీవులకు హాని కల్గిస్తున్నాయన్నారు. తాబేళ్లు, సీల్స్, పక్షులు, జంతువులు ప్లాస్టిక్ వ్యర్థాలలో చిక్కుకుని గాయాలు, మరణానికి గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అనేక దేశాలు ప్లాస్టిక్ సంచులు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌లను నిషేధించాయన్నారు. చాలా వరకు ప్లాస్టిక్‌ను పూడ్చి పెట్టడం, కాల్చి వేయడం చేయాలన్నారు. ప్రతి ఏటా దాదాపు 8 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్రంలోకి చేరుకున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపం చ వ్యాప్తంగా ప్రతి నిమిషానికి 1 మిలియన ప్లాస్టిక్ బాటిళ్లు కొనుగోలవుతున్నాయన్నారు. బాధ్యత గల పౌరులు ఒక సారి ఉపయోగించే ప్లాస్టిక్‌లను తిరస్కరించాలని తెలిపారు. పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాలను ఎంచుకోవడం ద్వారా ప్లాస్టిక్ వినియోగం పూర్తి గా తగ్గిపోతుందన్నారు. ప్రతి ఒక్కరూ పెళ్లిలకు, పుట్టినరోజు వేడుకలకు వచ్చిన వారికి చేతి సంచులను ఇవ్వడం వలన ఈ తరాన్ని, వచ్చే తరాన్ని కాపాడుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి దేవరాజ్, బండి రాధాకృష్ణ రెడ్డి, వీరు నాయుడు, అరుంధతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# బీసీలను మోసం చేసేందుకే 42% రిజర్వేషన్ల డ్రామా ఆడిన రేవంత్ ప్రభుత్వం

## బిఆర్ఎస్ పార్టీ మునగాల టౌన్ అధ్యక్షుడు ఉడుం కృష్ణ

మునగాల ప్రతినిధి నీలగిరి వార్త: అక్టోబర్9



మునగాల:బీసీలను మోసం చేయడానికి 42% రిజర్వేషన్ల కల్పిస్తామని రేవంత్ రెడ్డి ప్రభుత్వం డ్రామా ఆడిందని బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఉడుం కృష్ణ అన్నారు, గురువారం మండల కేంద్రంలోని స్థానిక పార్టీ కార్యాలయం నందు ఆయన మాట్లాడుతూ,22 నెలల రేవంత్ రెడ్డి పాలనలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా 6 గ్యారెంటీలు 420 హామీల అమలులో ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ కాలం వెలదీశాడని, స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా గ్రామీణ ప్రాంతాలలో పాలన పడావు పెట్టి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తానని గొప్పగా మాయమాటలు చెబుతూ కాలం వెళ్ళదీసి, నేడు రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు నందు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆడిన స్థానిక సంస్థల ఎన్నికల డ్రామా రాష్ట్రంలోని బీసీలకు మరియు ప్రజలకు ఓటర్లకు అర్థం అయిపోయింది అని ఆయనఅన్నారు, దేశంలో న్యాయ నిపుణులు సీనియర్ రాజకీయవేత్తలు నెత్తి నోరు కొట్టుకుని రేవంత్ రెడ్డి చెప్పిన 42 శాతం రిజర్వేషన్లు సాధ్యపడదని చట్ట ప్రకారం రాజ్యాంగబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు ఇస్తేనే బీసీలకు న్యాయం జరుగుతుందని మొరపెట్టుకున్న మొండిగా రేవంత్ ప్రభుత్వం మోసం చేసేందుకే హడావుడిగా చట్టసభల్లో 42 శాతం రిజర్వేషన్లకు బిల్లు పెట్టి ఆమోదించి, గవర్నర్ దగ్గర రాష్ట్రపతి దగ్గర ఆమోదం ముద్ర లేకుండానే ఎన్నికలకు వెళ్లిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, నేడు రాష్ట్ర హైకోర్టు విధించిన స్టే నిర్ణయంతో బీసీలను రేవంత్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ నమ్మించి మోసం చేసే ప్రయత్నం చేసిందనే విషయం అర్థమయిపోయిందని మొదటి నుండి బిఆర్ఎస్ పార్టీ చెప్పిందే నేడు నిజమైందని ఆయన తెలిపారు,

# దేవరకొండ ఆర్డిఓ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ సమీక్ష

దేవరకొండ నీలగిరి వార్త

స్థానిక సంస్థ ఎన్నికలలో భాగంగా గురువారం స్థానిక దేవరకొండ ఆర్డీవో కార్యాలయము నందు అడిషనల్ కలెక్టర్ నల్లగొండ స్థానిక ఎన్నికల విషయము గురించి చర్చించి తగు సూచనలు జారీ చేసినారు. ఇట్టి సమావేశములో రాజస్వ మండలాధికారి దేవరకొండ డి ఎల్ పి ఓ ఎంపీడీవో దేవరకొండ ఎంపీడీవో ఎస్ డి డానియల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కట్టకొమ్ముతాండ పంచాయతీ పరిధిలో భారీ వర్షానికి నీట మునిగిన వరి పంట

## తీవ్రంగా నష్టపోయిన రైతులు పంట అంచనా వేసి నష్టపరిహారం చెల్లించాలి 20 ఎకరాలలో వరి చేను మునక

దేవరకొండ నీలగిరి వార్త

కట్టాకొమ్ముతాండ గ్రామ పంచాయతీలో భారీ వర్షానికి నీట మునిగిన వరి చేను సుమారుగా 20 ఎకరాల వరి చేను నీట మునిగింది. కాలువలో నీరు పోవకపోవడం వలన పక్కన ఉన్న వ్యవసాయ భూమిలో పంట పొలాలను నీటితో ముంచెత్తాయి. ఇవే కాకుండా పత్తి చేను కూడా నీట మునిగాయి .ఈ వర్షం వలన భారీ నష్టాలను కట్టకొమ్ము తండా రైతులు విలవిలలాడుతున్నారు. కావున ప్రభుత్వం ఇది గమనించి ఇట్టి కాలువను తొందరగా రిపేరు చేయగలరని రైతులు కోరుతున్నారు.



# దేవరకొండలో భారీ వర్షం

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండలో గురువారం సాయంత్రం ఎడతెరిపి లేకుండా భారీ వర్షం రెండు గంటలసేపు కురిసింది. దేనితో పట్టణంలోని రహదారులు లోతట్టు ప్రాంతాలు మొత్తం జలమయంగా మారాయి. ఎడతెరిపి లేకుండా గత రెండు మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు పట్టణ ప్రజలు తడిచి ముద్ద అవుతున్నారు . పట్టణంలోని మిద్దె కప్పు, పాతఇండ్లు కూలడానికి సిద్ధంగా ఉన్నాయి. ఇండ్లలో నివసించే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని మునిసిపల్ అధికారులను కోరుతున్నారు.



# ప్రతి ఒక్కరు సమతుల్యమైన ఆహారం తీసుకోవాలి

## - దామరచర్ల ప్రాజెక్టు సిడిపిఓ చంద్రకళ

నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ అక్టోబర్ 9

దామరచర్ల ప్రాజెక్టు పరిధిలో మాడుగులపల్లి మండలం కుక్కడం కేజీబీవీ స్కూల్ లో పోషణ మాసం ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో ఐ.సి.డి.యస్ సీడీపీఓ చంద్రకళ మాట్లాడుతూ కిషోర్ బాలికలకు పోషకాహార ప్రాముఖ్యత గురించి అవగాహన కలిగించారు. విటమిన్ .మినరల్స్ .పర్సనల్ హై జీని గురించి మాట్లాడారు ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు ఐసిడిఎస్ సూపర్వైజర్స్ నాగమణి, లక్ష్మి,కేజీబీవీ ప్రిన్సిపల్ వసంత ,కేజీబీవీ టీచర్స్ , ఎం ఎల్ హెచ్ పి జ్యోతి, ఏఎన్ఎం ఝాన్సీ, అంగన్వాడీ టీచర్స్ ఊర్మిళ, జానకి, తిరుపతమ్మ, రజిత, సుశీల, మరియమ్మ ఆశాలు ,కిషోరబలికలు పాల్గొన్నారు




# ఉద్యమకారులకు,విద్యార్థి యువతకు ఆదర్శం చేగువేరా, సిహెచ్ సీతారాం

మునగాల ప్రతినిధి నీలగిరి వార్త:అక్టోబర్ 9

మునగాల:ప్రపంచంలోని ఉద్యమకారులకు విప్లవకారులకు, విద్యార్థి యువతకు చేగువేరా పోరాట స్ఫూర్తి ఆదర్శం అని మునగాల జనవేదిక కన్వీనర్ సిహెచ్ సీతారాం అన్నారు, గురువారం మండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన చేగువేరా వర్ధంతి కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎక్కడో క్యూబా దేశంలో పుట్టి పెరిగి, డాక్టర్ గా రచయితగా పనిచేస్తూ అక్కడి ప్రభుత్వ దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమించి, తనచుట్టూ జరుగుతున్న దాడులు దౌర్జన్యాలపై అణిచివేతకు వ్యతిరేకంగా యువతను కూడగట్టి చేగువేరా నిర్వహించిన పోరాటం చరిత్రలో ఎప్పటికీ చెరగని గుర్తులుగా నిలిస్తూ నేటి తరం విద్యార్థి యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయని ఆయన అన్నారు, చేగువేరా చనిపోయి ఇన్ని సంవత్సరాలు అవుతున్న ఆయన స్ఫూర్తి మాత్రం నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రజాసమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న ఉద్యమకారుల్లో విప్లవకారుల్లో నిక్షిప్తమై ఉందని ఆయన తెలిపారు,ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి జి శివ ,డివైఎఫ్ఐ మండల కార్యదర్శి గడ్డం వినోద్, జన వేదిక సభ్యులు చింతకాయల ఎల్లయ్య, శివ, సాయి, మరియు పలువురు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# బిసి రిజర్వేషన్ల పై మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

## - మాజీ జడ్పీటిసి కర్నాటి వెంకటేశం

**గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, అక్టోబర్ 9:**

స్థానిక సంస్థల ఎన్నికల్లోబీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఆడిన డ్రామాతో బీసీలను మోసం చేసిందని చండూరు మాజీ జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం విమర్శించారు. గురువారం గట్టుపల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జీ.వో. నెం. 9 మీద హైకోర్ట్ స్టే విధించిందంటే జీవో తప్పుల తడకగా ఉందని, కేవలం కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం, రాహుల్ గాంధీ మెప్పు కొరకు మాత్రమే ప్రయత్నమని ఆరోపించారు. ఆరోగ్యారెంటీల తరహాలోనే బీసీ రిజర్వేషన్ల విషయంలో వ్యవహరించి బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారని మండిపడ్డారు.కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలలో బిసి.లకు 42% ఇవ్వాలని ఉంటే కేంద్ర ప్రభుత్వం ద్వారా 9వ షెడ్యూలులో పొందుపరచి, రాష్ట్ర బిసి లకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.చట్ట బద్ధత కల్పించినప్పుడే కాంగ్రెస్ పార్టీకి మనుగడ ఉంటుందని ఇప్పటికైనా కేంద్రంలో ఉన్న ప్రతిపక్ష పార్టీగా పార్లమెంటులో ఆ దిశగా ప్రయత్నం చేసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో చిలుకూరి అంజయ్య, పున్న కిషోర్, కర్నాటి వెంకటేశం, నారని జగన్, నెలంటి వెంకటేశం,చెరుపల్లి నగేష్, దోర్నాల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పకడ్బంది చర్యలు..

# స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకులు క్రిష్ణ ఆదిత్య

## - ఎన్నికల నిర్వహణపై అధికారులతో సమీక్షించిన ఎన్నికల పరిశీలకులు

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 9:**

జిల్లాలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకులు క్రిష్ణ ఆదిత్య అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ఎన్నికల పరిశీలకులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి సంబంధిత నోడల్ అధికారులతో గురువారం ఎన్నికల నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకులు క్రిష్ణ ఆదిత్య మాట్లాడుతూ గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఎక్కడైనా కోర్టు కేసులు నమోదు అయ్యాయా, రీపోల్ జరిగిందా వంటి అంశాలను పరిశీలించి రిపోర్టు అందించాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సిబ్బందికి అవసరమైన శిక్షణ సంపూర్ణంగా అందించాలని అన్నారు. ప్రతి అధికారి ఎన్నికల నిబంధనల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బంది తప్పనిసరిగా శిక్షణ కార్యక్రమాలకు హాజరయ్యేలా చూడాలని అన్నారు. పోలింగ్ ప్రక్రియ పర్యవేక్షణకు కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, పోలింగ్ ప్రక్రియ వెబ్ కాస్టింగ్ లేదా సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షించేలా చూడాలని అన్నారు. స్ట్రాంగ్ రూమ్ , కౌంటింగ్ ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండేలా చూడాలని అన్నారు. బ్యాలెట్ పేపర్ ముద్రణకు చర్యలు తీసుకోవాలని, అవి ఎట్టి పరిస్థితుల్లో బయటకు పోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యం లో ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలన్స్ బృందాలు మరింత విస్తృతంగా విధులు నిర్వహించాలని అన్నారు. సమీక్ష లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో మొదటి విడతలో 149 ఎంపిటిసి, 10 జడ్పిటిసి స్థానాలకు ఎన్నికలు జరగనున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ అధికంగా ఉంటుందని, అధికారులు నిబంధనల పట్ల అవగాహన లేని పక్షంలో విధుల నిర్వహణ కఠినతరం అవుతుందని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది తమ హక్కులు, బాధ్యతలు సంపూర్ణంగా తెలిసి ఉండాలని, ప్రతి రూల్ పొజిషన్ పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అవసరమైన రిటర్నింగ్ అధికారులు, పోలింగ్ అధికారులు, ఇతర సిబ్బందికి రెండు దఫాలుగా శిక్షణ కార్యక్రమాలు విజయవంతంగా అందించామని కలెక్టర్ తెలిపారు. ట్రైనింగ్ కు హాజరు కాని సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేశామని అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రతి మండలానికి ఒకటి చొప్పున మొత్తం 20 ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, 15 స్టాటిక్ సర్వీసెస్ బృందాలను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం



జిల్లాలో ఉన్న 713 పోలింగ్ లొకేషన్స్ లలో సీసీ కెమెరాలు, వెబ్ కాస్టింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. జిల్లా కలెక్టరేట్ లో కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేసి పోలింగ్ ప్రక్రియ ను పూర్తి స్థాయిలో మానిటరింగ్ చేసేందుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రం, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటుకు అవకాశం ఉన్న భవనాలను పరిశీలించడం జరిగిందని, బ్యాలెట్ పేపర్ ను పకడ్బందీగా ముద్రణ చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశామని అన్నారు. మీడియా సెంటర్ ఏర్పాటు చేసి ఎప్పటి కప్పుడు ఎన్నికలకు సంబంధించిన విషయాలు మీడియాకు తెలిసేలా చర్యలు చేపట్టామని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి రిపోర్టింగ్ పక్కాగా జరిగేలా వ్యవస్థ ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల ప్రచార ఖర్చుల మానిటరింగ్ ప్రక్రియ నిబంధనల ప్రకారం జరగాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ సందర్భంగా ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై తదుపరి చర్యలు తీసుకునేందుకు వీలుగా కంట్రోల్ రూమ్, అవసరమైన అకౌంటింగ్ బృందాలు, స్టాటిక్ సర్వేలెన్సు, వీడియో సర్వేలెన్సు, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేశామని అన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య , డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, ఆర్టిఓ వెంకట రమణ, సిపిఓ ఏ. శ్రీనివాస్, జిల్లా ఉపాధి కల్పన అధికారి శ్రీరామ్, డి.వై.ఎస్.ఓ. సునీల్ రెడ్డి, డిసిఓ గంగాధర్, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, జిల్లా వ్యవసాయ అధికారి జి. పుల్లయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మునగాల తహసిల్దార్ కార్యాలయానికి ప్రింటర్ బహుకరణ దేవినేని సీతారామయ్య కుటుంబ సభ్యులు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్9**

మునగాల: గ్రామానికి చెందిన దేవినేని సీతారామయ్య పెద్ద కుమారుడు దేవినేని నలంద శ్రీనివాస్ రిటైర్డ్ ఆర్మీ ఎయిర్ఫోర్స్ అధికారి 22 వేల రూపాయల విలువ చేసే కంప్యూటర్ ప్రింటర్ను స్థానిక ఎమ్మార్వో కార్యాలయానికి బహుకరించారు, ఇట్టి ప్రింటర్ను జాతీయ ఎయిర్ఫోర్స్ డే సందర్భంగా గురువారం దేవినేని సీతారామయ్య చిన్న కుమారుడు కోడలు దేవినేని తరుణ్ నళిని దంపతులు తహసిల్దార్ సరితకు అందజేశారు, కార్యాలయ అవసరాల నిమిత్తం ప్రింటర్ను అందజేసిన దేవినేని సీతారామయ్య కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా తహసిల్దార్ అభినందించారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ, ఆర్ఐ రామారావు, మరియు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పిడుగు పడి వ్యక్తికి గాయాలు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ మండలంలోని వడ్తే తండ గ్రామానికి చెందిన వ్యక్తిపై పిడుగు పడి గాయపడిన గాయపడిన సంఘటన గురువారం జరిగింది. వడ్త్య తండా గ్రామమునకు చెందిన వ్యక్తిని విషయం తెలుసుకున్న దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి దేవరకొండ ఎంపీడీవో ఎస్ డి డానియల్ ,స్థానిక ఏరియా హాస్పిటల్ నందు పరామర్శించి మెరుగైన చికిత్సను అందించాలని డ్యూటీ డాక్టర్లను సూచించినారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్నందున రైతులు కూలీలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అధికారులు అందుబాటులో ఉండి సహాయక చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.



# 42 వ డివిజన్ లో ఓటు చోరీ పై సంతకాల సేకరణ

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

గురువారం 42వ డివిజన్లో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ కాంగ్రెస్ పార్టీ అధినాయకులు రాహుల్ గాంధీ ఓటు చోరీ పై దేశవ్యాప్తంగా ఉద్యమిస్తున్నారని దీనిని ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఇందులో ప్రజలందరినీ భాగస్వాములను చేస్తున్నారని 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ అన్నారు.గురువారం రోజున 42 వడివిజన్ రంగసాయిపేటలోని బొడ్రాయి సెంటర్ వద్ద ఓటు చోరీ పై సంతకాల సేకరణ కార్యక్రమాన్ని కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ ప్రారంభించినారు. ఈ సందర్భంగా గుండు చందన పూర్ణచందర్ మాట్లాడుతూ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ మురళీధర్ రావు ఆదేశం మేరకు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్ సూచన మేరకు ఈరోజు 42వ డివిజన్లో ఓటు చోరీపై సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఓటు చోరీపై ప్రజల నుండి మంచి స్పందన లభిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కేడల పద్మ జనార్ధన్, డివిజన్ అధ్యక్షులు ఏలుగు సాంబేశం, డివిజన్ నాయకులు బొలుగొడ్డు అనిల్, జింక రమేష్, కర్ర కుమార్, మజ్జిగ తిరుమల్, వనం వేణు, శంకేసి అనిల్, ఆవునూరి కుమార్, విలాసాగరం శ్రీనివాస్, పాలకుర్తి సుమన్, బండ్ల ప్రవీణ్, మునుకుంట్ల చంద్రమౌళి, సయ్యద్ బషీర్, విలాసాగరం సంధ్య, కందగట్ల మమత, చిట్ల హేమలత, కానుకంటి పద్మ, బక్కీ కల్పన, బజ్జూరి నిర్మల, వనం లావణ్య, దామెరుపుల రజిత, చిట్ల సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.




# నిర్దిష్ట గడువు లోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## చేపట్టిన అభివృద్ధి పనుల పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్-9:**



ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు నిర్దిష్ట గడువు లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిర్మాణ అభివృద్ధి పనులపై మునిసిపల్ ఇంజనీరింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నగరంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు సకాలంలో పూర్తికి చర్యలు చేపట్టాలన్నారు. ఇటీవల వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారులకు మరమ్మతులు చేస్తున్న పనులను ఇంజనీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో నాణ్యత ను పర్యవేక్షించాలని, పనులలో లోపం కనిపిస్తే ఉపేక్షించబోమని తెలిపారు. ప్రకాశ్ నగర్, గాంధీనగర్, ద్వారకనగర్, చర్చి కాంపౌండ్ రోడ్, శ్రీనివాసనగర్ ప్రాంతాల్లో పూర్తికాగా, ఎన్ఎస్పీ క్యాంపు, కొత్త బస్టాండ్, తెలంగాణ తల్లికూడలి ప్రాంతాల్లో కొనసాగుతున్న పనుల ఫోటోలను కలెక్టర్ పరిశీలించారు. ఖమ్మం నగరం అందంగా ఉంటేనే జిల్లా అభివృద్ధి కనబడుతుందని అన్నారు. సెంటర్ డివైడర్లు, సర్కిల్ లకు రంగులు వేయాలని, ప్రమాదాల సూచికలు పెట్టాలని అన్నారు. నూతన టెక్నాలజీ తో నగరంలో గుంతలు పూడిచివేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్ష లో మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు రంజిత్, కృష్ణలాల్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థ ఎన్నికల్లో ముగ్గురు పిల్లల నిబంధన ఎత్తివేయాలి

## బహుజన రాజ్యం పార్టీ పులే అంబేద్కర్

## జాతీయ అధ్యక్షుడు లాలు నాయక్ రమావత్

**దేవరకొండ నీలగిరి వార్త**



తెలంగాణ వ్యాప్తంగా స్థానిక సంస్థ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో మునిసిపల్ లాగానే స్థానిక సంస్థ ఎన్నికల్లో ముగ్గురు పిల్లల నిబంధనను ఎత్తివేయాలని ఎత్తివేసి జీవో విడుదల చేయాలని బహుజన రాజ్యం పార్టీ పులే అంబేద్కర్ జాతీయ అధ్యక్షుడు లాలూ నాయక్ రమావత్ తెలిపారు. తమ పార్టీ ద్వారా 2014లో రిజర్వేషన్లపై ఇందిరాపార్క్ వద్ద నిరాహార దీక్షలు చేపట్టినట్టు తెలిపారు. బీసీ రిజర్వేషన్స్ కోసం తమ పార్టీ పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు పేర్కొన్నారు. చట్టసభలలో ఎస్సీ ఎస్టీలకు సామాజిక న్యాయం ఏ విధంగా అయితే అమలు చేస్తున్నారో అలాగే చట్టసభలలో బీసీ సామాజిక వర్గాలకు రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ తదితర స్థానిక సంస్థల్లో పోటీ చేసే వారికి పిల్లల నిబంధన ఎత్తి వేసి నోటిఫికేషన్ జారీ చేయాలి బహుజన రాజ్యం పార్టీ పూలే అంబేద్కర్ లాలూ నాయక్ రమావత్ జాతీయ అధ్యక్షుడు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

# 46 వ డివిజన్లో విజయవంతంగా సంతకాల సేకరణ

## ముఖ్య అతిథులుగా నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహ్మద్ జావేద్

## సంతకాల సేకరణలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 9:**

ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆదేశానుసారం, టిపిసిసి సూచన మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు గురువారం పట్టణంలో 46 వ డివిజన్ లో ఆ డివిజన్ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహ్మద్ జావేద్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాజ్యాంగ పరిరక్షనే ధ్యేయంగా రాహుల్ గాంధీ అహర్నిశలు శ్రమిస్తున్నారని అందులో భాగంగా ఓట్ చోర్ గద్దె చోడ్ ఉద్యమానికి పిలుపు ఇవ్వడం జరిగింది అని అన్నారు. బీహార్ ఎన్నికల జాబితాలో జరిగిన అవకతవకలను ప్రజలకు వివరిస్తూ డివిజన్ నుండి 100 సంతకాల కు తగ్గకుండా సేకరించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే మిగిలి ఉన్న అన్ని డివిజన్ లలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



# పేదల కట్టడాలపైనే హైడ్రా దృష్టి పెద్దల కట్టడాల జోలికి వెళ్లదా

**హైదరాబాద్,అక్టోబర్9నీలగిరి వార్త ప్రతినిది**

హైడ్రా ధనవంతుల కట్టడాలను కూల్చడం లేదని.. కేవలం సామాన్యుల ఇళ్లను కూలుస్తోందని కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే వెంకటరమణరెడ్డి అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. హైడ్రా కూల్చడం తప్ప ఇప్పటివరకు చేయగలిగింది ఏం లేదన్నారు? అన్ని అనుమతులు తీసుకుని కట్టుకున్న ఇళ్లను కూడా కూలుస్తున్నారని గుర్తు చేశారు. చెరువులు, కుంటలను మొత్తం కబ్జాలు చేస్తున్నారన్నారు.. ప్రభుత్వానికి వత్తాసు పలుకుతున్న వారికి కజ్జా భూములకు సైతం అనుమతిలిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూములు కబ్జా ఆక్రమణలు, నిర్మాణాలపై హెచ్ఎండీఏ, రేరాకు సాక్ష్యాలతో సహా ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఇదే అంశంపై అసెంబ్లీలో కూడా పలుమార్లు ప్రస్తావించానన్నారు. హైడ్రా కూల్చివేతల పాపం అధికారులదే.. ప్రభుత్వం మమ్మల్ని ఏమీ చేయలేదని ప్రభుత్వ అధికారులు విర్రవీగుతున్నారని మండిపడ్డారు. హైడ్రా తీరు, కబ్జాలతో తాను వేసిన రిట్ పిటిషన్‌పై కోర్టులో విచారణ జరిగింది.

# భారత్ వికాస్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ బృందగీతల పోటీలు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

విద్యార్థులలో దేశభక్తిని పెంపొందిస్తూ వారిని సంస్కారవంతులుగా తీర్చిదిద్దేందుకు భారత్ వికాస్ పనిచేస్తున్న కృషి అభినందనీయమని, వరంగల్ జిల్లా విద్యాశాఖది కారి బి రంగయ్య నాయుడు అన్నారు. భారత్ వికాస్ పరిషత్ ఓరుగల్లు శాఖ ఆధ్వర్యంలో గురువారం జాతీయ బృందగానాల పోటీలు వరంగల్ దేశాయిపేట రోడ్ లోని నాగార్జున ప్రైమ్ స్కూల్ లో జరిగినవి. ఈ సందర్భంగా జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా హాజరైన అయన మాట్లాడుతూ, నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు విద్యతోపాటు, వివిధ రంగాలలో పరిణితి సాధించాలని అన్నారు. బి వి పి వరంగల్ శాఖ అధ్యక్షుడు డా. సుధీర్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం ప్రారంభంలో ముఖ్యఅతిథిగా హాజరైన బివిపి రాష్ట్ర కార్యదర్శి శివరామకృష్ణ మాట్లాడుతూ, భారత్ వికాస్ పరిషత్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 23 బ్రాంచీలు వెయ్యి మంది సభ్యత్వం కలిగి ఉందన్నారు. పేద విద్యార్థులకు స్కాలర్షిప్ లు, రక్తహీనత గల విద్యార్థులకు అనిమియా పరీక్షలు, అంగవైకల్యం గ లవారికి కృత్రిమ ఆయావయవాల పంపిణి, విద్యార్థులకు క్విజ్ పోటీలు, దేశభక్తి పోటీలు లాంటి సేవ కార్యక్రమాల ను తమ్ము నిర్వహిస్తున్నట్లు శివరామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిధులుగా హాజరైన బివి పి బృందగీతాల కన్వీనర్ యన్ సదశివ రెడ్డి, బివిపి జిల్లా కోఆర్డినేటర్ ప్రో. గుర్రపు దామోదర్, వరంగల్ జిల్లా వడప్స అధ్యక్షులు ఆడెపు శ్యామ్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ పోటీలలో 4 ప్రభుత్వ పాఠశాలలు 10 ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 160 విద్యార్థులు పాల్గొన్నారు. న్యాయ నిర్నేతలుగా నితీష్ చంద్ర,



డాక్టర్ కీర్తి సతీష్ కుమార్, ఏ మోహన్ రావు లు వ్యవహరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో బి వి పి భాద్యులు కే సత్యనారాయణ, వెంకట్ రెడ్డి, వి సి రామారావు, చంచల్ అగర్వాల్, కమలా మనోహర్, నాగార్జున కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. విజేతల వివరాలు :- హిందీ సంస్కృతి విభాగంలో ప్రధమ నాగార్జున ప్రైమ్ స్కూల్, ద్వితీయ ఆక్స్ఫర్డ్ హై స్కూల్, తృతీయ సెంట్ పీటర్ పబ్లిక్ స్కూల్, కన్సోలేషన్ మర్కాజి స్కూల్ గెలుచుకున్నారు. ప్రాంతీయ భాష జానపద విభాగంలో ప్రధమ నాగార్జున నాగార్జున ప్రైమ్ స్కూల్, ద్వితీయ ఆక్స్ఫర్డ్ హైస్కూల్, తృతీయ శారద హై స్కూల్, కన్సోలేషన్ సరస్వతీ విద్యాలయం గెలుచుకున్నారు.

# బస్ భవన్ ముట్టడికి యత్నం

## - బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

**ముదిగొండ, సెప్టెంబర్ 9, నీలగిరి వార్త.**

ఆర్టీసీ బస్సు ఛార్జీల పెంపునకు నిరసనగా గురువారం ఉదయం హైదరాబాద్‌లోని బస్ భవన్ ముందు బీఆర్ఎస్ పార్టీ తలపెట్టిన ఆందోళన కార్యక్రమంలో పాల్గొనకుండా పోలీసులు ముదిగొండ మండల ముఖ్య నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారు. గురువారం తెల్లవారుజామునే పోలీసులు ముదిగొండ మండలంలోని బీఆర్ఎస్ కీలక నాయకుల ఇళ్లకు వెళ్లి వారిని అదుపులోకి తీసుకున్నారు. అరెస్టైన వారిలో పార్టీ మండల కార్యదర్శి గడ్డం వెంకట్, సీనియర్ నాయకులు బంకా మల్లయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షులు తోట ధర్మారావు, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్.కె. ఖాజా, ఎస్సీ సెల్ మండల నాయకులు తోటమల్ల గురుమూర్తి, వెంకటాపురం బీఆర్ఎస్ గ్రామ కార్యదర్శి షేక్ లాల్ సాబ్, మరియు ముదిగొండ మైనార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్.కె. నాగుల మీరా తదితరులు ఉన్నారు.

**పోలీస్ స్టేషన్ వద్ద నిరసన.**

పోలీసులు తమను అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ, అదుపులో ఉన్న నాయకులు పోలీస్ స్టేషన్ ముందు నినాదాలు చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా, మరియు పోలీసులు చేసిన ఈ చర్యను ఖండిస్తూ నిరసన తెలిపారు. ఆర్టీసీ చార్జీల పెంపును వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న తమను అడ్డుకోవడానికి ప్రభుత్వం పోలీసులను ఉపయోగించుకుందని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు.




# రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్‌కు ఎడవల్లి విద్యార్థిని కావ్య ఎంపిక

**ముదిగొండ,అక్టోబర్ 9, నీలగిరి వార్త.**

సంగారెడ్డి జిల్లా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో అక్టోబర్ 10, 11, 12 తేదీల్లో జరగనున్న అండర్-19 రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ ఛాంపియన్షిప్‌కు ఎడవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థిని బెల్లంకొండ కావ్య ఎంపికైంది. పాఠశాల ప్రధానోపాధ్యాయిని నాగమణి తెలిపారు కావ్య ఉమ్మడి ఖమ్మం జిల్లా టీం తరపున ఎంపికైందని. కావ్య గత మూడు సంవత్సరాలలో రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో 200 మీటర్ల పరుగు పందెంలో పాల్గొని ప్రతిభ చూపిందని, అలాగే జూనియర్ ఫుట్‌బాల్ రాష్ట్రస్థాయి ఛాంపియన్షిప్‌లో కాంస్య పతకం సాధించిన ప్రతిభావంతురాలని ఆమె పేర్కొన్నారు. కావ్య రాష్ట్రస్థాయిలో ఎంపిక కావడం పట్ల మండల విద్యాధికారి రమణయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయిని నాగమణి, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు నరసింహారావు మరియు ఇతర ఉపాధ్యాయులు కావ్యను అభినందించారు. కావ్య తల్లిదండ్రులు తమ కుమార్తె రాష్ట్రస్థాయిలో ఎంపిక కావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో జాతీయ స్థాయికి చేరాలని ఆకాంక్షించారు.



# 42 డివిజన్ స్వశక్తి భవనంలో దోమల బెడద

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

రంగసాయిపేటలోని మహిళా స్వశక్తి భవన్ ప్రాంగణము లో విపరీతమైన కొండ దోమలు ఉండడం వలన శానిటేషన్ వర్కర్స్ చుట్టుపక్కల నివాస గృహాల.వారిని కొండ దోమల విపరీతంగా కొట్టుతున్నాయని మున్సిపల్ సిబ్బంది వారిని అప్రమత్తం చేసి స్థానిక 42వ డివిజన్ గుండు చందనా పూర్ణచందర్ దృష్టికి తీసుకువెళ్లగా.పొగతో పూర్తి పరిసరాలను దోమల పొగ కొట్టివ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు దామర కొండ కరుణాకర్ మునుకుంట్ల యాదగిరి బక్కిరంజిత్ ఆరేకార్తీక్ మాడిశెట్టి కవిత శానిటేషన్ సిబ్బంది హెల్త్ ఇన్స్పెక్టర్. మధుకర్.హెల్త్ అసిస్టెంట్ పెండ్యాల బాబు.కొమ్ముల చందు మెడకట్ల శివకుమార్ ఫాగింగ్ చేయడం జరిగినది మరుసటి రోజు దోమలకు సంబంధించిన పిచికారి చేయించడం జరుగుతుందని కార్పొరేటర్ తెలియజేశారు.



# ముదిగొండలో నామినేషన్ల ప్రక్రియ పరిశీలన

**ముదిగొండ అక్టోబర్ 9 నీలగిరి వార్త.**

ముదిగొండ మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న జెడ్పీటీసీ, ఎంపీటీసీ నామినేషన్ల ప్రక్రియను జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి దీక్ష రైనా పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ తీరును, ఏర్పాట్లను ఆమె క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా, నిబంధనల ప్రకారం నామినేషన్ల ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని అధికారులకు ఆమె సూచించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి మహేష్ బాబు, తాసిల్దార్ సునీత ఎలిజిబెత్, ఎంపీడీవో శ్రీధర్ స్వామి, ఎంపీఓ కిషోర్, సూపర్డెంట్ భాస్కరరావు తో పాటు ఎలక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.



# అక్టోబర్ 12 ఆదివారం రోజు 5 సం లోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలి

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి. డాక్టర్ ఏ. అప్పయ్య

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



కేంద్ర, రాష్ట్ర ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు , జిల్లా కలెక్టర్ సూచనలకు అనుగుణంగా ఈ నెల 12 ఆదివారం రోజు అప్పుడే పుట్టిన పాప నుంచి 5 ఏళ్లలోపు చిన్నారులకు తల్లిదండ్రుల బాధ్యత తీసుకొని పల్స్ పోలియో చుక్కలను తప్పనిసరిగా వేయించి.. పోలియో నిర్మూలనకు సహకరించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య గారు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బారతదేశం లో గత 14 సంవత్సరంల నుండి పోలియో కేసు నమోదు కానప్పటికీ రాష్ట్రంలోని పట్టణ జనాభా అధికంగా ఉన్న హనుమకొండ జిల్లాతో పాటు మొత్తం ఐదు జిల్లాలలో ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ,12న జిల్లాలో 0 నుండి 5 సంవత్సరాల వయసు గల 84301 పిల్లలకు పోలియో చుక్కలు వేసేందుకు 472 బూతులు 17 బస్టాండ్లు, రైల్వే స్టేషన్ లాంటిట్రాన్సిట్ పాయింట్లు మొబైల్ బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా ఇమునైజేషన్ అధికారి డాక్టర్ ఏ మహేందర్ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నారని , జిల్లాకు సంబంధించిన యాక్షన్ ప్లాన్ తయారు చేశారని ఆయన అన్నారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ఈ రోజు జూమ్ ద్వారా వైద్యాధికారులు సూపర్వైజర్స్ తో డీఎంహెచో డీఐఓ సమావేశం నిర్వహించారు.

# పెద్దేరు జలాశయం ద్వారా 662 క్యూసెక్కుల నీటి విడుదల

**మాడుగుల/ చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**



కురుస్తున్న వర్షాలకు గాని మాడుగుల మండలం పెద్దేరు జలాశయం ద్వారా గురువారం తెల్లవారుజామున 662 క్యూసెక్కుల వరద నీటిని విడుదల చేసినట్టు పెద్తేరు జలాశయ ఏఈ సుధాకర్ రెడ్డి తెలిపారు. జలశయం నీటిమట్టం 137 మీటర్ల కాగా గురువారం తెల్లవారుజామునకు 136.60కి చేరుకోవడంతో పాటు జలాశయంలోకి 370 క్యూసెక్కుల వరద నీరు చేరుకుంది. దీంతో స్పిల్ వే ద్వారా 542 క్యూసెక్కులు రాచకట్టు ద్వారా 60 ఆర్ ఎం సి ద్వారా 60 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు

# నగర సమగ్ర అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్న ముఖ్యమంత్రి నగర మేయర్ గుండు సుధారాణి.

## న్యూ డిల్లీ లో ఇక్లి సౌత్ ఏసియా, ఎన్ ఐ యు ఏ సంయుక్త ఆధ్వర్యం లో ఆరైస్ సిటీస్ కార్యక్రమం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ నగర సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంపూర్ణ సహకారం అందిస్తున్నారని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. దేశ రాజధాని న్యూ డిల్లీ లో ఇక్లి సౌత్ ఏసియా, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ ఎఫైర్స్ ఎన్ ఐ యు ఏ సంయుక్త ఆధ్వర్యం లో రెండు రోజుల పాటు అక్టోబర్ 8,9 ఏర్పాటు చేసిన ఆరైస్ సిటీస్ కార్యక్రమం లో మేయర్ నగరం నుండి ప్రాతినిధ్యం వహిస్తూ పాల్గొన్నారు. ఇక్లీ సౌత్ ఏసియా సంస్థ 20 వసంతాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంలో శుభాకాంక్షలు తెలుపుతూ వివిధ ప్రాంతాల నుండి సుమారు 200 మంది డెలిగేట్స్ (ప్రతినిధులను) ఒక ప్లాట్ ఫాం మీదకు తీసుకు వచ్చి ఒకరి విధానాలను (వ్యూస్) మరొకరు పంచుకునేలా ఏర్పాటు చేసినందుకు ఆ సంస్థ కు అభినందించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వరంగల్ మహా నగర సమగ్రాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపి, నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ యు జి డి ఏర్పాటుకు ఇప్పటికే రూ 4170 కోట్ల నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. వరంగల్ లో విమానాశ్రయం ఏర్పాటుకు వేగవంతంగా చర్యలు తీసుకొంటున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, హుజురాబాద్ వద్ద రూ. 150 కోట్ల వ్యయంతో 25 ఎకరాల స్థలంలో 6 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కలిగినప్లాంట్ను నెలకొల్పుటకు చర్యలు వేగవంతంగా కోనసాగుతున్నయని అన్నారు. అనేక రకాల క్లైమేట్ చేంజ్ కారకాలను ఛాలెంజ్ గా స్వీకరించి బల్దియా అర్బన్ ఫ్లడింగ్ పైన దృష్టి సారించడం జరిగిందని, వరంగల్ నగరాన్ని విశ్లేషణ చేసి అందుకు తగినట్లుగా అడాప్టివ్ మెజర్స్ ను స్ట్రక్చరల్ మెజర్స్, నాన్ స్ట్రక్చరల్ మెజర్స్ గా విభజించడం జరిగిందని, స్ట్రక్చరల్ మెజర్స్ లో ఇది వరకు డ్రైనేజీ డిజైన్ లు పాత పద్ధతి కోర్ బుక్ ప్రకారం చేసేవారమని కానీ వర్షపాతం పెరగడం వల్ల అందుకు అనుగుణంగా డిజైన్లను మార్చడం జరుగుతుందని, నాన్ స్ట్రక్చరల్ మెజర్స్ లో భాగం గా మెట్రోలాజికల్ డిపార్ట్మెంట్ వారు అందించే డాటాను ఐసిసిసి కు అనుసంధానం చేసి దీని ద్వారా నగర ప్రజలకు ఎప్పటికపుడు అప్రమత్తత అలెర్ట్స్ ను ప్రకటిస్తున్నామని, స్ట్రాం వాటర్ మేనేజ్మెంట్ కోసం నగరంలోని కొన్ని ప్రాంతాలలో ఇంకుడు గుంతలు (హార్వెస్టింగ్ పిట్స్)ఏర్పాటు చేశామని, ప్రకృతి సిద్ధమైన పరిష్కారాలను కూడా అవలంబిస్తున్నామని, ఇందు కోసం వెట్ ల్యాండ్స్ స్పాంజ్ పార్కులు ఎఫారేస్ట్రేషన్



అర్బన్ గ్రీన్ స్పేస్ లేక్ రీస్టోరేషన్ అన్ని నాన్ స్ట్రక్చరల్ మెజర్స్ లో చేర్చడం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విధిగా మున్సిపల్ బడ్జెట్ నుండి 10% గ్రీన్ బడ్జెట్ కు కేటాయించాలని ఆదేశించడం మేరకు, దీని పాలసీ తయారుచేసి దానికి ఆనుగుణంగా బల్దియాలో మొక్కలు నాటి పచ్చదనం పెంచుతున్నాం. జిడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో రినేబుల్ ఎనర్జీ కింద బయోగ్రఫీ ఏర్పాటు చేశామని, నాలుగు లక్షల టన్నుల బయో మైనింగ్ చేయడం జరుగుతుందని, ఎఫ్ ఎస్ టి పి పాలసీ మన రాష్ట్రంలోల్ నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా పీకల్ ఫ్లడ్ ట్రీట్మెంట్ ప్లాంట్లు నిర్వహించడం జరుగుతుందని దీని ద్వారా రెవెన్యూ కూడా సేకరిస్తున్నాం. రెన్యువల్ ఎనర్జీ కింద సోలార్ రూఫ్ టాప్స్ ఏర్పాటు చేస్తున్నాము. ఇక్లి సౌత్ ఏషియా వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ తో ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ వంటి అంశాల్లో పూర్తిగా సహకారం అందిస్తున్నారని ఇక్లి వారి సేవలు అనేక ప్రాంతాలకు విస్తరించాయని ఇక్లి వారి సహకారంతో వారిని సంప్రదిస్తూ క్లైమేట్ యాక్షన్ ప్లాన్, బయోడైవర్సిటీ జీరో వేస్ట్ పై ఫ్రేమ్ వర్క్ వంటి అంశాల్లో వారి సహకారాన్ని కోరుతామని తెలిపారు. ఇక్లి, ఎన్ ఐ యు ఏ కలిసి ఆరైస్ కార్యక్రమాన్ని చేపట్టడం అనేది చాలా గొప్ప విషయమని, ఈ కాన్ఫరెన్స్ యొక్క ప్రధాన మైన అవుట్ ఫుట్ ఢిల్లీ డిక్లరేషన్ అని త్వరలో బ్రెజిల్ దేశం లో జరిగే కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్ సి ఓ పి-30 లో ఈ అంశాలను ప్రవేశపెట్టి జిడబ్ల్యూ ఎంసీ తరపున నగరంలో అమలు జరుగుతున్న అంశాలను అభిప్రాయాలను అందజేయడం గర్వంగా ఉందని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐయూఏ డైరెక్టర్ కుండు గిజ్, ఇక్లి డైరెక్టర్ ఏమన్ కుమార్, ఇక్లి సౌత్ ఏషియా హెడ్ , బెంగాల్ స్పెషల్ సెక్రటరీ రాజీవ్ సింగ్, వివిద దేశాల, నగరాల నుండి సుమారు 200 మంది మేయర్లు, అధికారులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# ఫార్మసీ ఆఫీసర్స్ సమస్యలు పరిష్కారం చేస్తా మని హెల్త్ సెక్రటరీ హామీ

### హెల్త్ సెక్రటరీ కి కృతజ్ఞతలు తెలిపిన స్టేట్ ప్రెసిడెంట్ బత్తిని సుదర్శన్ గౌడ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

గురువారం %u+ూూ% సెంట్రల్ కమిటీ అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో డా. క్రిస్టినా జడ్ చోంగ్తు, ఐఏఎస్, ప్రిన్సిపల్ సెక్రటరీ, హెల్త్, మెడికల్ ఫ్యామిలీ వెల్ ఫే( ని సెక్రటేరియేట్ లో కలిసి ప్రపంచ ఫార్మసిస్ట్స్ దినోత్సవ వేడుకలు సందర్భంగా మెమెంటో ఇచ్చి, పూల భోకే, శాలువా తో ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఫార్మసీ ఆఫీసర్స్ అన్ని సమస్యలు మీద రీప్రజెంటేషన్ ఇచ్చి చర్చించడం జరిగింది.

ప్రధాన సమస్యలు1.104 సర్వీస్ లో పనిచేస్తున్న అన్ని క్యాడర్స్ ఉద్యోగుల కు పెండింగ్ వేతనాలు ఇవ్వడానికి ఫైనాన్స్ డిపార్ట్మెంట్ నుండి కాంక రెన్స్ ఆర్థిక శాఖ నుండి అనుమతి వచ్చిందని త్వరలో నే అందరికీ పెండింగ్ వేతనాలు చెల్లించడం జరుగుతుందని హెల్త్ సెక్రటరీ శుభ వార్త చెప్పినారు. 2.మెడికల్, హెల్త్ సర్వీసెస్ రీక్రూట్ మెంట్ బోర్డు లో పెండింగ్ లో ఉన్న ఫార్మసీ ఆఫీసర్స్ 732 పోస్టు కోర్ట్ నుండి ఎటువంటి స్టే ఇవ్వనందున వెంటనే ప్రొవిజనల్ మెరిట్ లీస్ట్ రిలీజ్ చేసి అర్హులైన అందరికి నియామక ఉత్తర్వులు ఇవ్వాలని రీప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది.తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.ఫార్మసీ ఆఫీసర్స్ కు జీ వో ప్రకారం 13సం. లు నిండిన వారికీ వేకెన్సీలు ఉన్న చోట్ల జిల్లా ఫార్మసీ ఆఫీసర్స్ / చీఫ్ ఫార్మసీ ఆఫీసర్స్ గా ప్రమోషన్ లు ఇవ్వడానికి ఆమోదం తెలిపింది. 4.అన్ని %ూఎజ% లలో ముగ్గురు ఫార్మసిస్ట్స్ పోస్ట్స్ శాంక్షన్ చేయడానికి నూతముగా ఏర్పాటు ఏర్పాటు చేసిన 23 జిల్లాల్లో జిల్లా ఫార్మసీ ఆఫీసర్స్ పోస్ట్స్ శాంక్షన్ చేయుట పల్లె, భస్తీ ధవా ఖాన లలో ఫార్మసీ ఆఫీసర్స్ పోస్ట్స్ శాంక్షన్ చేయుట కు , ఫార్మసీ ఆఫీసర్స్ 300 ఓ సి ఎస్ 27,599 /- ఇవ్వాలని రీప్ర జెంటేషన్ ఇవ్వడం జరిగింది.అన్ని సమస్య లు కూడా త్రి సభ్య కమిటీ పరిధిలో ఉంటుంది. శాంతి కుమారి,



ఐఏఎస్, మాజీ చీఫ్ సెక్రటరీ, శ్రీ. యన్. శివ శంకర్, ఐఏఎస్, రిటైర్డ్ ల కమిటీ ద్వారా నిర్ణయం తీసుకుంటుందని చెప్పినారు.బి. ఫార్మసీ అర్హత తో పాటు న్యూట్రిషన్ డైటిషియన్ డిప్లొమా అర్హతలు ఉన్న వారికి డైటిషియన్ పోస్ట్స్ ఇవ్వడానికి రీప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇస్తూ ఫైల్ ను సంబందిత అధికారులకు పంపించినారు పైన పేర్కొన్న అన్ని సమస్యలు మీద హెల్త్ సెక్రటరీ సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా అన్నీ సమస్యలు పరిస్కారం చేస్తామని హామీ ఇచ్చినారు.ఈ కార్యక్రమం లో స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కందకట్ల శరత్ బాబు స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్లి జాలిగామ అశోక్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఏ. వి. శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే - కొవ్వొత్తుల ర్యాలీతో నిరసన

### హైకోర్టు స్టేతో బీసీలకు అన్యాయం! ఎలగొండ స్వామి

**ముదిగొండ,అక్టోబర్ 9, నీలగిరి వార్త.**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం తెచ్చిన జీవో 9 పై హైకోర్టు స్టే విధించడంతో, వెనుకబడిన తరగతులకు (బీసీలకు) తీవ్ర అన్యాయం జరుగుతుందని నిరసనలు వెల్లువెత్తుతున్నాయి.ఈ అన్యాయానికి వ్యతిరేకంగా, ముదిగొండ మండలం వనంవారి కిష్టాపురం గ్రామంలో బీసీ నాయకులు, ప్రజలు తమ నిరసనను వ్యక్తం చేశారు. సొసైటీ చైర్మన్, బీసీ రాష్ట్ర నాయకులు తుపాకుల యలగొండ స్వామి ఆధ్వర్యంలో ఈ నిరసన జరిగింది.

కొవ్వొత్తుల ర్యాలీతో నిరసన బీసీలకు న్యాయం జరగాలని కోరుతూ, నాయకులు మరియు ప్రజలు గ్రామంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. జీవో 9పై హైకోర్టు స్టే కారణంగా రిజర్వేషన్లు దక్కకుండా పోతున్నాయని, ఇది బీసీల రాజకీయ హక్కులను కాలరాయడమేనని నిరసనకారులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఈ సమస్య పరిష్కరించి, బీసీలకు న్యాయం జరిగేలా చూడాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# ఏటీసీ కేంద్రాలలో అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### ములుగు రోడ్డు లోని ఏటీసీ కేంద్రాలలో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హనుమకొండ శాస్త్ర సాంకేతిక విద్యను అందించేందుకు ములుగు రోడ్డు లో ప్రభుత్వ ఐటిఐ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్(ఏటిసి )లలో చేపట్టిన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు.

గురువారం ములుగు రోడ్డు లోని ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రాంగణంలో నెలకొల్పిన హనుమకొండ, కాజీపేట, వరంగల్ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో చేపట్టిన అభివృద్ధి పనులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఇప్పటివరకు పూర్తయిన అభివృద్ధి పనులను పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఏటీసీలలో కోర్సులకు అనుగుణంగా మిషనరీ, టూల్స్ అన్ని అందుబాటులో ఉండాలని అన్నారు. అంతర్గత రోడ్డు నిర్మాణ పనులు ఆలస్యం చేయకుండా వారం పది రోజుల్లో పూర్తి చేయాలన్నారు. ఏటిసి విద్యార్థులకు ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా వనరులు సమకూర్చాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా వరంగల్ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ బి.సీతారాములు, హనుమకొండ ప్రభుత్వ ఐటిఐ/ ఏటీసీ ప్రిన్సిపల్ జి.సక్రు, కాజీపేట ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు, వరంగల్ ఇన్చార్జి ఓంకార్, టీజీఐఐసీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# బీసీ రిజర్వేషన్స్ జీవో హైకోర్టు కొట్టివేయడం తీవ్ర విచారకరం ఎంపీ వద్దిరాజు

### బీఆర్ఎస్ ప్రముఖులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

బీసీ రిజర్వేషన్స్ పెంపుదల జీవోను హైకోర్టు కొట్టివేయడం తీవ్ర విచారకరం దురదృష్టకరమని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర వ్యాఖ్యానించారు.చట్టసభలతో పాటుగా విద్యా,ఉద్యోగ రంగాలలో బీసీలకు 42% రిజర్వేషన్స్ అమలు జరగాలంటే పార్లమెంటులో చట్టం చేసి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ నందు పొందుపర్చిన తర్వాతే సాధ్యపడుతుందని బీఆర్ఎస్ మొదటి నుంచి కూడా చెబుతున్నదన్నారు.అయినప్పటికీ రేవంత్ రెడ్డి సర్కార్ అసెంబ్లీలో బిల్లులు ప్రవేశపెట్టిన సందర్భాలలో మద్దతివ్వడం జరిగిందన్నారు ఎంపీ రవిచంద్ర మాజీ మంత్రులు గంగుల కమలాకర్,వీ.శ్రీనివాస్ గౌడ్,ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్ తదితర ప్రముఖులతో కలిసి గురువారం సాయంత్రం హైదరాబాద్ తెలంగాణ భవన్ లో విలేకరులతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన ఆపరేషన్ సక్సెస్,పేషంట్ డెడ్'' అనే చందంగా కాంగ్రెస్ వ్యవహారం ఉందన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో ఎలాగైనా బీసీల ఓట్లు కొల్లగొట్టి అధికారంలోకి రావాలనే కుట్ర,కాంక్షతోనే కాంగ్రెస్ నాయకులు కామారెడ్డి డిక్లరేషన్ ప్రకటించారని ఎంపీ రవిచంద్ర మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ప్రచారం కోసమే బీసీ అస్త్రాన్ని ప్రయోగించి ఉపయోగించుకున్నదని చెప్పారు.అమలు కాదని తెలిసి కూడా మోసపూరిత జీఓ తీసుకొచ్చి బీసీలను దగా చేశారని,ఆగం చేస్తున్నారని బీసీల ఆగ్రహ జ్వాలలో కాంగ్రెస్ కూలిపోవడం ఖాయమని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.కులగణన సందర్భంగా జనాభాను 25లక్షలు తక్కువ చేసి చూపి బీసీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం చంపేసిందని ఎంపీ వద్దిరాజు ఆవేదన వ్యక్తంచేశారు.బీసీలకు మంచి జరగాలనే ఉద్దేశం, చిత్తశుద్ధి కాంగ్రెస్, బీజేపీలకు ఉన్నట్టయితే పార్లమెంటులో చట్టం చేసి 9వ షెడ్యూల్ లో చేర్చడం రిజర్వేషన్స్ పెంపుదల సాధ్యమవుతుందని ఎంపీ రవిచంద్ర వివరించారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రివర్గ కూర్పుతో పాటు జరుగుతున్న అన్యాయాలను బీసీలు ఎప్పటికప్పుడు




గమనిస్తున్నారని, తగిన రీతిలో బుద్ధి చెబుతారని ఎంపీ రవిచంద్ర హెచ్చరించారు.

ఢిల్లీలో చేయాల్సింది ఇక్కడ చేయి మసిబూసి మారేడు కాయ చేయడం తగదన్నారు.పార్లమెంట్ సమావేశాలలో "ఓట్ చోర్"పై నెల రోజుల పాటు విలువైన సమయాన్ని వృధా చేశారని,కనీస ప్రస్తావన కూడా తేలేదని, వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టలేదని ఎంపీ రవిచంద్ర కాంగ్రెస్ బీసీల వ్యతిరేక వైఖరిని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీకి 100మంది,అది నాయకత్వం వహిస్తున్న ఇండియా కూటమికి 300 మందికిపైగా ఎంపీలు ఉన్నారని, రేవంత్ రెడ్డి అఖిలపక్షాన్ని తీసుకుపోయి ప్రధాని నరేంద్రమోడీపై వత్తిడి పెంచడం ద్వారా పార్లమెంటులో బిల్లు ప్రవేశపెడితే బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతునిస్తుందని, సునాయాసంగా పాస్ అవుతదని వివరించారు.

బీసీ బిడ్డలంతా ఏకతాటిపైకి వస్తున్నారని,తమకు జరుగుతున్న అన్యాయాలపై తిరుగుబాటు తప్పదని ఎంపీ వద్దిరాజు చెప్పారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు శుభప్రద పటేల్, కురవ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ సీటు సాధించిన పోలీస్ పిల్లలను అభినందించిన సీపీ

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

యం.బి. బి.ఎస్ లో సీటు సాధించిన పోలీస్ పిల్లలను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఘనంగా సత్కరించి అభినందనందించారు. కొద్ది రోజుల క్రితం యం. బి. బి. ఎస్ మొదట విడత కౌన్సిలింగ్లో సెంట్రల్ జోన్ షేక్ సలీమా కుమార్తె తాన్య సభ హైదరాబాద్ గాంధీ మెడికల్ కళాశాలలో సీటు సాధించగా, హెూంగార్డ్ బాలకిషన్ కుమారుడు ముప్పా చందుకు మంచిర్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు సాధించాడు, మరో హెూం గార్డ్ మోహన్ కుమార్తె భవాని ఆసిఫాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలో సీటు సాధించింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎన్ని ఒత్తిళ్ళు వున్న పిల్లలు చదువుల పట్ల అశ్రద్ధ వహించవద్దని.. వారిని ఉన్నత చదువులు చదివే విధంగా ప్రోత్సాహించాలని, తమ పిల్లలు యం. బి. బి. ఎస్ సీటు సాధించడం కృషి చేసిన తల్లిదండ్రులకు పోలీస్ కమిషనర్ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, అడిషనల్ డీసీపీ లు శ్రీనివాస్, ప్రభాకర్ రావు, ఏసీపీ నాగయ్య, ఆర్. ఐ చంద్రశేఖర్ తో హెూం గార్డ్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# సమర్ధవంతం గా ట్రాన్స్ ఫర్ స్టేషన్ ను నిర్వహించండి

### - బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

సమర్ధవంతం గా ట్రాన్స్ ఫర్ స్టేషన్ ను నిర్వహించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు.గురువారం నగర పరిధి లోని పోతన ట్రాన్స్ఫర్ స్టేషన్ తో పాటు నయీం నగర్ ఓల్డ్ మార్కెట్ ప్రాంతం సుబేదారి వాటర్ ట్యాంక్ పబ్లిక్ గార్డెన్ ఏనుగుల గడ్డ ప్రాంతం లో కమిషనర్ క్షేత్ర స్థాయి లో సందర్శించి సమర్ధవంతం గా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ పోతననగర్ లో గల ట్రాన్స్ఫర్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేసి ఆపరేషన్ మెయింటెనెన్స్ కు సంబంధించి అన్ని రకాల నిబంధనలు పాటిస్తున్నారా లేదా ఒక స్వచ్ఛ ఆటో చెత్త క్యాంఫాక్టర్ లోకి చేరడానికి ఎంత సమయం తీసుకుంటుందని సమయాన్ని ఆదా చేయాలని డ్రైవర్లకు సూచించారు ఏజెన్సీ నిర్వాహకులు ఇంజనీర్ల ద్వారా అగ్రిమెంట్ లో సూచించిన విధం గా లేబర్ యాక్ట్ ప్రకారం సిబ్బందికి సేఫ్ గాడ్స్ తో పాటు పి పి ఈ కిట్లు ఉండాలని ప్రతిరోజు సాయంత్రం లోగా ట్రాన్స్ఫర్ స్టేషన్ ఆవరణ పరిశుభ్రంగా ఉండాలని లీచేట్ కోసం డిజైన్ చేసిన ప్రాంతం లోనే వేయాలని లీచేట్ ను శాంప్లింగ్ కు పంపించాలని ప్రతి కాంపాక్టర్ రోజు 3 ట్రిప్పులు మొత్తం గా 3 కాంపాక్టర్ లు 9 ట్రిప్పులు వేయాలని ప్రతి డోర్ నుండి సేకరించిన చెత్త సమయం ప్రకారం గా డంప్ యార్డ్ కు చేరాలని స్వచ్ఛ ఆటో డ్రైవర్ లు వారి సీరియల్ వచ్చేవరకు నిలబడి ఉండకుండా కూర్చోవడానికి ట్రాన్స్ఫర్ స్టేషన్ ఆవరణ లో ప్లాట్ ఫామ్ ఏర్పాటు చేయాలని నైట్ వాచ్ మెన్ ను నియమించాలని 3 హుక్ లోడర్ల కు 4 డ్రైవర్ లు అందుబాటు లో ఉండాలని ట్రాన్స్ఫర్ స్టేషన్ ను శుభ్రంగా నిర్వహించాలని ప్రతి చెత్త తరలింపు వాహనాలు వాటర్ సర్వీసింగ్ చేసే విధంగా ప్లాట్ ఫామ్ ఏర్పాటు చేసి అట్టి వాటర్ ను డ్రైన్ కు కలిపేలా చూడాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రతి స్వచ్ఛ ఆటోకు తడి పొడి కంపార్ట్మెంట్లు వేరుగా ఉండేలా చూడాలని ప్రజలు తడి పొడి చెత్తను వేరుగా అందించేలా ప్రోత్సహించాలన్నారు.

సాయంత్రం మరో దఫా క్షేత్ర స్థాయిలో ట్రాన్స్ ఫర్ స్టేషన్ ను సందర్శించి ఉదయం



సూచించిన సూచనలకు అనుగుణంగా శుభ్రంగా ఉందా అని పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతిరోజు ఇదేవిధంగా నిర్వహించాలని సాయంత్రం లోగా ఇలాంటి చెత్త లేకుండా ట్రాన్స్ఫర్ స్టేషన్ పరిశుభ్రంగా ఉండాలని ప్రతిరోజు ఉదయం 6 గంటలకు ట్రాన్స్ఫర్ స్టేషను తెరవాలని అన్నారు.హనుమకొండలోని నయీమ్ నగర్ ప్రాంతంలో ఓల్డ్ వెజిటబుల్ మార్కెట్ యందు బయో కంపోస్ట్ యూనిట్ ను సందర్శించారు. వీధి వ్యాపారులు అట్టి మార్కెట్ ను ఆక్రమించుకున్నారని అప్రాంతాన్ని బయో కంపోస్ట్ ఎరువు తయారు చేయడానికి అనువుగా ఉందని అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఈ ఈ నీ ఆదేశించారు. ఈ ప్రాంతంలో ఇస్తా రీతిగా పార్కింగ్ చేస్తున్నారని నియంత్రించాలని సిటీ ప్లానర్ ను ఆదేశించారు. హన్మకొండ ఏనుగుల గడ్డ ప్రాంతంలో పర్యటించి పార్కింగ్ చేసి ఉన్న బస్సు యజమానులతో మాట్లాడిన కమిషనర్ ఈ ప్రాంతం వాహనాలు నిలపడానికి కాదని వెంటనే ఈ ప్రాంతాన్ని ఖాళీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఎస్ ఈ సత్యనారాయణ ఏం హెచ్ ఓ డా.రాజేష్ ఈ ఈ లు రవికుమార్ మహేందర్ మాధవి లత డి ఈ సారంగం ఏ ఈ హరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆత్మగౌరవానికి అద్దం పట్టిన అఖిలపక్షం

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని మీ సేవ కేంద్రం నిర్వహికుల పై మండల తహసిల్దార్ సతీష్ కుమార్ శర్మకు అఖిలపక్షం నాయకులు ఫిర్యాదు చేశారు. మందమర్రి పట్టణ మున్సిపల్ కార్యాలయానికి ఆనుకొని ఉన్న మీ సేవ కేంద్రాన్ని తహశీల్దార్ సతీష్ కుమార్ శర్మ గురువారం నేరుగా పరిశీలించారు. ఈ సందర్భంగా అఖిలపక్షం నాయకులు మాట్లాడుతు ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఆధార్ కార్డు మార్పులు చేర్పులు, కుల, పుట్టుక, మరణ ధృవీకరణ వంటి పత్రాల కోసం మీ సేవ కేంద్రాన్ని ఆశ్రయించిన తరుణంలో ప్రజలు తీవ్రమైన అవమానాలకు గురవుతున్నారు అని అన్నారు. అక్షర జ్ఞానం లేని అమాయకులు, కూలి పనులు చేసే పెదాలు, ఉద్యోగులు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సేవలు పొందేందుకు వచ్చే వారు అని తారతమ్యాలు లేకుండా అందరితో దురుసుగా మీ సేవ నిర్వహికులు మాట్లాడుతు రాక్షస ఆనందం పొందుతున్నారు అని ఆరోపించారు. అక్కడ విధులు నిర్వహించే సిబ్బంది తప్పులు లేకుండా చూసుకోవాల్సి ఉన్న నేపథ్యంలో అక్షర పొరపాట్లు చేస్తూ చెప్పులు అరిగేలా ప్రజలను అరిగోస పెట్టడం కనిపిస్తుంది. నూటికి యాభై శాతం నిర్వాహకుల కారణంగా జరుగుతున్న తప్పులకు ప్రజలు పడే తిప్పలకు మండల జిల్లా యంత్రాంగం అపకీర్తిని మూటగట్టుకుంది అన్నారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ స్పందించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు అఖిలపక్షం నాయకులు. తహసిల్దార్ సతీష్ కుమార్ మాట్లాడుతు మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఉన్న మీ ఈ సేవ కేంద్రం మేనేజర్ ఉపేందర్, ఇంచార్జ్ జనార్దన్ ల పై అఖిలపక్షం నాయకులు సభ్యులు ఫిర్యాదు చేసినట్లు తను విచారణ చేసినట్లు జిల్లా కలెక్టర్ దృష్టికి ఇష్యూ తీసుకువెళ్తున్నట్లు తెలిపారు. ప్రజల ఆత్మగౌరవానికి అద్దం పట్టిన అఖిలపక్షం నాయకులను మండలంలోని ప్రజలు అభినందించగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ముందు నిలవడం శుభసూచకంగా మారింది. వేచిచూడాలి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఎలాంటి చర్యలు తీసుకుంటారో..





## బహుజనుల వ్యక్తి మాన్యవర్ కాన్షీరాం 19 వర్ధంతి

### గొల్ల సతీష్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

కరీంనగర్ జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త:

బహుజన్ సమాజ్ పార్టీ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్ అధ్యక్షతన బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు అయిన మాన్యవర్యులు కాన్షీరాం జీ 19వ వర్ధంతి సెమినార్ ఫిల్మ్ భవన్ కరీంనగర్ లో నిర్వహించడం జరిగింది ఈ సెమినార్ ముఖ్య అతిథిగా గొల్ల సతీష్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హాజరై మాన్య కాన్షీరాం చేసిన త్యాగాలు, సేవలు, బహుజనుల సాధికారత కోసం చేసిన కృషిని స్మరించుకుంటూ ఒక సెమినార్ నిర్వహించబడుతుంది. డా.బి.ఆర్ అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికార సాధన కోసం మాన్యవర్ కాన్షీరామ్ బీఎస్పీని స్థాపించారు%% మహాత్మా పూలే, అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో పోరాడుతున్న ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీలను రాజ్యాధికారం రుచి చూపించారు .ఈ దేశంలో వేల ఏళ్లుగా అవమానాలకు గురవుతున్న జాతులకు ఆత్మగౌరవం దక్కాలంటే రాజ్యాధికారం దక్కాలి.రాజ్యాధికారం దక్కనంతకాలం మన జాతులకు అవమానాలు, అణిచివేతలు, దాడులు తప్పవు అని..ఉత్తర్ ప్రదేశ్ లో రాజ్యాధికారం దక్కేలా కృషి చేశారు. బెహన్ కుమారి మాయావతి ముఖ్య మంత్రి చేసి మనువాదులతో అహర్నిశలు పోరాటం చేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు .
అందుకే ఎన్నికలు ఏవైనా... ఏనుగు గుర్తుకు ఓట్లేసి,బీఎస్పీని గెలిపించి మాన్యవర్ కాన్షీరాం కలలను సాకారం చేద్దాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ అక్కి బాలకిషన్,జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్ ,జిల్లా ఉపాధ్యక్షులు పల్లె ప్రశాంత్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాలి తిరుపతి,జిల్లా కోశాధికారి ఉల్లెందుల మహేష్,మాజీ జోనల్ కో ఆర్డినేటర్లు,కళ్ళేపల్లి రాజేందర్,మంద బాలయ్య,మారేపల్లి మొగిలయ్య,అసెంబ్లీ అధ్యక్ష,ఇంచార్జిలు కంపెల్లి రాజు,కుమ్మరి సంపత్,నిశాని రాజమల్లు,మచ్చ సంపత్ సామెల్,ఉల్లెందులఅరుణ్,నివాస్,ప్రభాకర్,సాయి తదితరులు పాల్గొన్నారు




## రుద్రంగి మండల కేంద్రంలో సీడీపీఓ ఆధ్వర్యంలో పోషణ మాస వేడుకలు

### వేములవాడ ఐసీడీస్ సీడీపీఓ సౌందర్య

### రుద్రంగి సుప్రవైజర్ మమత ఆధ్వర్యంలో

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని రుద్రంగి ఐదవ సెంటర్లో మండల స్థాయి పోషణమాసం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఐసిడిఎస్ ప్రాజెక్టు వేములవాడ సిడిపిఓ సౌందర్య రాణి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రం ద్వారా సప్లై అవుతున్నటువంటి బాలమృతము కోడిగుడ్లు మరియు ఒక్కపూట సంపూర్ణ భోజనం కచ్చితంగా గర్భవతులు బాలింతలు పిల్లలు ఉపయోగించుకోవాలని కోరారు .పిల్లల్లో లోప పోషణ లేకుండా చూసుకోవాలని తెలియజేశారు మనిషి యొక్క మెదడు అభివృద్ధిలో ఐదు సంవత్సరాల లోపు వేగంగా అభివృద్ధి చెందుతాయి కాబట్టి 0 నుంచి 5 సంవత్సరాల లోపు పిల్లలందరూ సంపూర్ణమైన పోషకాహారం అందించాలని తెలియజేశారు. మనిషి యొక్క మెదడు పుట్టినప్పటినుంచి రెండు సంవత్సరాల లోపు 85% అభివృద్ధి చెందుతుంది కాబట్టి పోషకాహారం గ్యాప్ రాకుండా చూసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా పోషణ మాసం లో భాగంగా ఈరోజు షెడ్యూల్లో నూనెలు మరియు చక్కెరలు తక్కువ మోతాదులో తీసుకోవాలని తెలియజేశారు. ఇటి కార్యక్రమంలో పోగుల ఇందు తిరుక్కోవేల విధాత్రి బొచ్చు విద్మహి రాగుల హన్విక లకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. లింగంపల్లి అద్వైత అంబటి భార్గవిరాం శ్రీనిధి గండి లకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల సూపర్వైజర్ మమత మరియు మండలంలోని అందర అంగన్వాడీ టీచర్స్ మరియు తల్లులు చిన్నారులు పాల్గొన్నారు.







## గిరిజన వాగ్దానాలకు తిలోదకాలు ఇచ్చిన బడ్జెట్

### గిరిజనులను మోసం చేస్తున్న ప్రభుత్వాలు

### లెక్కలలో వేలకోట్లు అమలులో అడ్రస్ లేదు

### ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి లు.దేవరాయ సాయిలు ,మానుపాటి రవి

కరీంనగర్ జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త:





కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో గిరిజనులకు అనేక హామీలు ఇచ్చింది. సమ్మక్క సారక్క పథకం కింద ప్రతి గిరిజన తండా,గూడెం పంచాయితీలకు 25 లక్షలు ఇస్తామన్నారు. అంబేద్కర్ అభహస్తం కింద ప్రతి ఎస్టీ కుటుంబానికి 12 లక్షల ఆర్థికసాయం అందిస్తామన్నారు. పెండింగ్ లో ఉన్న పోడు భూములకు హక్కు పత్రాలు ఇస్తామన్నారు. మైదాన ప్రాంతాల్లో ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన ఐదు ఐటిడిఏ లను ఏర్పాటు లేదు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025, 26 మొత్తం రాష్ట్ర బడ్జెట్ 3,04,965 లక్షల కోట్లలో రెవెన్యూ బడ్జెట్ 2,26,982 కోట్లలో
గిరిజన జనాభా నిష్పత్తి ప్రకారం గిరిజన సబ్ ప్లాన్ కు 22,698 కోట్లు న్యాయంగా రావాల్సి ఉండగా కేవలం 17, 169 కోట్లు మాత్రమే కేటాయించి గొప్పగా కేటాయించామని చెప్పడం హాస్యాస్పదం. నిధుల్లో కూడా గిరిజనుల అభివృద్ధికి నేరుగా ఖర్చు అయ్యే నిధులు కావు. ఇందులో గిరిజన సంక్షేమశాఖ కింద కేటాయించిన 6860 కోట్లు మాత్రమే గిరిజనుల అభివృద్ధికి ఖర్చు అవుతాయి. మిగిలిన 10 వేల కోట్లకు పైగా 32 శాఖల కింద చూపిన లెక్కలు అంకెలే తప్ప గిరిజనుల అభివృద్ధికి ఏమాత్రం ఖర్చు కావు. గతేడాది బడ్జెట్లో 17, 065 కోట్లు కేటాయించగా ఈ ఏడాది కేవలం 104 కోట్లు మాత్రమే పెంచడం హాస్యాస్పదం ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క ప్రసంగంలో గిరి వికాసం కింద 2.1 మంది పోడు భూముల రైతులకు నాలుగేళ్లలో 12,600 కోట్లతో సౌర పంపు సెట్ల ద్వారా సాగునీటి సౌకర్యం కల్పిస్తామన్నారు. గత ఏడాది ట్రై కార్ రుణాలకు 360 కోట్లు కేటాయిస్తే ఈ బడ్జెట్లో 300 కోట్లకు తగ్గించింది. ఇప్పటికే 30 వేల మంది గిరిజన లబ్ధిదారులకు 219 కోట్లు చెక్కుల రూపంలోచెల్లించాల్సినవిచెల్లించకుండానే హడావిడిగా ట్రై కార్ సంస్థ రుణాలను రాజీవ్ యువ వికాసం పథకంలో విలీనం చేస్తూ 1360 కోట్లు కేటాయించడం పాత లబ్ధిదారుల్లో ఆందోళన కలిగించే అంశం. గిరిజన సంక్షేమ శాఖకు కేటాయించిన నిధుల్లో సైతం 50 శాతం నిధులు మౌలిక సదుపాయాలు, భవనాల నిర్మాణాల పేరుతో కాంట్రాక్టర్ల జేబులు నింపేందుకు కేటాయించారు.

## ఇంటింటికీ కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ ప్రారంభం

### - మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ వినూత్న నిరసన

నీలగిరి వార్త ఎల్లారెడ్డి(సదాశివ్ నగర్)

ఎల్లారెడ్డి నియోజకవర్గం సదాశివనగర్ మండల అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలో ఇంటింటికీ కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ . బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రతీ ఇంటికి వెళ్లి ఆడపడుచులను మరియు అన్నదమ్ములను , వృద్ధులను , రైతులను నేరుగా కలిసి ఈ కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేస్తూ.. మోస పూరిత హామీలతో గద్దెనెక్కిన జూటా రేవంత్ రెడ్డిని మరియు కాంగ్రెస్ పార్టీ వారు ఇంటిముందుకు వచ్చి ఓటు అడిగితే ఈ కార్డ్ ను చూపించి మాకు రావాల్సిన పథకాలను ఇచ్చి అప్పుడు ఓటు అడగాలని కోరారు.



## రాజన్న ఆలయం వద్ద 150 మంది అన్నార్తులకు, భక్తులకు అన్నదానం

### 1630 రోజులుగా దాతల సహకారంతో పేదలకు అన్నదాన సేవలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1630 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున రాజన్న ఆలయం వద్ద 150 మంది పేదలకు అన్నార్తులకు మరియు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్న దాతలుగా కుమారుని పుట్టినరోజు సందర్భంగా మాదాడి గజానంద రావు స్వప్న దంపతులు జూలపల్లి దామోదర్ రావు జ్ఞాపకార్థం జూలపల్లి రాజేశ్వర రావు ప్రణీత దంపతులు మరియు కుటుంబ సభ్యులు శాశ్వత దాతలుగా జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత ప్రతాప స్వప్న సంపత్ నగుబోతు రవీందర్ జ్యోతి గణాచారి మఠం శైలజ సాంబశివు దేవరాజు ఉమ బాలచందర్ రాజు రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్చంద్ర శిరీష సాయిచంద్ర శర్వాణి రవిచంద్ర హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని, ఒక్కపూట పేదలకు భోజనం అందించడానికి సహకారం అందించే దాతలు ట్రస్టు సభ్యులను సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్ వొడ్యాల వేణు, డాక్టర్ బెజ్జంకి రవీందర్ పొలాస రాజేందర్ ప్రతాప నటరాజు జూలపల్లి రాజు సగ్గు రాహుల్ పిన్నింటి హనుమాండ్లు మాదాడి గజానంద రావు స్వప్న దంపతులు, గొట్టం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.







## ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న రేవంత్ ప్రభుత్వం

### - బిజెపి రాష్ట్ర సీనియర్ నేత కొట్టే మురళి కృష్ణ

కరీంనగర్ జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త:



రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత కొట్టే మురళీకృష్ణ మండిపడ్డారు. గురువారం రోజున కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని ఘాటుగా విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరిగితేకాంగ్రెస్ పార్టీ కి ఎన్నికల్లో ఘోర పరాజయం పాలయ్యే అవకాశం ఉందని, ప్రజా వ్యతిరేకత ఎక్కువగా ఉండడంతో రేవంత్ రెడ్డి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతుందన్నారు. ముఖ్యంగాబీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధితో కాంగ్రెస్ సర్కార్ పనిచేయడం లేదని , కేవలం కోర్టుల్లో హడావిడి చేస్తూ, అసలు అంశాన్ని పక్కదోవ పట్టించే రాజకీయాలను కాంగ్రెస్ చేస్తుందని ఆయన ఫైర్ అయ్యారు.
స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో గందరగోళ పరిస్థితులను సృష్టించిన కాంగ్రెస్ పార్టీ ముందు ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల గందరగోళంపై కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికలు, బీసీ రిజర్వేషన్ విషయంలో ప్రజల్ని నమ్మించి మోసం చేసేందుకే కోర్టుల వద్ద మంత్రులు హడావిడి చేస్తున్నారని, నిన్న హైకోర్టు వద్ద మంత్రుల హడావుడి సినిమా హైడ్రామను తలపించిందనీ ఆయన విమర్శించారు. స్థానిక సంస్థల ను నిర్వహించాలనే ఆలోచన కాంగ్రెస్కు లేదని , పార్టీ పరంగా ఎన్నికల ప్రక్రియను ఇంతవరకు ప్రారంభించనిచని విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని కోరారు. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ మంత్రులు ఎమ్మెల్యేలు నియోజకవర్గ ఇన్చార్జులు నాయకులకే ఎన్నికల నిర్వహణపై అనుమానాలు ఉన్నాయన్నారు. ఎన్నికలు జరగవని వారి పార్టీ క్యాడర్ కు కాంగ్రెస్ నాయకులే చెప్తున్నారని, కోర్టులో కేసులు వేయించింది కాంగ్రెస్ పార్టీ ఫీజులు చెల్లించింది కాంగ్రెస్ నాయకులే నని ఆయన ఆరోపించారు.

## ఎల్ఓసి మంజూరు చేపించిన ప్రభుత్వ విప్

### వేములవాడ ఏమ్మెల్యే ప్రభుత్వ విఫ్ ఆది శ్రీనివాస్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

జగిత్యాల జిల్లా జాబితాపూర్ గ్రామానికి చెందిన దూస నవ్య అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి 1,00,000 లక్షల ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు కాగ ఎల్ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యుల హర్షం వ్యక్తం చేస్తున్నారు



## భౌతిక కాయానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన నాయకులు

### బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపల్లి (ఇస్లాం నగర్) బీఆర్ఎస్ నాయకులు సయ్యద్ అబ్దుల్ కరీం సతీమణి "సయ్యద్ అలీమా (38) గుండెపోటు తో మరణించగా వారి భౌతిక కాయానికి నివాళులు అర్పించి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి నాంపల్లి శివరాత్రి శ్రీను డాక్టర్ వాసాల శ్రీనివాస్ కోరే రవి పత్తెమ్ మల్లేశం అషిఫ్ పాషా సలీం అలి గోరేమియా అబ్దుల్ రహమాన్ తదితరులు పాల్గొన్నారు





# కాంగ్రెస్ తోనే బీసీలకు సామాజిక న్యాయం

## - నాగిరెడ్డిపేట మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్

**నీలగిరివార్త ఎల్లారెడ్డి**



తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు (బీసీలకు) 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధిపై నాగిరెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ "బీసీలకు రాజకీయంగా, సామాజికంగా న్యాయం చేయాలనే లక్ష్యంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు, స్థానిక సంస్థల ఎన్నికలను 42 శాతం బీసీ రిజర్వేషన్లతోనే నిర్వహించడానికి ముందుకు వెళుతుందని అని శ్రీధర్ గౌడ్ ఆశ భావం వ్యక్తపరిచారు.

శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ"బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం చారిత్రకమైనది. బీసీల జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు పెంచాలని కాంగ్రెస్ ఎప్పటి నుంచో పోరాడుతోంది. ప్రస్తుతం ఈ రిజర్వేషన్ల అమలు విషయంలో కొంతమంది న్యాయపరమైన అడ్డంకులు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ, బీసీలకు న్యాయం జరిగేలా అన్ని రకాల చట్టపరమైన చర్యలను ప్రభుత్వం తీసుకుంటోంది.""బీసీల హక్కుల విషయంలో ఏ ఒక్కరూ రాజకీయం చేయకుండా, కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలి. 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం ద్వారా దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఒక రికార్డు సృష్టించబోతోంది. ఇది తెలంగాణలోని బలహీనవర్గాల సామాజిక న్యాయానికి నిదర్శనం" అని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ బీసీల అభ్యున్నతికి, వారికి సమాన అవకాశాలు కల్పించడానికి అండగా ఉంటుందని శ్రీధర్ గౌడ్ నొక్కి చెప్పారు. ఈ రిజర్వేషన్లు స్థానిక రాజకీయాల్లో బీసీల ప్రాతినిధ్యాన్ని గణనీయంగా పెంచి, వారి జీవితాల్లో మార్పు తీసుకువస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. స్థానిక శాసనసభ్యులు మదన్ మోహన్ కూడా గిరిజన బీసీలకు మంచి ప్రాధాన్యమిస్తున్నారని అలాంటి ఎమ్మెల్యే ఉండడం నియోజకవర్గం ప్రజల అదృష్టమని . తాను బీసీ బిడ్డనని బీసీల పాదాన్యం గుర్తించిన పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీ అని మరోసారి తెలియజేశారు

# గ్రామ సభలో హైడ్రో పవర్ జీవో రద్దు చేయాలని తీర్మానం

**డుంబ్రిగూడ: నీలగిరి వార్త ప్రతినిధి**

మండలంలోని కితలాంగి పంచాయతీలోని పంచాయతీ సర్పంచ్ సుబ్బారావు, కార్యదర్శి విజయ్ కుమార్ల ఆధ్వర్యంలో జీఎస్టీ పై గురువారం గ్రామ సభ జరిగింది. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ జీవో నెంబర్ లైన్ 2.13.51. జీవో నెంబర్లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ తీర్మానం చేసి పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్లకు గిరిజన సంఘం నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారులు, గిరిజన సంఘం నాయకులు మహేష్, మోహన్, సీతారం పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.



# హెచ్ఐవి పై విద్యార్థులకు అవగాహన అవసరం మహాలక్ష్మి నాయుడు

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాలతో జిల్లా ఎయిడ్స్ నిర్మూలన సంస్థ ఎస్వీడీఎస్ సిసి అనకాపల్లి ఆధ్వర్యంలో విద్యార్థులు కు హెచ్ఐవి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చీడికాడ మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల తో పాటు వరాహపురం ,మంచాల, కోనాం, సిరి జా%శీ%, గదబోరు మొదలగు గ్రామాలలో మండల విద్యాశాఖ అధికారి బొంజుబాబు అలాగే పాఠశాల సిబ్బంది సమక్షంలో విద్యార్థులకు హెచ్ఐవి పై ప్రచార వాహనం ద్వారాద అవగాహన కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా ప్రాజెక్ట్ మేనేజర్ మహాలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు హెచ్ఐవి ఏ విధంగా సోకుతుందని హెచ్ఐవి సోకితే జరిగే పరిణామాలలో వివరించారు. ముఖ్యంగా హెచ్ఐవి నాలుగు రకాలుగా వ్యాప్తి చెందుతుందని ఒకటి తల్లి నుండి బిడ్డకు అలాగే కలుషిత రక్తమార్పిడి కలుషిత ఇంజక్షన్ సిరంజీ ల ద్వారా రక్షణ లేని లైంగిక కార్యకలాపల ద్వారా సోకుతుందని తెలిపారు అంతేకాకుండా హెచ్ఐవి గురించి విద్యార్థులు క్షుణ్ణంగా తెలుసుకొని మీ తల్లిదండ్రులకు కూడా అవగాహన తెలియజేయాలన్నారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలలో క్రమశిక్షణతో మెలిగి ఆరోగ్యం పట్ల అవగాహన ఏర్పరచుకొని హెచ్ఐవి గురించి కూడా తెలుసుకొని హెచ్ఐవి వైరస్ కు దూరంగా ఉండాలని వీటిపై సంపూర్ణంగా అవగాహన తెలుసుకొని జీవించాలన్నదే ప్రభుత్వం తెలియజేస్తుందన్నారు. అనంతరం వరాహపురం ,మంచాల, కోనాం, సిరి జాం, గదబోరు మొదలగు గ్రామాలలో కూడా హెచ్ఐవి పై అవగాహన కల్పించడం జరిగింది కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల సిబ్బంది తో పాటు కోణం గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ సిబ్బంది విద్యార్థులు తో పాటు వివిధ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# బ్యాంకు ముందు పురుగుమందు డబ్బాలతో నిరసన వ్యక్తం చేసిన మహిళా సంఘం సభ్యులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని యూనియన్ బ్యాంక్ ముందు పురుగుమందు డబ్బాలతో నిరసన వ్యక్తం చేసిన వేములవాడ మున్సిపల్ పరిధిలోని కోనాయపల్లి మహిళలు మహిళా పొదుపు సంఘాల్లో సభ్యులుగా ఉన్న మహిళలు తీసుకున్న రుణాలను చెల్లించగా మళ్లీ చెల్లించమని బ్యాంక్ అధికారులు అడుగు తున్నారని ఆరోపణ చేస్తున్న మహిళలు పొదుపు సంఘాలు తీసుకున్న రుణాలు మెప్మా ప్రతినిధికి కట్టినట్లు వెల్లడిస్తున్న మహిళలు ఇప్పటికే కోనాయపల్లి పరిధిలోని మహిళా పొదుపు సంఘాల్లో నగదు గోల్ మాల్ జరిగినట్లు వచ్చిన కథనాలు. విచారణ జరిపిన అధికారులు వారం రోజులుగా మెప్మా, బ్యాంక్ అధికారుల ఆధ్వర్యంలో జరిగిన ఆడిట్ తనిఖీలు తేలిన బాకీ సొమ్మును చెల్లించాలని తేల్చి చెప్పిన అధికారులు




# ఎంపీడీవో కార్యాలయంలో ఓటరు జాబితా ప్రచురణ ఎంపీడీవో అతినారపు ప్రకాష్.

**నీలగిరివార్త ఎల్లారెడ్డి**

యెల్లారెడ్డి ఎంపీడీవో కార్యాలయంలో ఓటరు జాబితా ప్రచురణ పరిశీలన కోసం ప్రజలకు అందుబాటులో ముసాయిదా ఓటరు జాబితా యెల్లారెడ్డి మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కార్యాలయంలో ముసాయిదా ఓటరు జాబితాను గురువారం విడుదల చేశారు. రాబోయే స్థానిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తయారు చేశామని ఎల్లారెడ్డి ఎంపీడీవో అతినారపు ప్రకాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.




# బోధనేతర బహిష్కరణకు ఫ్యాప్టో పిలుపు

**డుంబ్రిగూడ: నీలగిరి వార్త ప్రతినిధి**

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య నాయకులు (ఫ్యాప్టో) ఆధ్వర్యాన ఈనెల 10నుంచి బోధనేతర, విద్యాశక్తి కార్యక్రమానికి బహిష్కరణ చేపట్టనున్నామని ఆ సంఘం నాయకులు బాలక్రిష్ణ, జలంధర్, రామరావు పిలుపునిచ్చారు. మండల విద్యాశాఖ కార్యాలయ ఆవరణలో ఎంఈవో సుందర్రావు వినతి పత్రాన్ని అందజేశారు. మితిమీరిన బోధనేతర కార్యక్రమంతో సమయం హరించుకుపోతుందన్నారు. ఉపాధ్యాయులకు బోధనపై ఆసక్తి తగ్గిపోతుందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన పట్టించుకోవవడం లేదని వారన్నారు. ప్రభుత్వం స్పందించే వరకు బోధనేతర కార్యక్రమాన్ని బహిష్కరించనున్నామని వారు తెలిపారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# ఆన్లైన్ కార్యక్రమాల బహిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

**ముంచంగిపుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఈనెల 10వ తేదీ నుండి బోధ నేతర, విద్యా శక్తి కార్యక్రమాలను బహిష్కరిస్తున్నామని మండల విద్యాశాఖ అధికారి కోడా కృష్ణమూర్తి కు గురువారం వినతి పత్రాన్ని ఫ్యాప్టో తరపున అందజేశారు.. ఈ సందర్భంగా జిల్లా ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ ముక్కి. రామకృష్ణ మాట్లాడుతూ:- 10వ తేదీ నుండి ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు మరియు మధ్యాహ్న భోజనం కార్యక్రమానికి సంబంధించిన కార్యక్రమాలు తప్ప ఇంకా ఎలాంటి కార్యక్రమాలను చేపట్టబోమని మిగతా ఆన్లైన్ కార్యక్రమాలు ఉపాధ్యాయులందరూ బహిష్కరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ బోధనేతర కార్యక్రమాలకు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులతో పాటు గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాశాఖ అధికారులు పూర్తిగా సహకరించి పై అధికారులకు తెలియజేయాలని ఆయన కోరారు. తరల్ శిక్షణ కార్యక్రమం రెండవ శనివారం సెలవు దినం నిర్వహించడం గురించి పునరాలోచన చేయాలని కోరారు. రెండో శనివారం శిక్షణ ఇచ్చినట్లయితే ఏఎస్ఆర్ జిల్లాలో రెండో విడత శిక్షణార్థులకు %జజూ% కానీ %జూ% మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ధర్మారావు, ఆర్ పుండరీ, కే సన్యాసిరావు, పి.గోవింద్, కే శ్రీనివాసమూర్తి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ పనులను వేగవంతం చేయాలి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి**

కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, యెల్లారెడ్డి పట్టణంలో నిర్మాణంలో ఉన్న అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ (ఏ టి సి) చివరి దశ పనులను గురువారం పరిశీలించారు. పనుల పురోగతిని సమీక్షించిన కలెక్టర్, వీటిని త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మూడున్నర కోట్లతో నిర్మిస్తున్న ఈ ఏటీసీ, ఈ ప్రాంత విద్యార్థులకు ఆధునిక సాంకేతిక శిక్షణ ఇవ్వడం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టర్ ఆదేశాలు:నిర్మాణ పనుల వేగం పెంచాలని, నాణ్యతా ప్రమాణాలను పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మిగిలిపోయిన పనులను, ముఖ్యంగా అంతర్గత మౌలిక వసతులు, యంత్రాల ఏర్పాటు వంటివి, వెంటనే పూర్తి చేయాలని సూచించారు. నూతన టెక్నాలజీ కేంద్రాల్లో చేరే విద్యార్థులకు అవగాహన కల్పించేలా విస్తృత ప్రచారం చేయాలని ఆదేశించారు. ప్రవేశాల ప్రక్రియను వేగవంతం చేసి, ఈ కోర్సులలో ఎక్కువ మంది విద్యార్థులు చేరేలా చూడాలని అధికారులకు సూచించారు. కేంద్రం లక్ష్యాలు:ఈ అత్యాధునిక శిక్షణా కేంద్రాలు, టాటా గ్రూప్తో ప్రభుత్వ ఒప్పందం ద్వారా ఏర్పాటు చేయబడుతున్నాయి తెలిపారు. దీని ద్వారా విద్యార్థులకు ప్రస్తుత పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా సాంకేతిక నైపుణ్యాలను అందించడం ప్రధాన లక్ష్యం. ఇక్కడ శిక్షణ పొందిన విద్యార్థులు గ్లోబల్ జాబ్ మార్కెట్లో పోటీ పడగలుగుతారు కలెక్టర్ తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో ఈ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు.

ఈ కేంద్రం త్వరలో ప్రారంభమై, నిరుద్యోగ యువతకు ప్రయోజనం చేకూరుస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఎమ్మార్వో ప్రేమ్ కుమార్ పలువురు అధికారులు పాల్గొన్నారు నిర్మాణ సంస్థ వారు పలువురు నాయకులు పాల్గొన్నారు.



# హక్కుల సాధన కోసం బీసీలు ఐక్యంగా పోరాడాలి

## జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త:**

హక్కుల సాధన కోసం బీసీలు ఐక్యంగా పోరాడాలని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి పిలుపునిచ్చారు. గురువారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం, బీజేపీ మత్స్యకారుల విభాగం రాష్ట్ర కో కన్వీనర్ లోకబోయిన రమణ ముదిరాజ్, బీసీ జాగృతి రాష్ట్ర అధ్యక్షుడు కెపి మురళీకృష్ణ లతో కలిసి దుండ్ర కుమారస్వామి మాట్లాడుతూ తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 9పై హైకోర్టు మధ్యంతర స్టే విధించడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. హైకోర్టు స్టే విధించడం బీసీ సమాజానికి చారిత్రకంగా తగిలిన పెద్ద దెబ్బ అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక కుల గణన ఆధారంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ జీవో తీసుకువచ్చిందన్నారు. అగ్రకులాలకు చెందిన కొందరి రాజకీయ, ఆర్థిక ప్రయోజనాల దృష్ట్యా జీవో 9ను అడ్డుకునే కుట్ర జరిగిందన్నారు. ఈ విషయంలో అవసరమైతే సుప్రీంకోర్టు వరకు పోరాటం కొనసాగిస్తామని, అంబేద్కర్ ఇచ్చిన ఓటుతోనే ఇలాంటి కుట్రలకు సమాధానం ఇస్తామని అన్నారు. న్యాయ పోరాటంతో పాటు ప్రజా పోరాటం కూడా ప్రారంభిస్తామి ఆయన పేర్కొన్నారు. బీసీల ఐక్యతతోనే బీసీల రిజర్వేషన్లనుసాధించుకుంటామని ఆయన స్పష్టం చేశారు.



# ఆది కర్మ యోగి అభియాన్ పై గ్రామసభ

**ముంచంగి పుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం ఏనుగురాయి పంచాయతీ చోటాముఖిపుట్టు, పరతాపుట్టు గ్రామాలలో ఆది కర్మయోగి అభియాన్ -2030సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాలు స్థానిక' సర్పంచ్ ఎస్ నరసింగరావు, సెక్రటరీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు శ్రావణ్ కుమార్,తెదేపా తెలుగు యువత అధ్యక్షుడు ఏం చిన్ని బాబు పాల్గొని వారు మాట్లాడుతూ "ఆది కర్మయోగి అభియాన్-2030, సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్" పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన గ్రామాలకు అభివృద్ధికి ప్రత్యేక దృష్టి తీసుకుంటుందని ఏనుగురాయి పంచాయతీలో 7 రెవిన్యూ గ్రామాలుగా గుర్తించింది ఆ గ్రామాలలో ఉన్న రోడ్డు సమస్య,మంచినీటి సమస్య,డ్రైనేజీ సమస్య,అంగన్వాడి బిల్డింగ్,స్కూల్ బిల్డింగ్ పలు సమస్యలపై ప్రత్యేక దృష్టి సరించాలని తెలియజేయడం జరిగింది. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడంతో "సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్" తో ప్రతి కుటుంబానికి నెలకు15,000రూ వరకు ఆదవుతుందని అన్నారు, నిత్యవసరసరుకులలో ప్రతి 0% నుండి 5% వరకు మాత్రమే ఉంటుందని తెలియజేయడం జరిగింది అలాగే జీఎస్టీ 2.0 సంస్కరణలతో ప్రతి నెలలో మీరు ఎంతో కొంత సేవ్ చేసుకునే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకురావడం శుభ పరిణామమని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోవార్డు మెంబర్ కే బలరం,బూత్ ఇన్చార్జి కే హరిదాస్, గ్రామస్తులు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ఎం.డి.ఎం. బకాయి బిల్లులు, వేతనాలు చెల్లించాలి

**ఎం.డి.ఎం. కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు వరలక్ష్మి**

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**



ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు గత జూలై నెల నుండి నేటి వరకు గల బకాయి బిల్లులు, వేతనాలు తక్షణమే చెల్లించాలని సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గునూరు వరలక్ష్మి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎండిఎం మహిళా కార్మికులు గురువారం చోడవరంలో ఆందోళన చేపట్టారు ఈ కార్యక్రమంలో ఎం డి ఎం నాయకురాలు వరలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం బిల్లులు వేతనాలు సకాలంలో చెల్లించకపోవడంతో మహిళ కార్మికులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అప్పులు తెచ్చి మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. దీనివల్ల మహిళ కార్మికులు, వారి కుటుంబాలు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, ప్రభుత్వం స్పందించి వెంటనే బిల్లులు, వేతనాలు ఇవ్వాలని, ప్రభుత్వ అధికారుల దృష్టికి కార్మికులు సమస్యలు తీసుకువెళ్లినప్పటికీ పరిష్కారం కావడం లేదని, ఇలా అయితే ఈ పథకాన్ని ఎలా కొనసాగించగలమని, పిల్లలకు సరైన భోజనం ఎలా అందించాలని ప్రశ్నించారు. అర కొర వేతనాలు కూడా సకాలంలో ఇవ్వకపోతే ఎలా బ్రతకాలని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా బడ్జెట్ ని పెంచాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు కల్పించాలని, పాఠశాలలకు ప్రభుత్వమే గ్యాస్ సరఫరా చేయాలని, ప్రమాదాలు జరుగుతున్నప్పుడు కార్మికులు చాలాచోట్ల కాలిపోయి ఇబ్బందులు, ప్రమాదాలు ఎదుర్కొంటున్నారన్నారు. ఎండిఎం మహిళా కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎండిఎం బకాయి బిల్లులు, వేతనాలు వెంటనే చెల్లించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ నెల 13న జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో మధ్యాహ్న భోజన కార్మికులు, సానిటేషన్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## విచ్చలవిడిగా కైని గుట్కా విక్రయాలు చోద్యం చూస్తున్న అధికారులు రోగాల బారిన పడుతున్న వినియోగదారులు

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**



నిషేధిత కైని గుట్కా ప్యాకెట్లు విచ్చలవిడిగా విక్రయిస్తుండడంతో చిన్న పెద్ద ప్రతి ఒక్కరూ మత్తుకు బానిస అవుతున్నారు. వాటిని వినియోగించడం వల్ల నోటి క్యాన్సర్ రావడం కాకుండా దవడలు పాడైపోతాయని వైద్యులు చెబుతున్నా వాటిని నిరోధించాల్సిన అధికారులు చూసి చూడనట్లు మామూలుగా నొత్తులు మునిగిపోతున్నారనే ఆరోపణలు లేకపోలేదు. చాక్లెట్లు బిస్కెట్లు విక్రయించినట్లు కిరాణా కుట్లు పాన్ షాపులు లో కానీ గుట్కా విక్రయాలు జోరుగా సాగిస్తున్నారు.కైని గుట్కా ప్యాకెట్లు రైల్వే స్టేషన్, ఆర్టీసీ కాంప్లెక్స్ , రోడ్లపైనే విచ్చలవిడిగా అమ్ముతున్నారు ఒకపక్క డాక్టర్స్ నోరు క్యాన్సర్ దవడ వాసిపోవడం గొంతు ఇన్ఫెక్షన్ వస్తుందని చెబుతూనే ఉన్నారు. వెరైటీ పేర్లతో ప్యాకెట్లను తయారు చేసి విక్రయించడం వల్ల వాటిని వినియోగించేవారు అనారోగ్యాల బారిన పడుతున్నారు. ఒక్కొక్క ప్యాకెట్ వద్ద పది నుండి 15 రూపాయలు వరకు లాభం వస్తుందని అందుకే వాటి విక్రయాలపై దృష్టి సారిస్తున్నారని అభిప్రాయాలు లేకపోలేదు. అధికారులు ఎప్పటికైనా స్పందించి వాటి నిరోధానికి చర్యలు తీసుకొని ప్రజారోగ్యాన్ని కాపాడాలని కోరుతున్నారు.

## గోవాడ సుగర్స్ సంక్షోభంపై ఎండి తో చర్చించిన జనసేన ఇంచార్జి

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

రాష్ట్రంలోని సహకార చక్కెర మిల్లులు అన్నింటిలో అగ్ర అగ్రస్థానంలో నిలిచిన ది చోడవరం కో ఆపరేటివ్ సుగర్స్ (గోవాడ) లో తలెత్తిన ఆర్థిక సంక్షోభం పై చోడవరం జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పి.వి.ఎస్.ఎన్. రాజు గురువారం ఫ్యాక్టరీ ఎండి తో అత్యవసరంగా సమావేశం అయ్యారు. చెరకు రైతులు, కార్మికులు ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యలు, ఎండితో సమావేశమై చర్చించారు.

ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ చోడవరం షుగర్ ఫ్యాక్టరీ ఆరు దశాబ్దాల చరిత్రలో తొలిసారిగా ఈ సంవత్సరం చెరకు క్రషింగ్ కి సంబందించిన కార్యకలాపాలు ప్రారంభం కాలేదన్నారు. దీనివల్ల వేలాది చెరకు రైతుల జీవనాధారం దెబ్బతిందని, ఈ పరిస్థితి వెనుక గల కారణాలు,ఇప్పటివరకు సభ్య రైతులకు తెలియజేయలేదుని తెలిపారు.

“గత క్రషింగ్ సీజన్‌కి సంబంధించిన కోట్ల రూపాయల బకాయిలు రైతులకు ఇంకా చెల్లించాల్సి ఉందని, సహకార చట్టం ప్రకారం ప్రతి ఆర్థిక సంవత్సరం ప్రారంభం తర్వాత ఆరు నెలల్లో జనరల్ బాడీ సమావేశం నిర్వహించాలని, 2025 సెప్టెంబర్ 30లోపు మొదటిసారిగా ఫ్యాక్టరీ యాజమాన్యం ఈ సమావేశం నిర్వహించడంలో విఫలమైంది,” అని అసహనం వ్యక్తం చేశారు.ఫ్యాక్టరీ యాజమాన్యం ఉద్దేశపూర్వకంగా సమావేశం నిర్వహించకుండా రైతుల బకాయిల చెల్లింపులను తప్పించుకోవాలనే ప్రయత్నం చేస్తోందనే అనుమానం రైతులలో ఉందిని రాజు తెలియజేశారు. ఫ్యాక్టరీ యాజమాన్యం ఫ్యాక్టరీ నడపాలనుకుంటుందా లేదా అనే విషయంపై స్పష్టత ఇవ్వాలని, అలాగే రైతులకు బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారో వెంటనే తెలియజేయాలని, ఫ్యాక్టరీ ఆర్థిక, నిర్వహణ వివరాలపై తక్షణమే శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సహకార చక్కెర కర్మాగారంలో సభ్యత్వం గల రైతు హోదాలో హోదాలో తమ హక్కుతో ఈ సమాచారాన్ని అడుగుతున్నామన్నారు.రాజు పేర్కొన్న విషయాలపై స్పందించిన మేనేజింగ్ డైరెక్టర్ పెండింగ్ పేమెంట్లు గూర్చి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని, అలాగే ఈ సీజన్ లో చెరకు క్రషింగ్ గూర్చి కేన్ కమిషనర్ తొందరలోనే నిర్ణయం తీసుకొంటారని తెలిపారు. ప్రభుత్వ నిర్ణయం వచ్చిన వెంటనే రైతులను సమావేశపరచి వారికి పూర్తి సమాచారం తెలియచేస్తామని తెలిపారు. తదుపరి మీడియాతో రాజు మాట్లాడుతూ అతి త్వరలో రైతుల ప్రయోజనాలు కాపాడమని కోరుతూ పరిశ్రమల శాఖ మంత్రిని, పరిశ్రమల శాఖ కార్యదర్శిని కలుస్తామని తెలియజేశారు.



# మంత్రాలయ పుణ్యక్షేత్రంలో బెల్ట్ షాపులు

**- పోలీస్ శాఖ అధికారులే పర్మిషన్ ఇచ్చారంటున్న ప్రజలు**

**- అధికార పార్టీ మరియు పోలీస్ శాఖ అండతోనే కొనసాగుతున్న బెల్ట్ షాపులు**

**- చూసి చూడనట్టుగా పోలీసు అధికారులు**

**మంత్రాలయం : -లిఅక్టోబర్ 9 నీలగిరి వార్త**




కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల నుంచి ఎంతోమంది భక్తులు భక్తిశ్రద్ధలతో పూజిస్తున్న శ్రీ రాఘవేంద్ర స్వామి పుణ్యక్షేత్రానికి వచ్చి పూజలు చేస్తూ ఉంటారు. ఇక్కడ కొంతమంది బెల్ట్ షాప్ దారులు విచ్చలవిడిగా అక్రమ మద్యం అమ్ముతుంటే అరికట్టాల్సిన పోలీస్ శాఖ అధికారులు ప్రోత్సహిస్తున్నారని ప్రజలు అంటున్నారు. పుణ్యక్షేత్రాలు అంటేనే ప్రజలు ఎప్పుడు తిరుగుతూ ఉంటారు. అలాంటిది పట్టపగలు మిట్ట మధ్యాహ్నం అని తేడా లేకుండా విచ్చలవిడిగా బెల్ట్ షాపు దారులు బైకులు వేసుకొని మరి పుణ్యక్షేత్రంలో తిరుగుతూ ప్రజలకు మద్యం అమ్మకాలు చేస్తున్నారంటే అధికారులు ఎంత ముడుపులు తీసుకుని ఈ విధంగా పర్మిషన్ ఇచ్చారని గుసగుసలు మాట్లాడుకుంటున్నారు. దైవ దర్శనం కోసం వచ్చిన భక్తులకు మద్యం బాటిల్లో అమ్ముతూ ఓ వ్యక్తి బైకులు వేసుకొని బస్టాండ్ చుట్టూ తిరుగుతున్న, పోలీసు అధికారులు చూసి, చూడనట్లు వ్యవహరిస్తున్నారంటే వారి నుండి ఎంత ముడుపులో ముట్టిన వారికి తెలియాలని ప్రజలు అనుకుంటున్నారు.



అలాగే పుణ్యక్షేత్రం అంటే ప్రతి ఒక్కరు దైవదర్శనం కోసం వచ్చి పాపాలను పోగొట్టుకొని పుణ్యాలను కట్టుకోవాలని ఉద్దేశంతో దైవ దర్శనాన్ని చేసుకోవడం చేస్తూ ఉంటారు. కానీ ఇక్కడ మన పోలీస్ అధికారులు మాత్రం నెలవారి ముడుపుల కోసం బెల్ట్ షాప్ వారిని విచ్చలవిడిగా అమ్ముకునేందుకు పర్మిషన్లు ఇచ్చారంటే ఎంత విడ్డూరం ఎంత విడ్డూరం. పుణ్యక్షేత్రాల్లో మద్యం బాటిల్ కానీ, మాంసం కానీ కనపడకూడదు, అలాంటిది శ్రీ రాఘవేంద్ర స్వామి వారి పుణ్యక్షేత్రంలో పట్టపగలు మిట్ట మధ్యాహ్నం అని తేడా లేకుండా విచ్చలు విడిగా బెల్ట్ షాప్ వారు మద్యం అమ్ముతుంటే పోలీస్ శాఖ వారు ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రజలు తలలు కొట్టుకుంటున్నారు. పోలీస్ అధికారులకు కొంత అధికార పార్టీ నేతలే అండ దండాలు ఉన్నాయని అందుకే ఇలాంటి సర్వసాధారణమని అంటున్నారు. అందుకేనేమో ఆయన బెల్ట్ షాప్ వారిని విచ్చలవిడిగా విడిచి పెట్టారని, అక్రమ దారులు అయితే వారికి సక్రమమే అందుకే అనుకుంటా?ఇలాంటి వారిపై చర్యలు శూన్యం అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఇలాంటి వాటిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో జీఎస్టీ అవగాహన సదస్సు

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సూపర్నెంట్ డాక్టర్ చిరికి దినేష్ కుమార్ అధ్యక్షతన ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం జిఎస్టి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న జీఎస్టీ ప్రత్యేక అధికారి కిషోర్ కుమార్ మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపుతో సాధారణ మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని తెలియజేశారు. ధరల వ్యత్యాసంలో మార్పులతో ప్రజలు లబ్ధి పొందుతారని, జీఎస్టీ పై ప్రతి ఒక్కరూ తగినంత అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయులు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు దేవరపల్లి వెంకట అప్పారావు, మాజీ ఎంపీపీ గూనూరు వెంకట సత్యనారాయణ (పెదబాబు), కూటమి కార్యకర్తలు, ఆసుపత్రి వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.




## పోరాట యోధుల సంస్కరణ సభ విజయవంతం చేయండి

**ముంచంగి పుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

మండల కేంద్రంలోని ఆదివాసి ఉద్యమ పోరాట యోధులకు, ఆదివాసి ప్రజాసంఘాల నేతలకు, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘ నేతలకు, వివిధ పార్టీల నేతలకు గురువారం డిఎల్ఓ రాష్ట్ర కమిటీ సభ్యులు వనుగు శేషాద్రి ఎస్. మదన వైస్ ప్రెసిడెంట్ బీర్సా ముండా సొసైటీ సభ్యులు అక్టోబర్ 12 వ తారీఖున నిర్వహించే సంస్మరణ సభ ఆహ్వాన పత్రికలను పంచి పెడుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా డి ఎల్ ఓ కమిటీ సభ్యుడు వనుగు శేషాద్రి మాట్లాడుతూ ఆదివాసులకు , బహుజన భావజాల మిత్రులకు, దండకారణ్య ప్రాంతా ఆదివాసి ప్రజలకు , ఉద్యమ సహచరులకు, విద్యార్థి సంఘ నేతలకు ఆయన సంస్మరణ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు . స్వర్గీయ కామ్రేడ్ డాక్టర్ చెండా ఏలియా ఆశయాలను నెరవేర్చేందుకు దృఢ సంకల్పంతో సంస్మారన సభ నిర్వహిస్తున్నమన్నారు.1980లో గిరిజన విద్యార్థి సంఘం ,1982లో గిరిజన హక్కుల పరిరక్షణ సంస్థ ఓపిజిఎల్ స్థాపించి హక్కుల పరిరక్షణను చట్టాల అమలుకు తన అనుచరులతో కలిసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఐదవ షెడ్యూల్ ప్రాంతం ఆదివాసులకు నూటికి నూరు శాతం ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని పోరాటం చేసి సాధించారని తెలిపారు. 1992 నా ప్రభుత్వం ఓపిజిఆర్ ను నిషేధించింది. దండకారణ్య విమోచన సమితి, దండకారణ్య ఉద్యోగ సమితి, దండకారణ్యం విద్యార్థి సమితి స్థాపించి ఉద్యమ పోరాటాలతో పాటు మరోవైపు ఉపాధ్యాయుని బాధ్యత నిర్వాసిస్తూ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ అధ్యక్షులుగా ఉపాధ్యాయ హక్కుల కోసం సమస్యల పరిష్కారం కోరుతూ పాడేరు ఐటీడీఏలో ఆమరణ నిరాహార దీక్ష చేసిన యోధుడు కామ్రేడ్డా చండా ఏలియా అన్నారు. రేపటి సమాజం కోసం ఆశలించు వాడే మనిషి భవిష్యత్ ఆదివాసి సమాజం కోసం ముందే దండకారణ్య ప్రాంతంలో దండు కట్టి ఉద్యమాల సెగ రాజేసిన ఆధునిక దండకారణ్య ఉద్యమం యుద్ధ కామ్రేడ్ చెండా ఏలియా నునుగు మీసాల వయసులోనే పీడిత ప్రజలపై రాజ్యం చేస్తున్న కుట్రాళ్లపై ఆదివాసి సమాజంపై బూర్జువపాలక వర్గాలు చేస్తున్న దోపిడీపై జిఎస్యు, ఓపిజిఎల్, డిఎల్ఓ ,ఉద్యోగ, సంఘలు సహకారాలతో దండకారణ్య ప్రాంతమంతా ఉద్యమాన్ని వ్యాపింప చేసిన ఉద్యమ నేత అన్నారు. అక్టోబర్ 12 ఆదివారం నాడు జరగబోయే సంస్మరణ సభ ప్రతిష్టాత్మకంగా ఆదివాసి సమాజం సంకల్పించి రాష్ట్ర ఆదివాసి ప్రజానికం యావన్మంది ఏకమై నిర్వహించు సభకు జయప్రదం చేయాలని కోరారు తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్ డాక్టర్ వెన్నెలక్క ప్రొఫెసర్ సి కాసిం ఈ సభకు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు. ఆదివాసి గిరిజన ప్రధానికమంతా ఏకమై నిర్వహించే సంస్మానిక సభను జయప్రదం చేయాలని కోరారు.



## అయ్యో ఎంత దౌర్భాగ్యం నిరుపేదలకు అందని పెన్షన్

**లక్షలు ఉన్న రాజకీయ నాయకులకు పెన్షన్ అవసమా!!**

**కూడు గూడు లేని నిరుపేదలకు పెన్షన్ అనవసరమా!!**

**మూల్ నివాసి సంఘ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్ణ వై కుమార్**

**అల్లూరి జిల్లా/చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**



భూములు ఇల్లు ఉన్న బడా బాబులకు లక్షాధికారులకు పెన్షన్లను అందజేస్తున్న ప్రభుత్వం , కనీస అవసరాలు కూడా నోచుకోని గిరిజనులకు పెన్షన్ అందించడంలో వివక్షత చూపడం ఎంతవరకు సమంజసమని మూల్ నివాసి సంగ్ రాష్ట్ర కార్యదర్శి వై కుమార్ ప్రశ్నించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలం లింగేటి పంచాయతీ చిలకలమామిడి గ్రామానికి చెందిన తిమిరే. రాజమ్మ కాళ్లు అరిగేలా కార్యాలయాల చుట్టూ తిరుగుతూ కనిపించిన అధికారుల్ని చేతులెత్తి మొక్కుతున్న పెన్షన్ మంజూరు చేయడంలో వెనకడుగు వేస్తున్నారు. తన కంటే చిన్న వయసు గలవారు ప్రతినెల తన కళ్ళ ఎదురు పిన్షన్ తీసుకుంటుంటే బరువెక్కిన తన గుండెతో చెప్పులు అరిగేలా తిరగని కార్యాలయం లేదు చెప్పని అధికారులు లేరని బోరున ఆ తల్లి విలపిస్తుంటే కనీసం స్పందించలేని స్థితిలో స్థానిక సచివాలయ సిబ్బంది చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు.పేదల ప్రభుత్వమని చెప్పుకునే పరిస్థితి తప్ప ఇటువంటి పేదలకు ఎక్కడ న్యాయం జరిగే పరిస్థితి కనిపించడం లేదనీ. తిరిగి తిరిగి పాపం నాకు న్యాయం చేసే అధికారి లేరేమో అని తనకు తానే కుమిలిపోయే పరిస్థితి నెలకొంది. 60 సంవత్సరాలు కావస్తున్న పెన్షన్ ఇవ్వలేని దుస్థితిలో ఈ ప్రభుత్వాలు వ్యవహరిస్తుంది అంటే పేదవాళ్ల పై ఈ ప్రభుత్వాలపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉందో ననిఅర్థం చేసుకోవచ్చు. అధికారుల నిర్లక్ష్యం ప్రభుత్వానికి శాపంగా మారుతుంది. ఇప్పటికైనా సచివాలయ సిబ్బంది ఈ సమస్యను దృష్టిలో పెట్టుకొని త్వరితగతంగా పరిష్కరించే దిశగా వెళ్లాలని లేని పక్షంలో ఈ తల్లి ఆవేదనను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లే పరిస్థితి ఉంటుందని హెచ్చరించారు.

## బిహార్ ఎన్నికల్లో ఏఐ వీడియోలపై ఆంక్షలు - కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ

**న్యూఢిల్లీ,అక్టోబర్9 నీలగిరి వార్త ప్రతినిధి**

బిహార్ ఎన్నికల్లో ఏఐ వీడియోల వినియోగంపైన ఎలక్షన్ కమిషన్ తాజాగా ఆంక్షలు విధించింది. అభ్యర్థులు తమ ప్రత్యర్థులకు వ్యతిరేకంగా ఏఐ వీడియోలతో ఎలాంటి ప్రచారం చేయకూడదని స్పష్టం చేసింది. స్వేచ్ఛాయుత వాతావరణంలో, న్యాయబద్ధంగా ఎన్నికలు జరిగేలా ఈ చర్య తీసుకున్నట్టు చెప్పింది. కృత్రిమ మేధ దుర్వినియోగం కాకూడదని పేర్కొంది. ఏఐతో తప్పుదారి పట్టించే సమాచారాన్ని వ్యాప్తి చేయడం వంటి చర్యలకూ దూరంగా ఉండాలని పేర్కొంది. ఇతర సందర్భాల్లో ఏఐ వాడిన సమయంలో ఈ విషయాన్ని ఆయా డిజిటల్ కంటెంట్‌పై కనబడేనలా చూపించాలని కూడా ఎన్నికల సంఘం పేర్కొంది. సోషల్ మీడియాపై దృష్టి పెట్టేందుకు ఇప్పటికే ఈసీ పలు చర్యలు తీసుకుంది. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. ఈసీ తాజా ప్రకటనతో ఏఐ వీడియోలు మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్‌లో(ఎమ్‌సీసీ) పరిధిలోకి వచ్చాయి. దీంతో, ఏఐకి సంబంధించిన నిబంధనలకు అన్ని పార్టీలు కచ్చితంగా కట్టుబడి ఉండాలి. ఎమ్‌సీసీ ప్రకారం, ఇతర పార్టీల ప్రోగ్రామ్‌లు, విధానాలపైనే రాజకీయ కామెంట్స్‌ను పరిమితం కావాలి. వ్యక్తిగత జీవితాలు, ప్రజాజీవితంతో నిమిత్తం లేని అంశాలను ప్రచారంలో వినియోగించకూడదు. వాస్తవాలను వక్రీకరించడం, తప్పుడు ఆరోపణలు గుప్పించడం కూడా చేయకూడదు. నవంబర్ 6 – 11 తేదీ మధ్య బిహార్ ఎన్నికలను రెండు దశల్లో నిర్వహించనున్నారు. నవంబర్ 14న తుది ఫలితాలను విడుదల చేస్తారు. ఈసారి ఎన్నికల నిర్వహణలో సుమారు 8.5 లక్షల మంది ప్రభుత్వ సిబ్బంది పాల్గొననున్నారు.